ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 104, పేజీలు : 12 వెల : 6.50

చీటింగ్ కేసులో దంపతులకు
12,640 యేళ్ల జైలు 9లో

బిజెపి ఒత్తిడి, డబ్బు ప్రభావమే
నా ఓటమికి కారణం: మాజీ సిఎం



## ఢిల్లీకి చేరిన సిఎం పంచాయతీ

### షిండే బృందం సమక్షంలో సిఎల్పీ సమావేశం

### సమావేశంలో పక్కపక్కనే కూర్చున్న సిద్దు, డికె

### మిత్రులందరికీ ఆహ్వానాలు!

### 18న కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే14:** కర్ణాటకలో రికార్డు స్థాయి మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే సన్నాహాలను ముమ్మరం చేసింది. అయితే కర్ణాటక తదుపరి ముఖ్యమంత్రి ఎవరు? అనే అంశంపై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ మేరకు కర్ణాటకలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశం అదివారం సాయంత్రం బెంగళూరులోని ఓ ప్రైవేటు హోటల్‌లోజరిగింది. ఐదున్నరగంటలకు ప్రారంభం కావాల్సిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశం ఏడున్నర గంటల తర్వాత ప్రారంభమైంది. కేవలం అర గంట పాటుమాత్రమే సమావేశమైంది.

ఈ సమావేశానికి ఎన్నికైన ఎమ్మెల్యేలందరూ హాజరుకాలేదు. దాదాపు 120 మంది వరకు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. సిద్దరామయ్య, డికె శివ కుమార్ సిఎల్పీ సమావేశంలో పక్కపక్కనే కూర్చున్నట్లుగా మీడియాకు ఫోటోలు విడుదల చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి అభ్యర్థిని ≫2

# అర్బన్ ప్రాంతాల్లోనూ శాశ్వత భూ హక్కులు

## 123 పట్టణాల్లో 15,02,392 ఎకరాల్లో భూమిసర్వే

### పూర్తి ప్రామాణికాలతో, పారదర్శకంగా వివాదాలకు చోటులేకుండా పట్టాల పంపిణి

**విజయవాడ, మే14,ప్రభాతవార్తప్రతినిధి:** అర్బన్ ప్రాంతాల్లో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్షపథకాన్ని క్రియాశీలకంగా అమలుచేసే దిశలో ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాల మేరకు ఈ సర్వేని నిర్దేశిత వ్యవధిల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇందుకు సంబంధించి అధికారులతో ఆయన నేరుగా మాట్లాడే సందర్భంలో 123 అర్బన్ ప్రాంతాల్లో 15,02,392 సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు అందుబాటులో ఉంచాలన్నారు.ఇప్పటికే గ్రామీణ పత్రాల్లో మొదటి దశ సమగ్రభూసర్వేను పూర్తి చేసి,2000 మందికి శాశ్వత భూమి హక్కు పత్రాలు అందించామన్నారు.దేశంలోనే ఒక ఆదర్శవంతంగా చేపట్టిన శాశ్వత భూహకు భూరక్షపథకం ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. ఈ చర్య వలన గతంలో భూమి హక్కుదారులకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు, వివాదాలుండవన్నారు. రాష్ట్రంలో భూవివాదాలు ఉండకూడదన్నదే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అందుకోసమే సమగ్ర భూసర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సర్వేను నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవాలని, సాంకేతిక పరికరాలను అవసరాలకు అనుగుణంగా తెప్పించుకోవాలని ఆదేశించారు. సమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు.తమ ప్రభుత్వం చేపట్టిన ఈ పని వలన రెవెన్యూ వ్యవస్థ సమగ్రంగా ప్రక్షాళనవుతుందన్నారు. దీని వలన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే దుగ్ధతతో విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.

తాము ఎటువంటి అడ్డంకులు సృష్టి చేస్తున్నామన్నారు. ప్రజలు నమ్మి పాలన అప్పగించారని,వారికి మంచి చేసే దిశలోనే ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు.సమగ్ర భూసర్వే సందర్భంలో ఎక్కడా చిన్న వివాదం తలెత్తకూడదనే ఉద్దేశంతో ప్రతి మండల కేంద్రంలో సంచార న్యాయశాలలు (మొబైల్ ట్రిబ్యునల్స్)ను తక్షణం అమలులోకి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు.వీటిని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.సర్వేకి సంబంధించిన ప్రతి అంశానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పైలెట్ ప్రాజెక్ట్ పూర్తి,సంచార న్యాయశాలలు ఉంటాయన్నారు.ఇవి సర్వే ప్రక్రియలో నాణ్యత అనే అంశం కీలకమన్నారు.వివాదాల పరిష్కారంలో కుడా అలాంటి క్వాలిటీతో కూడిన ప్రక్రియలన్ని ఉండాలన్నారు. సమగ్ర సర్వే థర్డ్ పార్టీ పర్యవేక్షణ ఉండాల్సిందేనన్నారు. దీని వలన పక్షపాతం,వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సిబ్బందిలో జవాబుదారీ తనం కుడా వస్తోందన్నారు.సర్వేలో ఏరియల్ ఫ్లైయింగ్, డ్రోన్ ఫ్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలన్నారు. సర్వే అనంతరం శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీ చేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యుఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తా మని, కేంద్రం నుంచి ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి ఆమోదం పొందేలా చూడాలన్నారు.ఆ విధంగా ఒక



సంస్కరణ ప్రక్రియకు నాంది పలికామన్నారు. సర్వే ప్రక్రియకు ఎక్కడా నిధుల కోరత లేకుండా చూడాలన్నారు.

సర్వే తరువాత అన్నింటికి పక్కగా హద్దులు చూపాలన్నారు.మొత్తం సర్వే పూర్తయిన తరువాత చెత్తా చెదారం తొలిగించి,పిచ్చి మొక్కలు ఏమైనా ఉంటే జంగిల్ క్లియరెన్స్ కింద వాటన్నింటిని తొలిగించి,చివరగా రైతుల సమక్షంలోనే సర్వే రాళ్ళు పాతాలన్నారు,.ఆవిధంగా రైతుల ప్రమేయం స్పష్టంగా ఉండాలన్నారు..ప్రతి గ్రామ సచివాలయంలో సబ్‌రిజిస్ట్రార్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు. గ్రామాలు, ఆవాసాలు, పట్టణాలు, నగరాలతో కలిపి అటవీ ప్రాంతాలు మినహా 1.26 లక్షల చదరపు కిలోమీటర్ల మేర ≫2



## సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్ సూద్

**న్యూఢిల్లీ, మే 14:** కేంద్రదర్యాప్తు సంస్థ సిబిఐ కొత్త డైరెక్టర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి ప్రవీణ్‌సూద్ ఎంపికయ్యారు. ప్రధానమంత్రితో పాటు భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభ ప్రతిపక్షనేతతో కూడిన ఉన్నతస్థాయి కమిటీ ఆయన్ను ఎంపికచేసింది. బాధ్యతలు చేపట్టినప్పటినుంచి రెండేళ్లపాటు ప్రవీణ్‌సూద్ ఈ పదవిలో కొనసాగుతారు. అయితే ఈపదవీ కాలాన్ని ఐదేళ్లవరకూ పొడిగించవచ్చు. 1986 బ్యాచ్ కర్ణాటక క్యాడర్‌కు చెందిన ఆయన ప్రస్తుతం ఆ రాష్ట్ర డిజిపిగా ఉన్నారు. ప్రస్తుత సిబిఐ డైరెక్టర్ సుభోద్‌కుమార్‌జైస్వాల్ రెండేళ్ల పదవీకాలం ఈనెల 25వ తేదీతో ముగుస్తుంది. దీనితో సిబిఐ కొత్త డైరెక్టర్ నియామకానికి ముగ్గురు సీనియర్ ఐపిఎస్ అధికారుల పేర్లనుప్రధాని సిజె, లోక్‌సభ విపక్షనేతతో కూడిన ఉన్నతస్థాయి కమిటీ శనివారం సమావేశమై పరిశీలించింది. వీరిలో కర్ణాటక డిజిపి ప్రవీణ్ సూద్; మధ్య ≫2

# చంద్రబాబు ఇంటిని జప్తు చేసిన సర్కార్



కరకట్టపై చంద్రబాబు నివాసగృహం, ఇన్‌సెట్ చంద్రబాబు

**విజయవాడ, మే 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి శాసనసభలో విపక్షనేత చంద్రబాబుకు ఎపి ప్రభుత్వం షాకిచ్చింది.విజయవాడ శివారు కరకట్ట మీద చంద్రబాబు నివాసముంటున్న వ్యాపారవేత్త లింగంనేని అతిధి గృహాన్ని ప్రభుత్వం అటాచ్ ఆదివారం చేసింది.క్రిమినల్ లా అమెండ్మెంట్ 1944 చట్టాన్ని అనుసరించి అధికారులు ఈ అతిధి గృహాన్ని అటాచ్ చేసారు. స్థానిక న్యాయమూర్తికి సమాచారం అందించిన మీదటనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.లింగమనేనికి అనుకూలరీతిలో చంద్రబాబు వ్యవహరించారని ఈ కేసును విచారిస్తున్న సిఐడి ఆరోపించింది.ఇందుకు సంబంధించిన ఆధారాలు పొందుపర్చినట్లు వెల్లడించింది. చట్ట ప్రకారం చంద్రబాబు గెస్ట్‌హౌస్‌ను అటాచ్ చేయాలని సిఐడి ప్రభుత్వాన్ని కోరింది.దీంతో ప్రభుత్వ ఆ దిశలో చర్యలు తీసుకుంది.ఈ చర్యలన స్థానిక జడ్జికి సమాచారం అందించింది.ఈ అతిధి గృహానికి సంబంధించి గతంలోను వివాదాలు తలెత్తాయి.చట్టాన్ని అతిక్రమించి కరకట్టమీద ఇంటిని కట్టారనే అభియోగాలతో ఈ భవనానికి సంబంధించిన పలు కట్టడాలను కూల్చివేసేందుకు ప్రభుత్వం సిద్దపడింది.ఈ అక్రమ కట్టడాల వలన వరద ముంపు ప్రభావం ఉంటుందని ప్రభుత్వం అప్పట్లో స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ వ్యవహారం న్యాయస్దానం పరిధిలో ఉంది.ఈ అతిధి గృహం స్థిరాస్థి, భవన నిర్మాణ వ్యాపారంలో మంచి గుర్తింపు పొందిన వ్యాపారవేత్త లింగమనేనికి చెందింది.తెలుగుదేశం ప్రభుత్వ హయంలో అప్పటి సిఎం అభ్యర్ది చంద్రబాబు, పురపాలక శాఖా మంత్రి పి.నారాయణలు తమ పదవులను దుర్వినియోగం చేసి క్విడ్‌ప్రోకు పాల్పడ్డారని సిఐడి ఆరోపించింది.

వ్యాపారి లింగమనేనికి అనుకూల రీతిలో వ్యవహరించి లింగమనేని పలు అంశాల్లో సహకరించారని సిఐడి ఆరోపించింది.వ్యాపారి లింగమనేనికి లాభం కలిగించే విధంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు సిఆర్‌డిఎ మాస్టర్ ప్లాన్. అమరావతి ఇన్నర్ రింగ్ అలైన్‌మెంట్ అవకతవలకు పాల్పడి బదులుగా కరకట్టపై లింగమనేని గెస్ట్‌హౌస్ పొందారని సిఐడి ఆరోపిస్తోంది. చట్టాలు, కేంద్ర విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకా ≫2



అవుకు జలాశయంలో బోటు బోల్తాపడిన దృశ్యం

## విహారయాత్రలో విషాదం

### బోటు ప్రమాదంలో ఇద్దరు మృతి

### ఒకరు గల్లంతు ముమ్మరంగా గాలింపు

### శోకసంద్రంలో కానిస్టేబుల్ కుటుంబం

**అవుకు,మే14,ప్రభాతవార్త:** విహారయాత్రలో విషాదం నెలకొంది. విహారయాత్రకు వెళ్లి మనస్సుకు, శరీరానికి ఎంతో ప్రశాంతత లభిస్తుందని ఈ వేసవిలో సరికొత్త అనుభవాలు మది నిండ దాచుకోవడానికై వచ్చిన ఓ కుటుంబంలో విషాదం నెలకొంది.పర్యాటక ప్రదేశాలకు వెళ్లే పర్యాటకుల జీవితాలతో కొందరు వ్యక్తులు ఆడుకుంటున్నారు. తమ బంధువు ఇంటికి వివాహ వేడుకకు వచ్చి వివాహ వేడుకకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొని సమీపంలోని అవుకు జలాశయానికి వెళ్లి విహారయాత్ర చేస్తుండగా బోటులోకి నీరు చేరడంతో పడవ బోల్తాపడి కానిస్టేబుల్ కుటుంబంలో ముగ్గురు సభ్యులను కోల్పోయిన సంఘటన చోటు చేసుకుంది.

అవుకు పట్టణ సమీపంలోని తిమ్మరాజు జలాశయంలో టూరిస్ట్ బోటింగ్ బోల్తాపడి ప్రమాదం జరిగింది. కోవెలకుంట్ల పట్టణానికి చెందిన కోవెలకుంట్ల సర్కిల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రసూల్ కుటుంబంలో విషాదం నెలకొంది.ఆదివారం సెలవుదినం కావడంతో అవుకు రిజర్వాయర్ బోటింగ్ షికారుకు రావడం జరిగింది. బోటింగ్‌లో 14 మంది విహరిస్తుండగా ప్రమాదవశాత్తూ బోటు బోల్తా పడడంతో ఇద్దరు మృతి చెందారు. మరో ≫2

## ఆఫీస్‌లోనే ఇక బార్‌లు

### టీ, కాఫీల్లాగే బీరూ బ్రాందీలు..

### హర్యానాలో కొత్త మద్యం పాలసీ

**చండీగఢ్, మే14:** ఆఫీస్‌లో పని ఒత్తిడిగా అనిపిస్తే చాలా మంది ఉద్యోగులు క్యాంటిన్‌కు వెళ్లి టీ,కాఫీ తాగుతుంటారు. మరికొంతమంది మాత్రం సాయంత్రం ఆఫీస్ అయ్యాక పబ్, బార్‌కో వెళ్లి రిలాక్స్ అవుతుంటారు. ఇకపై ఆఫీస్ అయ్యేదాకా ఎదురుచూడాల్సిన అవసరం లేదు. క్యాంటీన్‌కు వెళ్లి టీ,కాఫీ తాగినట్లు ఆ రాష్ట్రంలో క్యాంటిన్‌కు వెళ్లి బీర్ తాగొచ్చు. ఎక్కడంటారా? హర్యానాలో. ఈ మేరకు హర్యానా ప్రభుత్వం ఉద్యోగులు ఆఫీస్‌లోనే మద్యం సేవించేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇదికేవలం కార్పొరేట్ ఉద్యోగులకు మాత్రమేనని తెలిపింది. హర్యానా రాష్ట్ర ప్రభుత్వం 2023,24 సంవత్సరానికి రాష్ట్రంలో నూతన మద్యం విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా పెద్ద కార్పొరేట్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఆఫీస్ పరిసరాల్లో ఆల్కహాల్ శాతం తక్కువ ఉన్న బీర్, వైన్ వంటి వాటిని తాగేందుకు అనుమతించింది. జూన్ 12 నుంచి ఈ నిబంధన అమల్లోకి వస్తుందని తెలిపింది. మే 9వ తేదీన జరిగిన సమావేశంలో మంత్రివర్గం దీనికి ఆమోదం తెలిపింది. అయిదు వేల మంది కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉండి, కనీసం లక్ష చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన సంస్థలు తమ ఉద్యోగులకు మద్యం సరఫరా చేయొచ్చు.



## అగ్నిగుండంలా ఆంధ్రప్రదేశ్

### 44 డిగ్రీలకు చేరిన సగటు ఉష్ణోగ్రతలు

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎండలు మండుతున్నాయి.ఉదయం తొమ్మిది గంటల ప్రాంతానికే ప్రజలు ఎండలకు భయపడి ఇళ్లలోకి చేరుకుంటున్నారు.ప్రజలు ఇళ్ళల్లోనే ఉన్నా ఎండ తీవ్రత ప్రభావం వారిపై చూపిస్తుంది. వడగాడ్పులకు ప్రజలు అల్లాడుతున్నారు. ఫ్యానులు, ఫ్రిడ్జ్‌లున్నవారు సైతం ఎండలు తట్టుకోలేక పోతున్నామంటూ వాపోతున్నారు. ఎండలకు పిల్లలు, వృద్ధులతో సహా అన్ని వయస్సులు వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎండ దాదాపు సాయంత్రం వరకు దాదాపుగా స్ధిరమైన ఉష్ణోగ్రతతో ఉండటంతో ప్రజలకు అనుహ్యారీతిలో సమస్యలు తలెత్తున్నాయి.సాధారణ జీవన విధానం స్దంభించింది. చిన్నచితకా వ్యాపారులు ఇళ్లకే పరిమితమవుతున్నారు. భవన నిర్మాణ, ఇతర రంగాలకు చెందిన కార్మికులు పనులకు హజరుకాలేని స్థితిలో ఉంటున్నారు. ఉష్ణ మండలాన్ని తలపించే రీతిలో దాదాపు ఎండలు ఉంటున్నాయి. చలివేంద్రాలు చాలావరకు అందుబాటులో లేవు. శీతల పానీయాలు, కొబ్బరి బొండాలు వంటి దుకాణాలు కుడా వ్యాపారులు ఎండలు కారణంగా సాయంత్రం నాలుగు గంటల వరకు తెరవడం లేదు.దీంతో వేసవి తాపం తీరక పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. బజారులు, రోడ్లు, బస్‌స్టాండ్లు, ఆఖరికి బిజీగా ఉంటే రైల్వే స్టేషన్లు మధ్యాహ్న సమయంలో జనంలేక బోసిపోయి ఉంటున్నాయి.

ఆదివారం రాష్ట్రంలో ఉదయం తొమ్మిది గంటల ప్రాంతం నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపించడం ప్రారంభించాడు.సాధారణ ఉష్ణోగ్రతల కంటే 2 నుంచి 4 డి గ్రీలు ఎక్కువగా ఉష్ణోగ్రతలు ఉంటున్నాయి. వాతావరణ శాఖాధికారుల సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో సగటు ఉష్ణోగ్రత 44డిగ్రీలుగా ఉంది,ఎండలకు అల్లాడుతున్న జనానికి వాతవరణశాఖ మరో మూడురోజులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. నేటి మధ్యాహ్నానికే కోస్తా జిల్లాల్లో పలు పట్టణాలు, నగరాల్లో 45- 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు ≫2

## రోజుకు మూడు కోట్లు జగన్ దోపిడీ

### ప్రతి మండలంలో నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం: లోకేష్



ఆదివారం వెలుగోడులో భవననిర్మాణ కార్మికుల ముఖాముఖీలో పాల్గొన్న లోకేష్

**వెలుగోడు, మే 14,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి రోజుకు మూడు కోట్ల ప్రజాధనాన్ని దోచుకోకపోతే ఆయనకు నిద్ర పట్టదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్‌బాబు అన్నారు. యువగళం పాదయాత్రలో 99వ రోజు ఆదివారం నల్లకాలువ వద్ద ఉన్న స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి స్మృతి వనం వద్ద రాగానే శ్రీశైలం నియోజకవర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వివరించగా లోకేష్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డికి నివాళీలు అర్పించారు. అనంతరం వెలుగోడుకు చేరుకున్న లోకేష్‌కు నాయకులు ప్రజలు అడుగు అడుగున ఘనస్వాగతం పలికారు. వెలుగోడు ప్రాజెక్టు వద్ద భవన నిర్మాణ కార్మికులతో ముఖాముఖి సమావేశంలో భవన కార్మికులు, పెయింటర్స్ జగన్ పాలనలో తమ కష్టాలను వివరించగా టిడిపి అధికారం చేపట్టగానే ప్రతి మండలంలో నైణ్యుశిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకుంటామన్నారు. జగన్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని, ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ కంటే జగన్ అత్యంత ప్రమాదకరమైన వైరస్ అన్నారు.

టిడిపి అధికారం చేపట్టగానే ఇసుకను పాత పద్దతిలో, అలాగే ధరలను నియంత్రిస్తామని, కార్మికులకు గతంలో చంద్రన్న భీమా పథకాన్ని వర్తింప చేశామని, జగన్‌మోహాన్‌రెడ్డి ఇప్పటికే రూ.12 లక్షల కోట్ల రూపాయలు రాష్ట్రంపై అప్పులు చేశారని దీంతో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితి వచ్చిందన్నారు. మహనీయుడు ఎన్.టి.ఆర్.తెలుగుగంగ జలాశయాన్ని నిర్మించి రాయలసీమ రైతుల ఆకలి కష్టాలను తీర్చారని అయితే నేడు జగన్ ఎక్కడైనా మరమ్మత్తులు ఏర్పడితే సరిచేసే పరిస్థితి కూడ లేదన్నారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి చంద్రబాబును సిఎంగా చేసుకుందామని అంత వరకు నాయకులు, కార్యకర్తలు ఎవరికి భయపడకుండా పనిచేయాలని మీకు అండగా మేము ఉంటామని ఆయన తెలిపారు.

నెక్స్ట్ ప్రధానిని ప్రజలే నిర్ణయిస్తారు: ప్రియాంక 9లో



న్యూఢిల్లీలో ఆదివారం జాతీయ టెక్నాలజీ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జితేంద్రసింగ్

# కర్ణాటక కాంగ్రెస్ విజయం వెనుక 'మిస్టర్ కె'!

**బెంగళూరు, మే 14:** అతడో రాజకీయ వ్యూహకర్త. పూర్తిగా లోప్రొఫైల్‌లో ఉంటారు. సామాజిక మాధ్యమాల్లో వెతికినా కనిపించరు. తన వాట్సాప్ ఖాతాలో ఫొటో కూడా పెట్టుకోరు. మీడియా కూడా ఆయన ఫొటో కోసం అపసోపాలు పడిన సందర్భాలున్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ విజయంలో అన్నీ తానై వ్యవహరించిన చతురుడు. టికెట్ల పంపిణీ నుంచి ప్రచారం వరకు అతి జాగ్రత్తగా పర్యవేక్షించారు. ఆయన పేరు సునీల్ కనుగోలు. ప్రస్తుతం కాంగ్రెస్ చీఫ్ ఎలక్షన్ స్ట్రాటజిస్ట్. సునీల్ కర్ణాటకలోని బళ్లారిలో పుట్టారు. ఆ తర్వాత చదువు నిమిత్తం చెన్నైకి మకాం మార్చాడు. అనంతరం అమెరికా వెళ్లి ఎంబిఎ చదివారు. తర్వాత అక్కడే అంతర్జాతీయ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ మెకన్సీ కోసం పనిచేశారు.

భారత్‌కు వచ్చిన తర్వాత గుజరాత్ రాజకీయ వ్యూహాల్లో చురుగ్గా పనిచేశారు. ది అసోసియేషన్ ఆఫ్ బిలియన్ మైండ్స్‌కు చీఫ్‌గా పనిచేశారు. 2014 ఎన్నికల్లో నరేంద్రమోడీ వ్యూహకర్తల బృందంలో సునీల్ కూడా ఒకరు. ఆ తర్వాత బిజెపి కోసం యుపి అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేశారు. 2019లో తమిళనాట స్టాలిన్ కోసం పనిచేశారు. ఆ తర్వాత ప్రశాంత్ కిషోర్‌కు చెందిన ఐప్యాక్ బృందం డిఎంకెకు సేవలందిస్తున్నారు. 2021లో అసెంబ్లీ ఎన్నికల్లో పళనిస్వామి అన్నాడిఎంకెకు పనిచేశారు. గతేడాది మార్చిలో సునీల్ కనుగోలు కాంగ్రెస్‌తో కలిసే నాటికి ఆ పార్టీలో ఎన్నికల సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. హస్తం పార్టీకు పనిచేస్తున్నాడని తెలిసి కర్ణాటక ముఖ్యమంత్రి బొమ్మై బిజెపిలోకి తీసుకువచ్చేందుకు యత్నించాడు. కానీ ఆయన విజ్ఞప్తిని సునీల్ తిరస్కరించారు.

రాహుల్, ప్రియాంక మద్దతుతో సునీల్‌ఎన్నికల బాధ్యతలు స్వీకరించి ఓ వ్యూహకర్తల బృందాన్ని ఏర్పాటు చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఆయన వ్యూహం ఉంది. ఇక కర్ణాటక కాంగ్రెస్‌లో సిద్ధరామయ్య, డికె శివకుమార్ వర్గాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి పనిచేశారు.

అమూల్ వర్సెస్ నందినీ డెయిరీల వ్యవహారాన్ని కన్నడిగుల ఆత్మగౌరవంతో ముడిపెట్టి ప్రచారం చేయడంలో సునీల్ బృందం పాత్ర ఉంది. బిజెపి భావోద్వేగాలను రెచ్చగొట్టే అంశాలతో ప్రచారానికి వెళుతుండగా కాంగ్రెస్ మేనిఫెస్టో మాత్రం పూర్తిగా సామాన్యులను ప్రభావితం చేసే అంశాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకొంది. టికెట్ల పంపిణీలో సునీల్ బృందం సర్వే సూచనల మేరకే కాంగ్రెస్ చాలా కేటాయింపు చేసింది. ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీలో సునీల్ మరింత కీలకంగా మారారు. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేయనున్నారు. గతేడాది ఆయన పార్టీ తరఫున పనిచేయడం మొదలుపెట్టిన రెండు నెలలకే సోనియాగాంధీ ఆయన్ను 2024లోక్‌సభ ఎలక్షన్ టాస్క్‌ఫోర్స్‌లో సభ్యుడిగా నియమించారు.

# సిఎం పంచాయతీ

ఎంపిక చేసే బాధ్యతను పార్టీ అధిష్ఠానానికి (ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు)అప్పగిస్తూ కర్ణాటక సిఎల్పీ సమావేశం ఏకవాక్య తీర్మానం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన గ్యారంటీ స్కీమ్‌ను అమలు చేయాలని సిఎల్పీ తీర్మానంచేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను సోనియా గాంధీ బలపరచడంలో కీలక పాత్ర పోషించారని తెలుపుతూ తీర్మానం చేశారు. కాగా, ఎట్టకేలకు కర్ణాటక సిఎం పంచాయతీ ఢిల్లీకి చేరుకుంది. సిఎం ఎవరు కావాలన్న నిర్ణయాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకోనుంది. ఈ మేరకు సిఎం రేసులో ఉన్న మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య, కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్‌లను ఢిల్లీకి రమ్మని అధిష్ఠానం ఆహ్వానించింది. అక్కడ వారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కలువనున్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం వారు ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉంది. కాగా, ఈనెల 18న (గురువారం) కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. కొత్త ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులు ప్రమాణ స్వీకారం సందర్భంగా కాంగ్రెస్‌కు మిత్రులుగా ఉన్న పక్షాల నేతలందరినీ ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ కార్యక్రమానికి సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీతో పాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరుకానున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే పూర్తిస్థాయి కేబినెట్ కసరత్తును పూర్తి చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే...పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో సమావేశమైనట్లు సమాచారం.

ఫలితాలు వెలువడినప్పటి నుంచి ముఖ్యమంత్రి ఎవరా? అనే అంశంపై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. సిద్దరామయ్య, శివకుమార్ నేతల మద్దతుదారులు, అభిమానులు మాత్రం పోటాపోటీగా పోస్టర్ల వార్‌కు దిగారు. తమ నేతనే సిఎంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ డికె ఫ్యాన్స్ ఆయన ఇంటి ముందు బ్యానర్లు ఏర్పాటు చేశారు. అటు సిద్దరాయ్య మద్దతుదారులు కూడా తమ నేతలనే సిఎంగా ప్రకటించాలని ఆయన నివాసం బయట పోస్టర్లువేశారు. దీంతోఅధిష్ఠాన నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే మాట్లాడుతూ పోస్టర్లు, బ్యానర్లు కట్టినంత మాత్రాన వారిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయరని పేర్కొన్నారు. అధిష్ఠానమే అన్ని విషయాలు పరిగణలోకి తీసుకుని సిఎం ఎవరనేది ఖరారు చేస్తుందని వ్యాఖ్యానించారు. సిఎల్పీ సమావేశం జరుగుతున్న హోటల్ వెలుపల ఆయా వర్గాలకు అనుకూలంగా నినాదాలు చేశారు. దీంతో పరిస్థితులు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారాయి. ఈ సమస్యను సావధానంగా పరిష్కరించేందుకు అధిష్ఠానం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. సిఎం అభ్యర్థి ఎంపిక కోసం ముగ్గురు నేతలతో కూడిన పరిశీలకుల బృందాన్ని బెంగుళూరుకు పంపింది. ఇందులో మహా రాష్ట్ర మాజీ సిఎం సుశీల్‌కుమార్ షిండే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జితేంద్ర సింగ్ అల్వార్, ఎఐసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దిపక్ బబారియా ఉన్నారు. సిఎల్పీ నేత ఎన్నిక ప్రక్రియలో పాల్గొన్న షిండే బృందం ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకుంది. ఈ క్రమంలోనే సిద్దరాయ్య,డికె శివకుమార్‌లతో కాంగ్రెస్ పరిశీలకులు ప్రత్యేకంగా పలుసార్లు భేటీ అయినట్లు సమాచారం. నిర్ణయం ఎవరికి అనుకూలంగావచ్చినా పార్టీలో చీలికరాకుండా మరో వర్గంవారు సహకరించాలని వారికి నచ్చ జెప్పినట్లు తెలుస్తోంది. సిద్దరామయ్య, డికె 8సార్లు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. గతంలో సిఎంగా పనిచేసిన సిద్ద రామయ్యకు మళ్లీ సిఎంగా ఛాన్స్ ఇస్తుందా? లేదంటే తన వ్యూహాలతో కాంగ్రెస్‌ను విజయ తీరాలకు చేర్చిన డికె శివకుమార్‌కు అవకాశం ఇస్తుందా? అనే అంశంపై ఆసక్తిగా మారింది.

**సింగిల్ లైన్ తీర్మానం సిద్ధరామయ్య ప్రవేశపెట్టగా, శివకుమార్ బలపరిచారు: సూర్జేవాలా**

సిఎల్పీ లీడర్‌ను నియమించడానికి ఎఐసిసి అధ్యక్షుడికి అధికారం ఇస్తూ సింగిల్ లైన్ తీర్మానాన్ని సిద్దరామయ్య ప్రవేశపెట్టారని, ఈ తీర్మానాన్ని 135 మంది ఎమ్మెల్యేలు సహా డికె శివకుమార్ కూడా ఏకగ్రీవంగా ఆమోదించినట్లు కర్ణాటక ఎఐసిసి ఇన్‌చార్జి రణ్‌దీప్ సూర్జేవాలా మీడియాకు తెలియజేశారు. తీర్మానం ప్రవేశపెట్టిన విషయాన్ని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు తెలియజేశారని తెలిపారు. ప్రతి శాసనసభ్యుడి వ్యక్తిగత అభిప్రాయాలను తెలుసుకుని వాటిని హైకమాండ్‌కు తెలియజేయాలని ముగ్గురు సీనియర్ పరిశీలకులకు ఖర్గే ఆదేశించారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కర్ణాటక సిఎల్పీ సమావేశానికి తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఒక పరిశీలకుడుగా హాజరయ్యారు.

**ఎన్నో త్యాగాలు చేశా: డికె శివకుమార్**

సిద్దరామయ్యతో తనకు ఎలాంటి విభేదాలు లేవని డికె శివకుమార్ మరోమారు స్పష్టం చేశారు. పార్టీ కోసం ఎన్నోసార్లు త్యాగం చేసి ఆయనకు మద్దతుగా నిలిచానని తెలిపారు. సిద్దరామయ్యకు పూర్తి సహకారం అందించినట్లు సిఎల్పీ సమావేశానికి ముందు కీలక వ్యాఖ్యలు చేశారు.



న్యూఢిల్లీలో ఆదివారం ఏర్పాటు చేసిన జనశక్తి ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రధాని మోడీ

# ఆంధ్రప్రదేశ్

నమోద య్యాయి.రాష్ట్రంలోని 136 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 173 మండలాల్లో వడగాడ్పులు వీచినట్లు ప్రాథమికంగా సమాచారం ఉన్నట్లు విపత్తుల నిర్వాహణ సంస్ధ ఎండీ బీఆర్ అంబేద్కర్ తెలిపారు.సోమవారం 153 మండలాల్లో తీవ్ర వడగాడ్పుల, 132 మండలాల్లో వడగాడ్పులు వీయనున్నట్లు వివరించారు.ఇప్పటికే ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రభావిత జిల్లాల యంత్రాంగానికి, మండల అధికారులు సూచనలు జారీ చేసారు.

ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విజయనగరం, పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల,పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45-47 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయినట్లు అందుబాటులో ఉన్న సమాచారం. శ్రీకాకుళం, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప,అన్నమయ్య,చిత్తూరు,తిరుపతి జిల్లాలో 42 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. వాతావరణ శాఖ నేటి ఉష్ణోగ్రతలు, వాతావరణ పరిస్ధితులను గమనించి సోమవారం ఇదే పరిస్థితి పునారావృతం కావొచ్చునని తెలి పింది.

సోమవారం విజయనగరం, మన్యం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45 నుంచి 47 డిగ్రీలు వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో45 నుంచి 47 డిగ్రీలు వరకు ఉష్ణో గ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్ సూద్

ప్రదేశ్ డిజిపి సుధీర్ షక్సేనా, తాజ్‌హసన్‌ల పేర్లు పరిశీలనకువచ్చాయి. ముందుగా ఊహించినట్లే కర్ణాటక డిజిపి ప్రవీణ్‌సూద్ నూతన డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలపై ఉద్దేశ్యపూర్వకంగా కేసులు నమోదుచేస్తున్నారంటూ డిజిపి ప్రవీణ్‌పై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు డికె శివకుమార్ ఆరోపణలు చేసారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతుగా పనిచేస్తున్నారని డికె ఎన్నికల్లో విమర్శలుచేసారు. అధికార పార్టీకి వంతపాడుతున్న డిజిపిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి లేఖలురాస్తానని కొన్నివారాలక్రితమే ప్రకటించారు.తాము అధికారంలోకి వచ్చాక డిజిపిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన మరుసటిరోజే సిబిఐ డైరెక్టర్‌గా ప్రవీణ్‌సూద్ ఎంపికకావడం గమనించదగ్గ అంశం.

# అతి తీవ్రంగా 'మోచా' తుఫాను..

**న్యూఢిల్లీ, మే 14:** బంగాళాఖాతంలో ఏర్పడిన మోచా తుఫాను బంగ్లాదేశ్, మయన్మార్‌లను వణికిస్తోంది. గంటకు గరిష్టంగా 180,190 నుంచి 210 కిలోమీటర్ల వేగంతో వీస్తున్న ఈదురు గాలులతో తీరప్రాంతాలు అల్లకల్లోలంగా మారాయి. భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించింది. కాక్స్ బజార్, క్యయుక్‌ప్యూల మధ్య తీరాన్ని దాటింది. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లోనూ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇక్కడి పూర్బా మేదినీపూర్, దక్షిణ 24 పరగణాల జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. మోచా అయిదో కేటగిరి తుపానుగా రూపుదాల్చ డంతో బంగ్లాదేశ్,మయన్మార్‌లు అప్రమత్తమయ్యాయి.

# జప్తు చేసిన సర్కార్

లను, సాధారణ ఆర్ధిక నియమాలను పూర్తిగా ఉల్లంఘించారంటూ విచారణలో తేలింది. తమ పదవులను ఉపయోగించుకుని బంధువులకు, సన్నిహితులకు ప్రయోజనాలు కల్పించేలా వ్యవహరించారని అభియోగాలున్నాయి,లింగమనేని ఆర్థికనేరాలు, ఆయనకు ఈ విషయంలో ప్రయోజనాన్ని ఆశించిన సహకరించిన వారికి సంబంధించి సిఐడి ప్రభుత్వానికి సమగ్ర నివేదికను ఇచ్చినట్లు సమాచారం.ఈ వ్యవహారంలో పూర్తి సాక్ష్యాధారాలు, చట్ట ప్రకారం రంగంలోకి దిగేందుకు సన్నద్ధమవుతుంది.చంద్రబాబు తాను ఇప్పుడు విజయవాడలో ఉంటున్న అతిధి గృహం వ్యాపారవేత్త లింగమనేనిదని గతంలో ఈ ఇంటికి సంబంధించిన అక్రమ కట్టడాల తొలిగింపు స్వయంగా ప్రకటించారు. తనకు వ్యాపారంలో సహకరించినందుకు లింగమనేని చంద్రబాబుకు ఈ గృహాన్ని స్వచ్ఛంధంగా ఇచ్చినట్లు సిఐడి పేర్కొంటుంది.

# అర్బన్ ప్రాంతాల్లోనూ శాశ్వత భూ హక్కులు

సర్వే, 17,460 గ్రామాల్లో సర్వే మొదటి విడతలో 5వేలు, రెండో విడతలో 6,500, మూడో విడతలో 5,500 గ్రామాల్లో సర్వే పట్టణాలు, నగరాల్లోని 3343.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే జరుగుతుందని వివరించారు.రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్‌ఓ, ఒక విఆర్ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని, రీసర్వే తర్వాత గ్రామ, వార్డు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు. బిడ్డకు తల్లిపై మమకారం ఎలా ఉంటుందో భూమిపై రైతుకూ అలాగే ఉంటుందన్నారు. ఇంటి స్థలమైనా, ఇల్లు అయినా యజమానికి ప్రాణంతో సమానమేనన్నారు. తమ పిల్లలకు ఆస్థిగా ఇవ్వాలనుకుని రూపాయి రూపాయి కూడబెట్టి కష్టంతో సంపాదించిన భూమి, స్థలం వివాదాల్లోకి వెళితే, కబ్జాకు గురైతే యజమాని ఎలాంటి నరకాన్ని అనుభవిస్తాడో తాను పాదయాత్రలో చూశానన్నారు. భూములు, స్థలాలు కాజేస్తే న్యాయపోరాటం చేసే శక్తిలేని కుటుంబాల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈపరిస్థితులు మార్చాలి, మన ఆస్తిపై ఎవరైనా చేయివేసే అవకాశం ఇవ్వకూడదు అనే సంకల్పంతో ఈయజ్ఞాన్ని చేపట్టామన్నారు. ఏ ఒక్కరి భూమి వారి పరధి నుంచి చేజారి పోకూడదనే శాశ్వత భూమి హక్కు కార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో తొలి విడుతలో పలువురు శాశ్వత హక్కు పత్రాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఈ పథకంలో డ్రోనులను వినియోగించడం వలన మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు.తమ ప్రభుత్వం రైతులకు సంబంధించిన ప్రతి భూసమస్యను పరిష్కరిస్తుందన్నారు.చుక్కల భూమి సమస్యను పరిష్కరించిన విషయాన్ని ప్రస్తావించారు.అమరావతిలో ఎవ్వరెన్ని అడ్డంకులు పెట్టినా అక్కడ పేదలకు నివేశనస్థలాలు అందిస్తామన్నారు.

# విహారయాత్రలో విషాదం

కరు గల్లంతయ్యారు.మరో 11 మందిని అక్కడే ఉన్న స్థానికులు వారిని కాపాడడం జరిగింది. అయితే బోటు బోల్తాపడడంతో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రసూల్ భయాందోళనకు గురికాకుండా తమ కుటుంబాన్ని రక్షించే ప్రయత్నం చేశాడు. కాని బోటులో ఉన్న డ్రైవర్ బోటులోకి నీరు రావడం గమనించి నీళ్లల్లోకి దూకేశాడు. కొందరు బోటులో ఉన్న లైఫ్ జాకెట్లను వేసుకుని నీటిలోకి దూకగా మరికొందరు ప్రాణభయంతో తీవ్ర భయాందోళనకు గురై బోల్తాపడ్డ బోటుపై ఉండిపోయారు. అయితే ఈలోగా ఒడ్డున ఉన్నవారు వారి కేకలు విని వారిని తమ బోటులో ప్రమాదం జరిగిన సంఘటన ప్రాంతానికి వెళ్లి రక్షణ చర్యలు చేపట్టి కొందరిని ఒడ్డుకు చేర్చారు.ఈలోగా నీటిలో మునిగిన ఆశాబీ (26) అక్కడిక్కడే చనిపోయింది.ఇద్దరు మహిళల పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని బనగానపల్లెకు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నూర్జహాన్(35) మృతి చెందింది.దీంతో ఈ సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోగా 11 మంది ప్రాణాలను దక్కించుకున్నారు.ఈ సంఘటనలో హెడ్‌కానిస్టేబుల్ రసూల్ తన కుమార్తెను కోల్పోగా ఆయన సోదరుని కుమార్తె, మరో కుటుంబ సభ్యురాలు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.ఈ సంఘటనలో బోటింగ్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఘటన స్థలానికి నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డి,డోన్ డీఎస్పీ శ్రీనివాసులరెడ్డి,కోవెలకుంట్ల సీఐ నారాయణరెడ్డి,ఆర్డీవో వెంకటరెడ్డిలు కలిసి ప్రమాదం జరిగిన బోటును పరిశీలించారు.అనంతరం డీఎస్పీ శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు.అలాగే డ్రైవర్ యొక్క లైసెన్స్, బోటు యొక్క ఫిట్‌నెస్, మేనేజ్‌మెంట్ తీసుకుంటున్న ప్రికాషన్స్‌ను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పలువురు నాయకులు :**

అవుకు రిజర్వాయర్‌లోని బోటింగ్‌లో జరిగిన ప్రమాదాన్ని తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, వైఎస్సార్సీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి,జెడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,అవుకు మండల జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి,వైసీపీ నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

## వారం - వర్జ్యం

15-5-2023 సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
ఏకాదశి రా.12-18; పూర్వాభాద్ర ఉ.09-53
వర్జ్యం రా.06-59 ల 08-30
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచన. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**సింహం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారాభివృద్ధి బాగుంటుంది.

**కన్య:** రుణాలు చేయాల్సి వస్తుంది. భూమి/గృహం కొనుగోలు చేస్తారు.

**తుల:** మానసిక భయం ఉంటుంది. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. అనుకున్న పనులు పూర్తి అవుతాయి.

**ధనుస్సు:** స్త్రీలకు శుభ యోగం. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** మీ శక్తి సామర్ధ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పనివత్తిడి.

**మీనం:** వాహన యోగం. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:14/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 425929
2nd Prize Rs.7000/- 83112
3rd Prize Rs.3500/-
01975 07954 29302 31640 31850
46238 56850 60685 70829 95907
4th Prize Rs.200/-
4473 4775 5092 5231 5701 7024 7226
7295 7553 9375
5th Prize Rs.100/-
2304 2308 4668 4749 5119 5560 7043
8433 8469 9615
6th Prize Rs.50/-
0143 1613 2898 4071 4976 6674 7931
0145 1649 2900 4132 5044 6688 8561
0370 1680 2916 4135 5049 6690 8748
0397 1748 3050 4149 5141 7014 9029
0440 1788 3181 4209 5151 7048 9062
0447 1819 3222 4217 5535 7075 9259
0507 1835 3275 4341 5578 7093 9352
0865 1842 3289 4392 5655 7268 9552
0915 1846 3507 4439 5766 7331 9619
0921 1867 3546 4445 5926 7529 9635
0969 2353 3570 4469 6047 7638
0995 2363 3665 4490 6140 7692
1013 2460 3867 4621 6158 7718
1470 2529 3900 4721 6171 7775
1502 2609 4044 4951 6512 7783

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 553376
2nd Prize Rs.7000/- 10203
3rd Prize Rs.3500/-
03708 13580 16308 19665 42920
49941 71858 72819 79496 96672
4th Prize Rs.200/-
1268 2638 2946 4095 4726 4802 5241
5424 5617 6399
5th Prize Rs.100/-
0714 0845 1077 1231 1357 1999 2036
3034 3981 6924
6th Prize Rs.50/-
0005 1045 2495 3899 5347 7602 9134
0034 1171 2742 3951 5359 7790 9233
0112 1213 2768 4087 5375 7814 9245
0144 1302 2923 4105 5943 7941 9264
0250 1351 2951 4309 6177 7943 9460
0352 1613 2965 4312 6256 8142 9512
0430 1642 3030 4354 6532 8256 9528
0452 1722 3106 4387 6537 8591 9582
0462 1764 3128 4389 6549 8647 9829
0475 1766 3291 4411 6678 8752 9898
0585 1827 3342 4778 7141 8755
0878 1998 3463 4852 7157 8855
0882 2182 3610 4954 7165 8961
0990 2187 3759 5006 7364 9052
1044 2405 3844 5191 7601 9073

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:14/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 851825
2nd Prize Rs.7000/- 39572
3rd Prize Rs.3500/-
17881 23254 25995 29521 44048
50396 73613 87427 91200 98197
4th Prize Rs.200/-
0831 2293 4217 4614 5023 5382 5889
6963 7797 7821
5th Prize Rs.100/-
0431 1148 2103 2303 2705 3132 4063
6040 8713 9257
6th Prize Rs.50/-
0021 1629 3374 4198 5474 7329 8644
0233 1649 3407 4269 5533 7502 8768
0238 1716 3439 4323 5536 7741 8803
0332 1849 3451 4339 5553 7986 8910
0522 2028 3586 4462 5769 8077 9266
0590 2383 3607 4681 5775 8083 9804
0661 2470 3660 4721 5872 8158 9833
0830 2772 3712 4729 6061 8200 9885
1064 2837 3844 4867 6087 8257 9913
1238 2850 3877 4876 6392 8412 9984
1296 2953 3885 4905 6680 8432
1317 3016 3902 4914 6685 8467
1413 3029 4060 4982 6781 8506
1496 3102 4081 5105 6810 8519
1580 3359 4192 5380 6985 8613

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 146124
2nd Prize Rs.7000/- 84066
3rd Prize Rs.3500/-
01897 14162 21542 29084 34728
62499 74763 79012 88749 92040
4th Prize Rs.200/-
0476 2154 2890 4247 6228 6359 7303
8064 8453 8566
5th Prize Rs.100/-
0737 1619 2324 2995 4473 4711 6093
7581 8069 8198
6th Prize Rs.50/-
0186 1578 2755 4526 5984 7597 9625
0385 1653 2924 4627 6076 7620 9641
0471 1735 3089 4920 6157 7860 9669
0473 1784 3339 5064 6161 7873 9684
0481 1789 3460 5071 6171 7993 9734
0609 1823 3539 5175 6514 8029 9747
0614 1835 3648 5295 6612 8100 9815
0768 1842 3702 5377 6623 8216 9819
0918 2057 3797 5382 6777 8462 9904
0971 2244 3801 5725 6946 8579 9951
1075 2263 3940 5752 7154 8786
1087 2473 3954 5806 7165 9099
1188 2548 4002 5871 7188 9164
1263 2550 4301 5901 7358 9387
1301 2704 4328 5936 7555 9453

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:14/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 939540
2nd Prize Rs.7000/- 34659
3rd Prize Rs.3500/-
12964 21066 24764 30274 34571
41505 52954 76234 80410 92115
4th Prize Rs.200/-
0309 0342 0692 1392 2440 4197 6802
8906 9137 9145
5th Prize Rs.100/-
0558 3845 4339 5094 6035 6216 6660
7790 8140 9456
6th Prize Rs.50/-
0043 2401 3354 4361 6560 7859 9090
0057 2465 3365 4662 6580 8060 9154
0446 2472 3418 4712 6665 8091 9186
0732 2502 3495 4741 6683 8110 9294
0747 2769 3540 4917 6698 8265 9458
0752 2825 3543 5210 6766 8375 9536
0867 2841 3654 5432 7013 8477 9783
0888 2864 3744 5456 7038 8568 9854
1319 2874 3871 5474 7086 8583 9945
1389 2887 3893 5561 7222 8598 9992
1396 3013 3895 5934 7280 8664
1419 3037 3956 6164 7742 8670
1675 3070 4116 6360 7759 8915
1896 3115 4205 6361 7816 8938
1952 3216 4338 6484 7831 9056

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 316772
2nd Prize Rs.7000/- 20141
3rd Prize Rs.3500/-
08491 14354 17044 20880 45240
48113 54189 89036 96734 99609
4th Prize Rs.200/-
0672 1533 2725 4171 6606 7475 7785
8383 9254 9811
5th Prize Rs.100/-
0279 0974 1461 2076 2530 4444 4504
6854 8821 9716
6th Prize Rs.50/-
0068 1660 2877 4839 6275 7077 8625
0075 1701 2879 4920 6315 7093 8683
0123 1751 3071 4981 6377 7341 8783
0145 2045 3203 5024 6383 7435 8864
0208 2114 3253 5163 6622 7635 8992
0252 2165 3339 5173 6670 7767 9005
0738 2196 3584 5190 6817 7783 9151
0743 2315 3692 5281 6825 7905 9366
0783 2498 3824 5374 6831 7991 9607
0831 2545 3826 5604 6839 8020 9891
0857 2680 3888 5740 6847 8049
0932 2719 3905 5790 6864 8169
1047 2723 4002 5884 6872 8238
1071 2839 4381 6088 7046 8358
1111 2847 4596 6143 7051 8594

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:14/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 341189
2nd Prize Rs.7000/- 01450
3rd Prize Rs.3500/-
15985 18697 23964 27490 36162
61752 78399 83026 92364 98734
4th Prize Rs.200/-
0926 1243 1317 3345 4199 4708 7006
7227 7894 8225
5th Prize Rs.100/-
2079 2779 3811 4779 5423 6054 7847
8018 9238 9826
6th Prize Rs.50/-
0092 1499 2721 3761 5132 7157 8932
0105 1502 2741 3813 5282 7284 8987
0123 1665 2746 3854 5368 7385 9087
0129 1924 2775 3903 5549 7430 9229
0141 1926 2833 3917 5581 7606 9382
0317 1979 2997 4045 5764 7623 9417
0390 2183 3064 4069 5791 7632 9562
0543 2245 3155 4136 5801 7703 9670
0609 2392 3333 4294 5915 7781 9705
0894 2428 3407 4462 6253 7858 9836
0976 2463 3438 4733 6312 7915
0990 2487 3514 4747 6606 7988
1197 2601 3533 4754 6875 8449
1367 2707 3604 4836 7060 8889
1446 2719 3672 4876 7115 8892

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 948730
2nd Prize Rs.7000/- 65737
3rd Prize Rs.3500/-
06822 11671 29347 32872 39497
42693 49583 82581 93188 93833
4th Prize Rs.200/-
0257 0402 1722 1772 2447 2821 3564
4339 5193 6872
5th Prize Rs.100/-
0160 0397 2491 3066 4273 4440 5128
5460 5880 6999
6th Prize Rs.50/-
0282 1442 2436 3707 4938 6928 8868
0353 1552 2539 3728 4957 6951 8906
0434 1565 2741 3801 5038 7022 8954
0565 1621 2825 3846 5144 7119 9013
0626 1656 2832 4003 5217 7236 9296
0657 1707 2840 4108 5262 7329 9375
0675 1784 2961 4317 5502 7435 9663
0686 1833 3130 4381 5817 7598 9813
0719 1861 3137 4427 5829 7649 9896
0811 1929 3218 4461 6105 7691 9996
0814 1958 3353 4492 6167 7727
0845 1985 3542 4538 6340 8041
1037 2019 3594 4623 6421 8466
1177 2125 3650 4806 6511 8538
1421 2367 3703 4846 6677 8823

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:14/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 556538
2nd Prize Rs.7000/- 37411
3rd Prize Rs.3500/-
05000 05416 21863 30506 32344
34509 44471 76270 91195 91984
4th Prize Rs.200/-
0537 0736 2826 6729 6806 6896 7200
7725 9216 9320
5th Prize Rs.100/-
1722 1788 4088 5498 5852 6504 7146
7162 7663 8200
6th Prize Rs.50/-
0196 1695 2602 4795 5576 6843 8824
0209 1704 2680 4814 5582 7228 8910
0400 1762 2774 4868 5640 7386 9242
0934 1775 2872 4882 5780 7408 9258
0957 1930 2986 4935 5832 7478 9378
1073 2168 3182 4966 5846 7999 9479
1113 2220 3214 5098 5992 8138 9490
1196 2253 3294 5216 6005 8246 9544
1236 2262 3356 5294 6075 8306 9727
1352 2419 3388 5313 6111 8332 9981
1385 2479 3401 5325 6129 8344
1412 2524 3509 5347 6405 8403
1511 2544 4115 5391 6544 8469
1623 2548 4148 5417 6761 8672
1655 2591 4638 5513 6797 8823

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 435415
2nd Prize Rs.7000/- 52199
3rd Prize Rs.3500/-
00613 02186 03278 11876 12267
59438 75388 80226 90489 98635
4th Prize Rs.200/-
0334 1315 1674 2996 5779 5880 6141
8320 8546 9719
5th Prize Rs.100/-
0354 0919 1580 4138 4813 5929 6346
8291 8601 9778
6th Prize Rs.50/-
0068 1292 2721 3832 5236 6619 8984
0079 1351 2802 3934 5337 6681 9131
0108 1504 2916 4082 5474 6919 9179
0170 1851 2952 4115 5518 6991 9321
0331 2081 3036 4220 5567 7123 9461
0468 2091 3245 4222 5609 7192 9499
0472 2287 3296 4279 5680 7369 9755
0479 2322 3349 4285 5906 7422 9768
0541 2442 3360 4353 6009 7562 9787
0583 2494 3386 4511 6085 7785 9832
0734 2514 3390 4712 6097 7789
0763 2608 3405 4759 6108 7820
0931 2639 3568 4802 6190 8554
0960 2660 3587 4928 6454 8572
1220 2703 3633 5007 6495 8707

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:14/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 831616
2nd Prize Rs.7000/- 86743
3rd Prize Rs.3500/-
18627 29426 31138 42726 53304
53808 64931 75521 97144 97577
4th Prize Rs.200/-
0563 1461 1580 2341 3489 5221 5683
5815 7185 8760
5th Prize Rs.100/-
0777 2161 3804 3836 3897 7601 8036
8109 8469 9830
6th Prize Rs.50/-
0338 1945 3172 4458 5827 7193 8904
0343 1972 3545 4629 5859 7322 9086
0382 2020 3595 4674 5862 7381 9435
0403 2098 3614 4691 5919 7433 9461
0476 2247 3640 4789 6074 7500 9616
0506 2374 3644 4821 6106 7715 9656
0544 2547 3666 4876 6294 7933 9760
0693 2707 3704 5027 6311 8261 9888
0795 2766 3838 5257 6364 8362 9977
0877 2855 3927 5259 6459 8462 9983
0920 2969 4051 5267 6588 8523
0940 2986 4158 5351 6705 8540
1279 3016 4215 5540 6727 8654
1611 3083 4280 5695 6862 8809
1741 3101 4424 5754 7145 8853

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 728125
2nd Prize Rs.7000/- 41780
3rd Prize Rs.3500/-
17708 28917 39534 52276 52809
63652 74742 85481 96303 96958
4th Prize Rs.200/-
1901 2645 2819 3101 4478 4717 6636
6824 8391 9302
5th Prize Rs.100/-
0162 1449 1552 1580 6903 7363 8197
8212 8325 9299
6th Prize Rs.50/-
0263 1617 3109 4360 5976 7598 9000
0532 1730 3232 4430 5985 7630 9038
0603 1822 3340 4483 6124 7704 9096
0786 1843 3477 4860 6133 7854 9107
0806 1932 3485 5013 6153 8068 9192
0869 2025 3522 5073 6161 8272 9532
0877 2059 3669 5122 6217 8382 9582
0900 2281 3699 5293 6548 8511 9802
1175 2332 3817 5348 6560 8533 9826
1182 2537 3920 5489 6639 8543 9941
1211 2679 3984 5501 6988 8585
1285 2768 4126 5723 7154 8674
1305 2792 4162 5733 7225 8743
1385 2961 4191 5930 7475 8912
1514 2984 4226 5967 7513 8929

# రూ.12 కోట్లతో అతిథి గృహాలు

## సమాచారం లేక వెలవెల

## వసతి కోసం తిప్పలు



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్త జనం

**శ్రీకాళహస్తి,మే 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సంఖ్యను పరిగణలోకి తీసుకొని గత ప్రభుత్వ హయాంలో లోబావిలో రూ.12కోట్లతో 125గదుల సత్రాలను నిర్మించారు. ఏడాది క్రితం ఈ సత్రాలను అంగరంగ వైభవంగా ప్రస్తుత పాలకులు ప్రారంభించారు. అయితే ఈ సత్రాలు పట్టణానికి దూరంగా ఉంటాయి. కానీ అన్ని సదుపాయాలతో ఉన్న ఈ సత్రాలకు సంబంధించిన సమాచారం అందించటంలో దేవాదాయ శాఖ అధికారులు విఫలమౌతున్నారని చెప్పవచ్చు. పట్టణ నడిబొడ్డులోని కృష్ణారెడ్డి మండపం వద్ద సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ పట్టణంలోని ప్రైవేటు లాడ్జిల వ్యాపారులకు లాభం చేకూర్చుతున్నారు. దాంతో రాత్రి వేళల్లో వచ్చే యాత్రికులు ప్రైవేటు లాడ్జిల మోసాల్లో నష్టపోతున్నారు.

**కిట కిట లాడిన ఆలయం:**

శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. సాయంత్రం రాహుకాల సమయంలో రాహుకేతు దోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆదివారం ఓ వైపు సామాన్య భక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. రాహుకేతు దోష నివారణ పూజలు సుమారు 5వేలు పైగా జరిగాయి. ఇక అభిషేకాలు విశేష సంఖ్యలో జరిగాయి.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**


తెలుగురాష్ట్రాల్లో పరీక్షా ఫలితాలు వెలువడటం, కర్ణాటకలో ఎన్నికలు ముగిసాక ఒక్క సారిగా ఆదివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. ఇక తమిళనాడు నుంచి వచ్చే భక్తుల సంఖ్య కూడా పెరుగుతుంది. ఇక్కడ ఎండలు 43 డిగ్రీలు దాటినా భక్తులు లెక్క చేయక స్వామి దర్శనానికి వస్తున్నారు. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేలమంది ఆదివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డుస్థాయిలో రాహుకేతు దోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయు లింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు.

ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.

మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని నాగభూషణం వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.




పారాచూట్లను అభివృద్ధి చేస్తున్న ఆగ్రాలోని ప్రాంతం

### గగన్‌యాన్ రీఎంట్రీ క్యాప్సూల్ కోసం

# ఇస్రో పారాచూట్ల అభివృద్ధి

**శ్రీహరికోట (తడ), మే 14 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తల ప్రతిష్టాత్మక కార్యక్రమం గగన్‌యాన్ కోసం అనేక పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గగన్‌యాన్ రీఎంట్రీ క్యాప్సూల్ కోసం దేశీయంగా పారాచూట్లను అభివృద్ధి పరుస్తున్నారు. గగన్‌యాన్‌లో భాగంగా ముగ్గురు వ్యోమగాములను భూసమీప కక్ష్యలోకి తీసుకెళ్లే క్యాప్సూల్ తిరిగి సురక్షితంగా రావడానికి అవసరమైన పారాచూట్ల తయారీపై ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తి దృష్టి కేంద్రీకరించారు. ఆగ్రాలోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఏరియల్ డెలివరి రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ ప్రయోగ శాలలో ఈ పారాచూట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన పారాచూట్లపై జూలైలో బెంగళూరులోని ఇస్రో శాటిలైట్ ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో కీలక పరీక్షలు నిర్వహిస్తారు. ఇప్పటికే అభివృద్ధి పరిచిన పారాచూట్లకు సంబంధించి ఈ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి పారాచూట్ల యూనిట్‌ను ఆగ్రా నుంచి తరలించారు. పారాచూట్ల యూనిట్‌పై జూలైలో జరిగే తొలి పరీక్ష విజయవంతమైతే అనంతరం మరో రెండు పరీక్షలను ఈ విధంగా పూర్తి చేస్తారు. ఆ తర్వాత మాత్రమే మొదటి మానవ రహిత మిషన్‌ను శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్నట్లు తెలిసింది. టెస్ట్ వెహికల్ డిమానుస్ట్రేషన్ (టివిడి-1) ఫ్లైట్ దేశం యొక్క ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ కార్యక్రమాన్ని సాకారం చేయడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా చెప్తున్నారు. పారాచూట్ వ్యవస్థలో పది పారాచూట్లు ప్రయోగ సమయంలో సీక్వెన్స్ అపెక్స్ టవర్ సెపరేషన్ తదితర కార్యక్రమంతో మొదలవుతుంది. ఇది సిబ్బంది మాడ్యూల్ పారాచూట్ కంపార్ట్‌మెంట్‌కు రక్షణ కవచంగాను, వేగాన్ని స్థిరీకరించడానికి, తగ్గించడానికి కూడా రెండు డ్రోగ్ పారాచూట్ డిప్లాయ్‌మెంట్ కలిగి ఉంటుంది.

డ్రోగ్ పారాచూట్ విడుదలైన తర్వాత పైలెట్ పారాచూట్ వ్యవస్థలో మూడు పారాచూట్లు, ప్రధాన పారాచూట్ యొక్క మూడు పారాచూట్లు ఒక్కొక్కటిగా భూమిపైకి దిగివచ్చే సమయంలో ఉపయోగపడతాయి. సిబ్బంది మాడ్యూల్ యొక్క వేగాన్ని సురక్షిత స్థాయికి తగ్గించడానికి ఉపయోగపడతాయి. అంటే అంతరిక్షం నుంచి తిరిగి భూమికి క్షేమంగా, భద్రంగా దిగడానికి ఇవి అత్యంత జాగ్రత్తగా పనిచేయాల్సి ఉంది. అందుకనే ఈ పారాచూట్లలో ప్రతి దానినీ పనితీరు సంక్లిష్టమైన పరీక్ష పద్ధతుల ద్వారా తప్పనిసరిగా శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు.



# మొదటి ఘాట్‌లో ప్రమాదం

## ఇద్దరు భక్తులు మృతి

**తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శనం చేసుకుని తిరుగుప్రయాణంలో తిరుపతికి దిగుతున్న భక్తుల వాహనాలు ఢీ కొనడంతో ఇద్దరు మహిళా భక్తులు ప్రాణాలుకోల్పోయారు. ఆగివున్న వాహనాన్ని వెనుకవచ్చిన మరో వాహనం ఢీ కొనడంతో ఆదివారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగింది. తెలంగాణా మెదక్ జిల్లాకు చెందిన ఆరుమంది భక్తులు ఓ వాహనంలో తిరుమలకు వచ్చారు. ఆదివారం ఉదయం తిరుమలేశుని దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమయ్యారు. మొదటిఘాట్‌లో తిరుపతికి దిగే సమయంలో 26వ మలుపువద్ద పిట్టగోడకు ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద పూజలుచేయడానికి భక్తులు క్రిందకు దిగారు. పార్వతమ్మ(72)పూజ చేస్తుండగా వెనుకవచ్చిన కర్నాటక రాయదుర్గం వాహనం ఆమెను ఢీకొంది. ఈ సంఘటనలో ఆ వాహనంలో ఉన్న రేణుకమ్మ(24)కూడా తలకు బలమైన గాయాలై ప్రాణాలు కోల్పోయింది. మరో నలుగురు భక్తులకు స్వల్పగాయాలయ్యాయి. తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. ఈ సంఘటనతో మొదటి ఘాట్‌లో భారీగా వాహనాలు ఆగిపోయాయి. 108 వాహనం సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను తరలించారు. తిరుమల ట్రాఫిక్ డిఎస్పీ కొండయ్య కేసు నమోదు చేశారు.

# దాస్యభక్తికి ప్రతీక హనుమంతుడు

## హనుమత్ జయంతి వేడుకల్లో సచ్చిదానంద సరస్వతిమహాస్వామి

**తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** నవవిధ భక్తిమార్గాల్లో ఒకటైన దాస్యభక్తికి ప్రతీక హనుమంతుడని తుని తపోవనం పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి మహాస్వామి అన్నారు. తిరుమల పుణ్యక్షేత్రంలో అంజనాద్రిలో హనుమంతుడు జన్మించాడని, సూర్యనారాయణస్వామి వద్ద సకలవిద్యలు అభ్యసించాడని తెలిపారు. విద్యావినయం కలిగి ఉండి, స్వామి భక్తి పరాయణుడు హనుమంతుడని చెప్పారు. హనుమాన్‌జయంతి వేడుకల్లో భాగంగా తిరుమలలోని అంజనాద్రిలో ఆదివారం జరిగిన బాల ఆంజనేయస్వామి, అంజనాదేవిల అభిషేక పూజల్లో సచ్చిదానంద సరస్వతిస్వామి పాల్గొన్నారు. తన శిష్యులతో కలసి ఆయన విశేష పూజలు, అభిషేకాదులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అనుగ్రహ భాషణం చేస్తూ శ్రీరాముడు హనుమంతుడు మధ్య దాస్యభక్తిని, శరణాగతిని తెలియజేశారు. రామనామ జపానికి మాత్రమే హనుమంతుడు కట్టుబడుతారని చెప్పారు. హనుమంతుడిని సేవకుడిగా, నమ్మిన బంటుగా, బలశాలిగా, ధైర్యశాలిగా దూతగా వివరించారు. తిరుపతి ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ రామాయణం, మహాభారతం, పురాణాలు, ఇతిహాసాలు, భక్తిసాహిత్యంలో ఆంజనేయస్వామి గురించి ప్రస్తావన ఉందన్నారు. భగవద్ రామానుజాచార్యులు 12 పురాణాల్లోని వెంకటాచల మహత్యం గురించి వెయ్యి సంవత్సరాల క్రితమే తెలియజేశారన్నారు. అంజనాదేవి, కేసరి, హనుమంతుని జన్మవృత్తాంతం ఘట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్యుల ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణ శర్మ, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

**అంజనాద్రిలో వేడుకగా హనుమత్‌జయంతి వేడుకలు:**

పుణ్యక్షేత్రం తిరుమలకొండపై మరోదివ్యక్షేత్రం ఆకాశగంగ వద్దఉన్న అంజనాద్రిలో హనుమత్‌జయంతి వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఆకాశగంగ వద్ద అంజనాదేవి, బాల ఆంజనేయస్వామికి అభిషేకం, తమలపాకులతో పూజ, మల్లెపూలతో అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓ వీరబ్రహ్మం, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. తిరుమలలో జపాలిలో కొలువైన ఆంజనేయస్వామికి ఆదివారం మధ్యాహ్నం టిటిడి జెఇఓ వీరబ్రహ్మం పట్టువస్త్రాలు సమర్పించారు. ఆంజనేయస్వామికి పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. హథీరాంజీమఠం మహంతు అర్జున్‌దాస్ స్వాగతం పలికి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, డిప్యూటీ ఇఓలు లోకనాథం, శెల్వం, విజిఓ బాలిరెడ్డి, వైఖానస ఆగమసలహాదారుడు మోహనరంగాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# గంగమ్మకు సారె సమర్పణ అదృష్టం : మంత్రి రోజా



**తిరుపతి,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే వారంరోజులుపాటు జరిగే గంగమ్మ జాతర ప్రత్యేకత తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలోనే ఉందని, ఎంతో విశిష్టత ఉన్న, పవిత్రమైన గంగమ్మకు జాతర సందర్భంగా తనకుటుంబంతో కలసి సారె సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నట్లు రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. చిత్తూరుజిల్లాలోపుట్టి పెరిగిన తాను, తిరుపతి గంగమ్మతల్లిని స్కూల్‌రోజులనుంచి దర్శించుకొంటున్నానన్నారు. అప్పటికీ ఇప్పటికీ ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రధానంగాతిరుపతి ఎమ్మెల్యే, నాగురువు భూమన కరుణాకర్‌రెడ్డి ఆలయాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారన్నారు. తిరుపతి, చిత్తూరు ప్రాంతాలకే పరిమితం గాకుండా దేశమంతటా తిరుపతి గంగమ్మతల్లి మహిమలు తెలిసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రపండుగగా ప్రకటించారన్నారు. శాస్త్రోక్తంగా ఆలయ పునర్నిర్మాణం, మహాకుంభాభిషేకం నిర్వహించారని మంత్రి రోజా తెలిపారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మతల్లి అందరినీ చల్లంగాచూడాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాష్ట్ర పరిపాలనకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పరిపాలించే విధంగా అమ్మవారి దీవెనలు నిండుగా ఉండాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. అంతకుముందు ఆదివారం ఉదయం మంత్రి రోజా దంపతులు, కుటుంబసభ్యులు పవిత్రంగా సారెను తలపై పెట్టుకుని తాళ్ళపాక పెద్దగంగమ్మ ఆలయం నుంచి తిరుపతి పురవీధుల్లో కోలాహలంగా శోభాయాత్రగా సారె తీసుకువచ్చి తాతయ్యగుంట గంగమ్మకు సమర్పించారు. ఆలయంలో అర్చకులు మంత్రి రోజా దంపతులకు అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి నగరపాలకసంస్థ మేయర్ డాక్టర్ శిరీష, నగరపాలక ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి, గంగమ్మ ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ ఎం.మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆర్ధిక నేరాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి

## మాజీ మంత్రి పేర్నినాని



**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో పలు ఆర్థిక నేరాలు చోటు చేసుకున్నాయని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) వెల్లడించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు దగ్గర నుంచి చంద్రబాబు పలు ఆర్థిక నేరాలకు పాల్పడ్డారన్నారు. వ్యాపార వేత్త లింగమనేనికి ప్రయోజనం కలిగించే విధంగా సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్ మార్పుచేసారన్నారు. ప్రతిగా లింగమనేని చంద్రబాబు, ఆ నాటి మంత్రి నారాయణకు బోలేడు ఆస్తులు కట్టిపెట్టారన్నారు. కరకట్టపై ఇల్లు చంద్రబాబుకు లింగమనేని ఆర్థిక వ్యవహారాల్లో లబ్ది కలిగించి నందునే ఇచ్చారన్నారు. ఆదివారం నాని మీడియాతో మాట్లాడుతూ సిఐడి వాస్తవాలను దర్యాప్తు చేసి తెలుసుకున్న తరువాతనే ప్రభుత్వాన్ని చంద్రబాబు ఉంటున్న ఇంటిని అటాచ్ చేసిందన్నారు. కరకట్టపై ఆక్రమణల సందర్భంలో తానుంటున్న ఇల్లు లింగమనేనిదని చెప్పిన విషయం ప్రజలకు గుర్తుందన్నారు. చంద్రబాబు సమయంలో జరిగిన ఆర్థికనేరాలన్ని ఒక్కొక్కటి బయటకు వస్తాయన్నారు. తప్పులు చేసారు కాబట్టే రూ.వందల కోట్లు పెట్టి న్యాయవాదులను తీసుకుని వచ్చి ఆయా కేసుల్లో స్టేలు తెచ్చుకుంటున్నారన్నారు. తప్పులేని వాడు వ్యవస్థలను మేనేజ్ చేసుకోవడం ఎందుకు ధైర్యం విచారణను ఎదుర్కొవచ్చునుకదా? అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కులప్రస్తావన తీసుకుని వచ్చేది పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన చంద్రబాబుకు బాకా ఊదటానికి ఆరునెలలకు ఒక సారి రాజకీయాల్లోకి వస్తారన్నారు. ఆయన సినిమాలు ఏవీ ఇప్పటికి రూ.100 కోట్లు క్లబ్బులో చేరిన దాఖలాలు లేవన్నారు. భీమా నాయక్ ద్వారా జనాన్ని ఆకట్టుకుంటే ఆ సినిమాకు డబ్బులు వచ్చేవన్నారు. ఏ సినిమానైనా సత్తా ఉంటే ఎవ్వరు విజయాన్ని ఆపలేరన్నారు.

పవన్ సినిమాకు రూ.100కోట్లు తీసుకుంటే, ఆయన నటించిన ప్రతి సినిమాకు లాస్ రావాలి కదా అన్నారు. తన వరకు తాను డబ్బుతీసుకుని రీలు చుట్టేయ మంటే సరిపోతుందా? అన్నారు. 60 ఏళ్ల దాటిన తరువాత చిరంజీవి సినిమా తీసి విజయం సాధించారన్నారు. వాల్తేరు వీరయ్యలో కంటెంట్ ఉంది, నటన బాగుందన్నారు. రాజకీయాలుచేస్తే సినిమాలు పోవన్నారు. కథలో దమ్ముంటే నటన ఉంటే విజయం సాధిస్తాయన్నారు. పవన్ కల్యాణ్‌కు ఒక్క స్ట్రేయిట్ సినిమా ఉందా? అన్నారు. అన్ని రీమెక్‌లే కదా! అన్నారు. పవన్ చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు. చంద్రబాబు కోసం ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే జనం చాలా గట్టిగా బుద్ధి చెబుతారన్నారు.

# శివయ్య సన్నిధిలో హనుమజ్జయంతి

**శ్రీకాళహస్తి,మే 14 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలోని 16 కాళ్ళ మండపం వద్ద ఆదివారం హనుమజ్జయంతి వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయంలోని 16 కాళ్ళ మండపంలో వెలసిన హనుమజ్జయంతి వేడుకలను స్థానిక సంప్రదాయం మేరకు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. ఆదివారం కావటంతో ఆలయానికి రద్దీ అధికంగా ఉండటంతో జయంతి పూజలు, అభిషేకాలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఇక్కడి స్థంభంపై ఉన్న మారుతి విగ్రహానికి ప్రతి మంగళవారం పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ హనుమజ్జయంతి సందర్భంగా కలశం ఏర్పాటు చేసారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా షోడశాభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి నిర్వహించిన చందనాలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంది. తరువాత ధూప దీప నైవేద్యాలను అందించారు. పూర్ణహారతులందించారు. ఈ సందర్భంగా భక్తులు జైహనుమాన్ అంటూ నినాదాలు చేసారు. అభిషేకాలు, హోమాలు, కలశస్థాపన పూజలను అర్చకులు తులసీ నిర్వహించగా వేదపండితులు మారుతీశర్మ వారి సహాచరులు వేదమంత్రాలను పఠించారు. పూజలకు సంబంధించిన ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించారు.

**అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో..**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని ముత్యాలమ్మగుడి వీధిలో వెలసిన అభయ అంజనేయస్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో వెలసిన హనుమంతుని విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఉదయం 11 ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. కాగా మధ్యాహ్నం భక్తులకు నిత్యాన్న ప్రసాదం, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మగుడి వీధి అంతా కాషాయ జెండాలతో ముస్తాబు చేసారు. ఆలయం వద్ద భక్తులు భారీ ఎత్తున రావటంతో నిర్వాహకులుచక్కటి ఏర్పాట్లు చేసారు.



# వెంకన్న సేవలో కర్ణాటక కాంగ్రెస్ ఇన్‌ఛార్జి

**తిరుమల, మే 14 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం సాధించిందని కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కునాల్‌చౌదరి తెలిపారు. స్వామివారి మహిమ, పవిత్రత అంతటి మహిమాన్వితమన్నారు. ఆదివారం ఉదయం తిరుమలకుచేరుకున్న ఆయన విఐపి బ్రేక్ దర్శన సమయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# భక్తితో గోవింద అంటే ముక్తికలుగుతుంది

## సచ్చిదానంద సరస్వతి

**తిరుమల,మే 14, ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగంలో దైవనామస్మరణతోనే భక్తులకు ముక్తి కలుగుతుందని, భక్తులు భక్తితోగోవింద అంటే అన్ని కష్టాల నుంచి విముక్తి లభిస్తుందని శ్రీపీఠం పీఠాధిపతి సచ్చిదానందసరస్వతి స్వామి తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయం వద్ద టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేయించారు. ఆలయంలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

# రైల్వే కాలనీలో పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు

### కీకారణ్యాన్ని తలపిస్తున్న రైల్వే కాలనీలు

### భయభ్రాంతులకు గురి అవుతున్న కాలనీ వాసులు

### చోద్యంచూస్తున్న అధికారులు



రైల్వే కాలనీలలో రహదారులను కమ్మివేసిన ముళ్ల పొదలు

**గుంతకల్లు రైల్వే, మే 14 ప్రభాతవార్త :** రైల్వే అధికారుల అలసత్వం.. నిర్లక్ష్యం వెరసి రైల్వే కాలనీ వాసులపాలిట శాపంగామారాయి. రైల్వే బడ్జెట్‌లో సిబ్బంది (స్టాఫ్ అమెనిటిస్) సౌకర్యార్థం ఏటేటా కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తున్న రైల్వే శాఖ నిధులను వినియోగించుకోవడంలో డివిజన్ అవలంభిస్తున్న నిర్లక్ష్యం కారణంగా రైల్వే కాలనీలలో అసాంఘీక కార్యకలాపాలు పేట్రేగి పోతున్నాయి. రైల్వేకాలనీలు ముళ్లచెట్ల పొదల్లతో కీకారణ్యాన్ని సైతం తలపిస్తున్నాయి. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ కేంద్రంలో మంగళవారం ఉదయం శాంతినగర్ కాలనీలో ఓ మహిళ మెడలోని మూడు తులాల బంగారు గొలుసుతో కూడిన తాళిబొట్టును ఆగంతకులు కారంపొడి చల్లి దొంగిలించుకు పోయిన విషయం తెలిసిందే. గతంలో కూడా శాంతినగర్‌లో నివసిస్తున్న విద్యుత్ (టిఆర్‌డి) విభాగంలో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగిని ఇంట్లోనూ, వివి నగర్‌లో పని చేస్తున్న ఓ మహిళ ఉద్యోగి క్వార్టర్స్‌లోను, అలాగే పలువురు రైల్వే కార్మికులకు సంబంధించిన ద్విచక్ర వాహనాలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకోవడం విధితమే. రైల్వే కాలనీలలో అడపాదడపా హత్యలు, దొంగతనాలు సైతం జరుగుతున్నాయి. కొందరు దుండగులు రైల్వే కాలనీలలో కీకారణ్యాన్ని తలపించే రీతిలో పెరిగిపోతున్న ముళ్ల చెట్లపొదల్లో దాక్కొని ఒకరిద్దరు వెళ్తున్న సమయంలో అదును చూసి బయటికి వచ్చి దారిన వెళ్లే వారిని బెదిరించి, భయభ్రాంతులకు గురి చేసి వారి నుంచి దొరికినకాటికి దొరికినంత దోచుకోవడం పరిపాటి అయిపోయింది. మరీ ముఖ్యంగా రైల్వే కాలనీలలో ముళ్లచెట్లు విపరీతంగా పెరిగిపోయి రహదారులను సైతం కుమ్మేస్తున్న పట్టించుకునే నాథుడేలేడు. ముళ్లచెట్లు విపరీతంగా పెరిగిపోవడంతో విష పురుగులు, విష సర్పాలు, ఎక్కువగా సంచరించడంతోపాటు, సిబ్బంది నివాస గృహాలలో (రైల్వే క్వార్టర్స్)లలో వెళ్లి తిష్ట వేస్తుండడంతో రైల్వే కాలనీ వాసులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. దీంతో రాత్రి వేళల్లో విధులకై వెళ్లే రైల్వే సిబ్బంది తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని విధులకు వెళ్తున్నారు. రైల్వే సిబ్బంది కుటుంబాల వినియోగార్థం అక్కడక్కడా ఏర్పాటు చేసిన పార్కులు సైతం నిర్వహణలోపం తగిన పర్యవేక్షణ లేకపోవడంతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి. దీంతో వాకింగ్‌కు వెళ్లే వాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరహా సంఘటనలు జరగకుండా రైల్వేశాఖ రైల్వే పరిసరాల్లోని కీలకమైన కూడలిల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ, డిఎస్పీ, పోలీసు స్టేషన్లకు, సెక్యూరిటీ కంట్రోల్ లింకప్ చేసి పర్యవేక్షిస్తే, అసాంఘీక కార్యకలాపాలకు కొంత మేరకు అరికట్టవచ్చు అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**పోలీసుల అవగాహన కార్యక్రమం :**

గుంతకల్లు పట్టణం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శాంతి నగర్ రైల్వే కాలనీలో జరుగుతున్న చైన్‌స్నాచింగ్ కేసుల నేపథ్యంలో గుంతకల్లు డిఎస్‌పి నరసింగప్ప ఆదేశాల మేరకు వన్‌టౌన్ సిఐ రామ సుబ్బయ్య తన సిబ్బందితో కలిసి శాంతినగర్, అరవింద్ నగర్ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి చైన్ స్నాచింగ్ దొంగతనాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో మహిళలు ఒంటరిగా వాకింగ్‌లకు వెళ్లవద్దని సూచించారు. పరిసర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులు తిరుగుతుంటే వెంటనే పోలీసులకుగాని, 100 నెంబర్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ పోలీసులు రమేష్, మన్నాన్ బాషా హరిత రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు ఉచితంగా టీఫా స్కానింగ్ సదుపాయం

**విజయవాడ.మే14, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం గర్భిణీలకు తీపి కబురు చెప్పింది. రాష్ట్రంలోని గర్భిణిలందరి ప్రభుత్వ ఆస్పత్రుల్లోను, ఆరోగ్యశ్రీ సేవలు పరిధిలోను టీఫా స్కానింగ్ సదుపాయాన్ని ఉచితంగా అందుబాటులోకి తీసుకుని వచ్చింది. సాధారణంగా ఈ టీఫా స్కాన్‌ను తల్లిగర్భంలో ఉండగానే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యాన్ని, పిండం ఎదుగుదలలో లోపాలను గుర్తించడానికి ఉపయోగపడుతుంది. ఒక్కో టిఫా స్కానింగ్ టెస్ట్‌ద్వారా గర్భంలోని శిశువుల ఎదుగుదలలో ఏవైనాలోపాలుఉంటే వాటిని గుర్తించి, ముందుగానే జాగ్రత్తపడేందుకు వీలు కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.తిరుమల కృష్ణబాబు తెలిపారు. రేడియాలజిస్టులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో టిఫా స్కానింగ్ సేవలను అందబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ అనుబంధ ఆసపత్రుల్లోను టిఫా స్కానింగ్ సౌకర్యం త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పుట్టబోయే శిశువులు ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణిలు ఆరోగ్యంగా ఉండటం ముఖ్యం అనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు ప్రత్యేకంగా కాల్‌సెంటర్ ద్వారా గర్భిణిలకు ప్రభుత్వ ఆస్పత్రుల మధ్య ఒక అనుబంధ వ్యవస్థ ఏర్పాటైనట్లు తెలిపారు. గర్భం ధరించిన 18 నుంచి 22 వారాల గర్భస్థ దశలో స్కానింగ్ చేస్తారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో గర్భిణీలకు సమస్యలు ఉంటే వైద్యుల సూచనలను అనుసరించి ఒక టిఫా స్కాన్, రెండు అల్ట్రాసోనోగ్రామ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు, సమస్యలు లేని వారికి మూడు అల్ట్రాసోనోగ్రామ్ స్కాన్‌లు చేస్తారు.

వార్త


చాలా మంది యువకులు యుద్ధం గురించి చాలా గొప్పగా ఆలోచిస్తారు కాని, నిజానికి అదొక నరకం.

-జనరల్ విలియం షెర్మన్

# 'డెట్ సీలింగ్' చిక్కులు!

ప్రపంచదేశాలన్నింటికీ నిధులు, విధులు ఇతరత్రా అండదండలందించే అగ్ర రాజ్యానికి ఇపుడు ఆర్థిక సంక్షోభం ఛాయలు అలుముకుంటున్నాయి. ఇతర దేశాలకు ఇబ్బడిముబ్బడిగా నిధులు అందించే పెద్దన్నకు ఇపుడు రుణపరిమితిని పెంచుకోవాల్సిన అగత్యం ఏర్పడింది. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇవన్నీ సహజపరిణామాలే అయినా అమెరికా వంటి దేశానికి ఈపరిస్థితి ఎదురయితే ఇతర అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థలపై తీవ్రస్థాయి ప్రభావం చూపిస్తుంది. వీటికితోడు పెద్దన్న ఆపన్న హస్తం ఉన్న దేశాలకు మరింత గడ్డుసమస్యలు ఎదురవుతాయి. దేశ రుణభారం పెరుగుతోందని అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడరల్ రిజర్వు హెచ్చరికలు జారీచేసింది. రుణపరపతిని కూడా 3.14 లక్షల కోట్ల డాలర్లకు పెంచనిపక్షంలో అమెరికా తీరని సంక్షోభంలో ఇరుక్కుంటుందని ఆర్థికమంత్రి జానెట్ యెల్లెన్ హెచ్చరించేసారు కూడా. అమెరికాలో ఈ తరహా సంక్షోభం తలెత్తితే ప్రపంచదేశాలపై తీవ్రస్థాయి ప్రభావం పడుతుంది. అంతర్జాతీయంగా చెలామణి కరెన్సీగా డాలర్ కొనసాగుతుండటంవల్ల ప్రస్తుత పరిస్థితుల్లో సంక్షోభం మరింతపెరిగితే డాలరు విలువలు తగ్గి మరింత ప్రమాదకరపరిస్థితులు ఎదుర్కొనకతప్పదు. కరోనా మహమ్మారి నుంచి రికవరీ అయ్యేందుకు గడచిన రెండేళ్లుగా కృషి చేస్తూనే వస్తున్నామని, ఇపుడిపుడే కుదురుకుంటున్న దేశంలో ఇదేపరిస్థితి కొనసాగితే మరింత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయని ఆమె హెచ్చరించారు. రుణభారం పెరుగుతుండటంవల్ల రుణాలు చెల్లింపులు, వడ్డీ చెల్లింపులు, సైనిక, ఇతర కీలకశాఖల వేతనాల చెల్లింపులు కూడా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఒకవిధంగా చెప్పాలంటే అప్రకటిత షట్‌డౌన్‌కువెళ్లాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అవుతాయని ఆర్థికరంగ నిపుణులు సైతం హెచ్చరిస్తున్నారు. రుణపరిమితిని పెంచాలంటే ఇపుడు అమెరికా సెనేట్‌కంటే ప్రతినిధులసభలో ఆమోదం పొందాల్సిన అవసరం ఉంది. అయితే రిపబ్లికన్ల ఆధిపత్యంలో ఉన్న ప్రతినిధుల సభలో ఈ బిల్లును ఆమోదిస్తారా లేక ప్రతిష్టంభన కొనసాగిస్తే ప్రత్యామ్నాయ మార్గాలేమిటి అన్న అంశాలపై ఇపుడు బైడెన్ ప్రభుత్వం యోచనచేస్తోంది. ఇదేపరిస్థితిని కొనసాగిస్తే ఆర్థికరంగ మార్కెట్లు, ఆర్థిక సంస్థలు, వినియోగదారుల్లో విశ్వాసం సన్నగిల్లి ఆలోచనకు సైతం అందని విధంగా ఆర్థిక మాంద్యంవైపు దేశం వెళ్లిపోతుందని ఆదేశ ఆర్థిక మంత్రితోపాటు ఇతరత్రా ఆర్థికరంగ నిపుణులుసైతం హెచ్చరికలు చేస్తున్నారు. ఇందుకు కీలకంగా ఇపుడు జూన్ ఒకటవ తేదీలోపు బిల్లు ఆమోదం పొందనిపక్షంలో ట్రెజరీ శాఖ తనకున్న ప్రత్యేక విచక్షణాధికారాలను ఉపయోగించి కొంతమేర పొడిగించుకునే అవకాశం ఉంటుంది. దీనివల్ల ఆర్థికసంక్షోభం పరిస్థితులనుంచి తాత్కాలిక ఉపశమనం కలుగుతుంది. రుణచెల్లింపులు, వడ్డీ చెల్లింపులు వంటివి వాయిదా వేసుకోవచ్చు. ఇక బీమా బిల్లులు, పింఛన్ చెల్లింపులు వంటివి కూడా వాయిదా వేసుకోక తప్పనిసరి పరిస్థితులు అలుముకుంటాయి. అత్యవసర చెల్లింపులకు మాత్రమే బైడెన్ సర్కారు ఉభయసభలు అనుమతిస్తాయి. వీటన్నింటినీ పక్కనపెడితే ఇపుడు సెనేట్ ఆమోదం సులువుగానే సాధించే అవకాశం ఉన్నా ప్రతినిధుల సభలోనే బిల్లును గట్టెక్కించుకునే మార్గాలను బైడెన్ సర్కారు అన్వేషిస్తోంది. ఆ దిశగా చూస్తే బైడెన్ కేబినెట్ ఏ దిశగా అడుగులు వేస్తుందన్నది సందేహాస్పదంగా ఉంది. రిపబ్లికన్లకు నచ్చచెప్పి ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను వివరిస్తే దేశ విస్తృత ప్రయోజనాలదృష్ట్యా కొంతమేర సహకరించే అవకాశం ఉంది. అలా కాకుండా రాజకీయ ప్రయోజనాలను ఆశించి వచ్చే ఏడాది అధ్యక్ష ఎన్నికలే లక్ష్యంగా చూస్తే రిపబ్లికన్లు ఆమోదించకపోవచ్చన్న అంచనాలు కూడా లేకపోలేదు. ఆ దిశగా చూస్తే అపుడు ఆర్థికశాఖ తన విచక్షణాధికారాలను ప్రయోగించి గండంగట్టెక్కించే అవకాశాలు ఎక్కువ కనిపిస్తున్నాయి. రుణపరిమితి ప్రతిష్టంభనల కారణంగానే బైడెన్ వచ్చేవారం జపాన్‌లోని హిరోషిమాలో జరిగే జి7 నేతల భేటీని కూడా వాయిదా వేసుకున్నారు. మరోసారి ఉన్నతస్థాయి రిపబ్లికన్లు, డెమొక్రాట్ నేతలతో భేటీ అయి ముందు డెట్‌సీలింగ్ పరిమితిని పెంచుకునే కసరత్తుల్లోనే ఇపుడు బైడెన్ తలమునకలై ఉన్నారు. ఇతర అభివృద్ధిచెందిన దేశాలవలే కాకుండా అమెరికా రుణపరిమితులకు నిర్దిష్టమైన మొత్తం వద్ద సీలింగ్ ఉంటుంది. ప్రభుత్వం అంతకుమించి వ్యయం చేసిన పక్షంలో ప్రజాప్రతినిధులు సమయానుకూలంగా పరిమితిని పెంచే అధికారాలుంటాయి. ఇందుకు చట్టసభల్లో ఆమోదం పొందాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకు ముందుగా ద్రవ్యోల్బణం కట్టడిచేయాల్సిన అవసరం ఉంటుంది. ప్రపంచంలోని ఇతర అగ్రరాజ్యాల ఆర్థికవ్యవస్థలు ప్రస్తుతం మెరుగ్గానే ఉన్నాయి. గడచిన ఆరునెలల క్రితం అంచనా వేసిన ప్రపంచ ఆర్థికవృద్ధి రేటుతో పోలిస్తే ఇపుడు మరికొంత మెరుగ్గానే ఉన్నందున ఈ ప్రభావం ప్రపంచదేశాలపై తక్కువగానే చూపిస్తుందన్నది ఆర్థికమంత్రి యెల్లెన్ వాదన. పెట్టుబడులు పెంచేందుకు అవకాశాలు ఎక్కువ సృష్టించాలి. ప్రస్తుత కార్యాచరణతో 600 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాగలవని జి7 దేశాల భేటీతోనే లక్ష్యం పూర్తవుతుందని అమెరికా పెద్దలు యోచిస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇపుడు చట్టసభల్లో రుణపరిమితి పెంపును ఆమోదింప చేసుకోవడమే ఇపుడు బైడెన్ సర్కారు ముందున్న తక్షణ కర్తవ్యం. ప్రత్యేకించి రిపబ్లికన్లు బడ్జెట్‌లో కోతలు సూచించే అవకాశం ఉంది. తక్షణ చెల్లింపుల్లోను కోతను విధించే సిఫారసులు చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఆ దిశగా ఆలోచిస్తే బైడెన్‌కు ఇపుడు ఈ గడ్డ సమస్యనుంచి బయటపడటం తలకుమించిన భారంగానే పరిణమిస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయాలి.



జాన్ కెనడీ

మితంగా మాట్లాడాలి, మంచిగా మాట్లాడాలి. మనిషికి గౌరవం తెచ్చేవి ఇవే.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### సుప్రీం తీర్పు స్ఫూర్తిదాయకం

ఢిల్లీపాలనా వ్యవహారాలపై సుప్రీంకోర్టు బెంచ్ స్ఫూర్తిదాయకమైన తీర్పువెలువరించింది. చాన్నాళ్లుగా ఢిల్లీరాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య నలుగుతున్న వివాదానికి ముగింపు పలికింది. 2015లో కేంద్ర హోమ్‌శాఖ అక్కడి పాలనా వ్యవహారాల్ని కేంద్రమే చూస్తుందంటూ వెలువరించిన ఉత్తర్వుపై అక్కడి రాష్ట్రసర్కారు కోర్టు మెట్లెక్కింది. నేడు ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వానికే పాలనా వ్యవహారాలపై పూర్తి అధికారముందని తీర్పు వెలువడింది. ఇది అక్కడి ఆప్ సర్కారుకి పెద్ద ఊరట. అంతేకాదు ఎన్నికలకు, ప్రజాస్వామ్యానికి విలువనిచ్చే తీర్పు ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు వారి సమ్మతితో ఎన్నికైన ప్రభుత్వానికి అందులో మంత్రులకుఆ ప్రజల తరపున అధికార దండం ఉంటుంది. ఆ దండాన్ని ప్రజల తరపున వారికి సంబంధించిన పాలనా వ్యవహారాల కోసం వినియోగించాల్సి ఉంటుంది. వాటిని అమలుచేయడానికి కార్య నిర్వాహక వ్యవస్థఉంటుంది. మంత్రివర్గం తప్పొప్పులు ఎప్పటికప్పుడు చెక్‌చేయడానికి శాసన వ్యవస్థ, ప్రజాతీర్పు కోసం ఎన్నికల వ్యవస్థ ఉన్నాయి. అమలు చేయాల్సిన కార్యనిర్వాహక వ్యవస్థలకు అలాంటి చెక్‌లు లేవు.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### కాలనీలలో భూమి తగాదాలు

ప్రభుత్వ పేదలకు పెంచిన కాలనీలలో ఇళ్లస్థలాలు పక్క ఇంటి యజమానుల చేతకబ్జాలు అక్రమకట్టడాలు నిర్మాణాలు జరుగుతున్నాయి. న్యాయం కోసం పోలీస్ స్టేషన్, రెవెన్యూశాఖల వద్దకు వెళ్లిన న్యాయం జరగడం లేదు. భూమి కొలతలు, ఇళ్ల నిర్మాణాలు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, అక్రమంగా నిర్మాణాలుజరుగుతున్నాయి. పేదప్రజలు, అమాయకులు, మహిళలు, వికలాంగులు, అక్రమ కట్టడాలు నిర్మాణాల వలన ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ద్వారా న్యాయం చేయాలి. పోలీసు, రెవెన్యూశాఖ ద్వారావిచారణ చేపట్టాలి. విద్యావంతుల చేత కాలనీలా అభివృద్ధి కమిటీలు నిర్వహించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### పాఠశాలలపై నిఘా పెట్టాలి

వేసవి సెలవుల నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక నిఘానుఉంచాలి. చాలామంది ఆకతాయిలు పేకాట ఆడటానికి, మద్యం సేవించడానికి ప్రభుత్వ పాఠశాలలను అడ్డాలుగా మార్చేస్తున్నారు. అంతేకాదు పాఠశాల్లోని విలువైన సామాగ్రిని ధ్వంసం చేస్తున్నారు. ఆకతాయిల ఆగడాలకు చెక్ పెట్టాలి. అందుకు పాఠశాలలపై నిఘా పెంచాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ఇంధన పొదుపు ప్రగతికి మలుపు

సహజ వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేళ దేశ ఆర్థిక ప్రగతికి ప్రధానమూలమైన ఇంధనాన్ని ఆదాచేయాలి. ఇంధనాలుఅమూల్యమైనవి. ఆవనరులను కాపాడుకోవడం మన బాధ్యత. వృథా చేసినందువల్ల అటు డబ్బు దండగ. ఇటు ఇంధనానికి కొరతవచ్చే ప్రమాదంఉంది. ఈ రెండింటిని మించిన మరో జటిల సమస్య పొంచి ఉంది. అదే వాతావరణ కాలుష్యం. ఇంధనాలను అతిగా ఖర్చుపెట్టడం వల్ల మొక్కలు, జంతువులు, ఇతర సహజ వనరులన్నీ దెబ్బతింటాయి. చెట్లు, జంతువులే లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. నదీనదాలు ఎండిపోవడం, ఓజోన్‌పొరకు మరింత చిల్లులు పడటం లాంటి అనర్థాలతో కష్టాల ఊబిలో కూరుకుపోయినట్లవుతుంది మన పని. వాతావరణ కాలుష్యంఅతివృష్టి, అనావృష్టి, భూకంపాలు, ప్రకృతి వైపరీత్యాలన్నింటికీ కారణమవుతుంది. కనుక ఇంధనాన్ని పొదుపు చేయడం మన కనీస కర్తవ్యంగా భావించాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### కోర్టు తీర్పు హర్షణీయం!

ప్రజల ప్రాథమికహక్కులకు విఘాతంకలిగించే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.నెం.1ను రాష్ట్ర హైకోర్టు కొట్టివేయడం హర్షణీయం. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కాలనుకుంటున్న పాలకుల దుష్ట ఆలోచనలకు కోర్టుతీర్పు చెంపపెట్టు అని చెప్పాలి. అయితే ఎప్పుడో జనవరిమాసంలో విచారణ ముగించి తీర్పు రిజర్వు చేసిన న్యాయస్థానం తీర్పు వెలువరించడానికి ఇంతకాలం తీసుకోవడం సామాన్యులకు అర్థంకాని అంశం. మరి ఈమధ్యకాలంలో అదేజి.ఓ.ను అడ్డంపెట్టుకొని పోలీసులు విధించిన వేధింపులకు గురైన వారికి ఎవరు జవాబుదారీ?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మంత్రి తీరు సరికాదు!

విజయనగరం జిల్లాలో జూట్ మిల్లు మూతపడి 1500 మంది కార్మికులు వీధినపడ్డారు. అదేజిల్లాకు చెందిన సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రైవేట్ మిల్లు మూసివేస్తే మేము ఏం చేస్తాం అని చెప్పడం సరికాదు. మంత్రిగారు మూసివేతకు కారణాలు తెలుసుకొని పరిష్కారం ఆలోచించాలి. మిల్లు యాజమాన్యంతో మాట్లాడవలసిన కనీస బాధ్యత పాలకులది. విద్యుత్, నీటి ఛార్జీలు, పలురకాల పన్నులభారంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. ఇక రాజకీయ కక్ష సాధింపుల సంగతి చెప్పనవసరం లేదు. వీధినపడిన కార్మికులు ఎలా బతకాలి? రాష్ట్రం వదిలిపోవాలి? నమ్మి ఓట్లేసి, గెలిపించినందుకు దక్కిన ఫలితంగా భావించాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అటవీ చట్టాలకు తూట్లు పొడవొద్దు!

**సత్వర న్యాయం అనేది అభాగ్యులకు నిరుపేదలకు ఆదివాసీలకు ఎంత దూరాన ఉందో ఈ ఘటన తెలియచేస్తుంది. ఆదివాసీల ఆడబిడ్డ దేశ అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ వారికి కొద్దిపాటి న్యాయం జరగడం కొనమెరుపు. ఆదివాసీల బతుకుతెరువు కోసం తరతరాలుగా సాగుచేస్తున్న పోడుభూములకు అటవీహక్కుపత్రాలు అందించి అడవి నుండి దూరం చేయకుండా అటవీ చట్టాలకు తూట్లుపొడవకుండా కనీస అవసరాలు, మౌలిక వసతులు కల్పించి మూలనివాసులైన ఆదివాసి అడవి బిడ్డలకు చేయూతనివ్వాల్సిన బాధ్యత పాలకవర్గాలదే. కాకులను కొట్టి గద్దలకు వేసే దుర్మార్గాన్ని విడనాడి, సంపన్నులను కొట్టి పేదలకు పంచే ఆదర్శాన్ని స్వీక రించి కోటలుదాటే పాలకుల మాటలు ఆచరణ సాధ్యం కావాలని, ఆదిశగా పాలకుల ప్రయత్నాలు ఉండాలని ఆశిద్దాం.**



తండ సదానందం

న్యాయం నాలుగు పాదాల మీద నడవాలి. అందరికీ సమన్యాయం జరగాలి. సామాన్యునికైనా సంపన్నునికైనా చట్టప్రకారం ఒకేవిధంగా న్యాయం జరగాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో న్యాయ వ్యవస్థకు స్వయం ప్రతిపత్తి ఉంది. చట్టం తన పని తాను చేసుకుపోతుంది అంటారు. కానీ అది డైలాగ్ వరకు మాత్రమే పరిమితం. వాస్తవంలోనికి తొంగి చూస్తే పూర్తి విరుద్ధంగా ఉంటుంది. సామాన్యులైన ఆదివాసీ అడవి బిడ్డలకు అన్యాయం జరిగిందని చెప్పడమే న్యాయం జరిగినట్లు హర్షాతిరేకలు వ్యక్తం చేయడం విచారకరం. అది కూడా అన్యాయం జరిగిన 16 సంవత్సరాలకు దోషులకు శిక్ష లేకుండా బాధితులకు అన్యాయం జరిగిందని న్యాయస్థానం గుర్తించడం, ఎట్టకేలకు తమకు జరిగిన అన్యాయాన్ని గుర్తించినందుకు అడవి బిడ్డలు సంతోషంతో సర్దుకుంటున్నారు. ఎందుకంటే తమపై అత్యాచారం జరిగిందని మాకు న్యాయం చేయండి అని ఆదివాసి మహిళలు పోలీసు స్టేషన్‌ను ఆశ్రయిస్తే కేసు కూడా ఫైల్ చేయలేదు. చట్టప్రకారం నిందితుల్ని అరెస్టు చేసి బాధితులకు న్యాయం జరిగే విధంగా వ్యవహరించాల్సిన అధికారులు అసలు ఘటన జరగలేదని తెలపడం ఆశ్చర్యకరం. ఆ ప్రాంతపు ప్రజాప్రతినిధులు వారి పక్షాన నిలబడి పోరాడితే గాని కేసు విచారణ ప్రారంభం కాలేదు. కేసు సాక్షాధారాలు లభించకుండా తత్సారం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేస్తూ, వారి వెంట నడిచే వారిని బెదిరించి ప్రలోభాలకు గురిచేసి, బాధిత మహిళలను వేధింపులకు గురి చేయడం జరిగింది. అయినను ఆదివాసీ మహిళలు ధైర్యంతో న్యాయం కోసం తిరుగని చోటు ఎక్కని కోర్టు మెట్లు లేవు. న్యాయం కోసం సుదీర్ఘపోరాటం చేయడం, ఆ పోరాటంలో తుదివరకు నిలబడితే విచారణ జరిపిన ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ కోర్టు తుది తీర్పు ఏప్రిల్ 6, 2023న వెల్లడించింది. తీర్పులో నిందితులను నిర్ధారణ చేసేందుకు సరైన ఆధారాలు లేవని నేరానికి నిందితులకు మధ్య ఉన్న సంబంధాన్ని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని దర్యాప్తు నిర్వహించిన ఇద్దరి అధికారులపై చర్య తీసుకోవాలని బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని తీర్పుచెప్పింది. 2007 ఆగస్టు 20వ తేదీ తెల్లవారుజామున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లాలో జిమాదుగుల మండలం వాకపల్లి ఆదివాసి గ్రామంలో నక్సల్స్ వ్యతిరేక పోలీసు దళం కుంబింగ్‌కు వచ్చింది. ఆ గ్రామంలోని పురుషులంతా తమ పొలాలకు పనులకు వెళ్లారు. స్త్రీలు మాత్రమే ఇండ్లల్లో ఉన్నారు. వీరిపై 13 మంది పోలీసులు దాడి చేసి 11 మంది ఆదివాసి మహిళలపై అత్యంత క్రూరంగా అత్యాచారం చేశారు. రక్షించాల్సిన రక్షకభటులే భక్షించారు. కంచే చేను మేసిన చందంగా సభ్యసమాజం తలదించుకునేలా అత్యాచారం జరగడం ఒక ఎత్తుఅయితే, పాలక అధికారవర్గాలు స్పందించకపోవడం మరో ఎత్తు. బాధ్యతాయుతమైన వ్యక్తులు కాపాడి ఆదుకోవాల్సిన వారే నేరానికి పాల్పడితే పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను శిక్షించి అమాయకపు అభంశుభం తెలియని, అబద్ధం ఎరుగని ఆదివాసీ మహిళల పక్షాన నిలబడి న్యాయం చేయాల్సిన పాలకపక్షం వకాల్తా పుచ్చుకొని నేరాన్ని కప్పిపుచ్చడానికి ఎటువంటి ప్రాథమిక దర్యాప్తు చేయకుండా, అత్యాచార ఆరోపణలు అవాస్తమని అసత్యమని తేలికగా కొట్టిపారేశారు. అత్యాచారాలు జరిగిన సందర్భాలలో చట్టబద్ధంగా జరపవలసిన మెడికల్ పరీక్షలకోసం ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాలు డిమాండ్ చేయవలసి వచ్చింది. అత్యాచారం జరిగిన 12 గంటలలోపే బాధితులకు మెడికల్ పరీక్షలు నిర్వహిస్తేనే నేర నిర్ధారణ జరుగుతుందని వైద్యశాస్త్రం వివరిస్తుండగా బాధితులైన మహిళలకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించకుండా కాలయాపన చేసి నేరం రుజువు కాకుండా ఉండేందుకు ఆధారాలు లభించకుండా చేసేందుకు ప్రయత్నించడం సామాన్యులకు న్యాయం అందించాలనే



అంశంపై రాజ్యం చిత్తశుద్ధిని అర్థంచేసుకోవచ్చు. ఈ అడవి బిడ్డల సుదీర్ఘ న్యాయపోరాటం క్రమం ఒకసారి పరిశీలిస్తే 2007 ఆగస్టు 20న తెల్లవారుజామున ఈ దుశ్చర్య జరిగింది. ఆగస్టు 20, 2007 సాయంత్రం 5.30గంటలకు పాడేరు సబ్ కలెక్టర్‌గారికి 11 మంది బాధిత మహిళలు ఫిర్యాదు చేశారు. దీంతో సబ్‌కలెక్టర్ గారి ఆదేశాల మేరకు పాడేరు పోలీసులు పీసీ 372సబ్ సెక్షన్ 4ప్రకారం, సెక్షన్ 3 సబ్‌సెక్షన్ రెండు ప్రకారం ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసునమోదు చేశారు. అదే రోజు రాత్రి 10 గంటలకు అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అటునుండి విశాఖ పట్టణంలోని కింగ్‌జార్జ్ హాస్పిటల్‌కు తరలించి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆగస్టు 22, 2007న 21 మంది గ్రేహౌండ్స్ పోలీసులను విడివిడిగా పిలిపించి విచారణ చేశామని అత్యాచార ఘటన ఏదీ జరగలేదని, అప్పటి ఉన్నతాధికారి ప్రకటించారు. ఆగస్టు 24న బాధిత మహిళలు హైదరాబాద్‌కువెళ్లి స్వతంత్ర న్యాయ నేరపరిశోధన సంస్థతో విచారణ జరిపించాలని హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఆగస్టు 28న హైకోర్టు ఆదేశాలమేరకు చోడవరంలో జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు 11మంది బాధిత మహిళల వాంగ్మూలం రికార్డు చేశారు. ఆగస్టు 29న అత్యాచారం జరిగినట్లు ఆధారాలు లభించలేదని ఫోరెన్సిక్ నివేదిక వెల్లడించింది. ఆగస్టు 30న వాకపల్లి ఘటనపైజాతీయ మానవహక్కుల కమిషన్ జిల్లా ఎస్పీకి, రాష్ట్ర డిజిపికి నోటీసులు జారీ చేసింది. బాధిత మహిళల ఫిర్యాదుపై స్పందించడానికి 15 నెలలు పట్టింది. ఎన్నో పోరాటాల తర్వాత కేసు నమోదు చేశారు. 2007 నుంచి 2012 వరకు హైకోర్టులో విచారణ జరిగింది. అటు తరువాత సుప్రీంకు చేరింది. నిందితులుగా ఉన్న పోలీసులు ఈ కేసునుండి విముక్తి కల్పించాలని 2017లో సుప్రీంలో లీవ్ పిటిషన్ దాఖలుచేశారు. పోలీసుల పిటిషన్‌పై విచారణ స్వీకరించిన సుప్రీంకోర్టు 10ఏళ్లుగా విచారణ గావించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులు చేసుకున్న పిటిషన్ను కోర్టు తోసిపుచ్చింది. అదే విధంగా విశాఖలో ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ కోర్టు ఏర్పాటు చేసి ఆరు నెలల్లో విచారణ చేయాలని ఆదేశించింది. విచారణ చేయడానికి ఆరు నెలలు అని సుప్రీంకోర్టు గడువు విధిస్తే ఏప్రిల్ 6, 2023న ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు తుది తీర్పునిచ్చింది. మొత్తానికి వాకపల్లి న్యాయపోరాటం గిరిపుత్రికల చేదుజ్ఞాపకం. వారి ఆత్మగౌరవ పోరాటం నోరులేని అమాయకం, అమాయకపు అడవి బిడ్డలపై జరిగిన అఘాయిత్యానికి సంబంధించిన ఇన్వెస్టిగేషన్ పేరిట లోపాలు వారి పాలిట శాపాలుగా మారిన తీరుకు ఈకేసు చక్కటిఉదాహరణ. డబ్బులేకున్నా, చదువు రాకున్నా, చట్టాలు రాజ్యాంగం తెలియకున్నా జరిగిన అన్యాయానికి న్యాయం జరిగే వరకూ పిడికెడు మంది ఆదివాసీ మహిళల సుదీర్ఘ పోరాటం సమాజానికి కనువిప్పు కావాలి. నేరం జరగడం అతి దారుణం అయితే దానిని కనుమరుగు చేయడానికి ప్రభుత్వ వ్యవస్థలన్నీ సహకరించడం, నేరాన్ని నమోదు చేయడంలో పలు తప్పిదాలకుతావు ఇవ్వడం, విచారణ అధికారుల వైఫల్యంతో కేసు కొట్టి వేయడం జరిగింది. 38 మంది సాక్షులను విచారించిన కోర్టు నిందితులకు శిక్షలేకుండా బాధితులైన నిరుపేద ఆదివాసి అభాగ్యులకు అన్యాయం జరిగిందని, నష్టపరిహారం చెల్లించాలన్న తీర్పుతో 16 ఏళ్లుగా మానసికంగా కృంగిపోయి, సమాజం చేత అవహేళన అవమానాలకు, ఛీదరింపులకు, బెదిరింపులకు గురైన మహిళలకు కొంతఊరట కలిగించింది వాస్తవమే అయినప్పటికీ పూర్తి న్యాయం జరగలేదనడం నిజం. నేరమే జరగలేదని అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రచారం చేసిన వారికి ఇది సరైన జవాబు. వారి సుదీర్ఘాత్మ గౌరవ న్యాయపోరాటం తర్వాత వారికి అన్యాయం జరిగిందనడమే న్యాయమనే తీర్పు వెలువడటం ఒకవైపు అయితే నేరం నిర్ధారించబడి శిక్షను అనుభవిస్తున్న నేరస్తులకు రేమిషన్ ఇచ్చి విడుదల చేసి పూలమాలలతో స్వాగతించడం ఏ మేరకు న్యాయమో సమంజసమో ఏలికలకే తెలియాలి. దేశంలో కులాల ఆధిపత్య ఆదాయ అసమానతల అంతరాలు మాత్రమే కాకుండా న్యాయాన్ని అందుకోవడంలో విచారణ గావించడంలో కూడా అంతరాలు ఉన్నాయనడానికి చక్కటి ఉదాహరణ. ఆలస్యంగా జరిగిన న్యాయం అన్యాయంతో సమానం అన్నట్టు అది కూడా అన్యాయం జరిగిందని మాత్రమే తేల్చడం ఇంకా అన్యాయమే. సత్వర న్యాయం అనేది అభాగ్యులకు నిరుపేదలకు ఆదివాసీలకు ఎంత దూరాన ఉందో ఈ ఘటన తెలియచేస్తుంది. ఆదివాసీల ఆడబిడ్డ దేశ అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ వారికి కొద్దిపాటి న్యాయం జరగడం కొసమెరుపు. ఆదివాసీల బతుకుతెరువు కోసం తరతరాలుగా సాగుచేస్తున్న పోడుభూములకు అటవీహక్కుపత్రాలు అందించి అడవి నుండి దూరం చేయకుండా అటవీ చట్టాలకు తూట్లుపొడవకుండా కనీస అవసరాలు, మౌలిక వసతులు కల్పించి మూలనివాసులైన ఆదివాసి అడవి బిడ్డలకు చేయూతనివ్వాల్సిన బాధ్యత పాలకవర్గాలదే. కాకులను కొట్టి గద్దలకు వేసే దుర్మార్గాన్ని విడనాడి, సంపన్నులను కొట్టి పేదలకు పంచే ఆదర్శాన్ని స్వీకరించి కోటలుదాటే పాలకుల మాటలు ఆచరణ సాధ్యం కావాలని, ఆదిశగా పాలకుల ప్రయత్నాలు ఉండాలని ఆశిద్దాం. ●

# విద్యార్థులపై సిలబస్ భారం తగ్గించాలి

టి.సాంబశివరావు

మన విద్యాలయాల్లో నానాటికీ ప్రాథమిక స్థాయి నుండే పసిపిల్లలపై సిలబస్ భారం పెరిగిపోతుంది. అసలే మాతృభాష కాని ఇంగ్లీష్, హిందీ భాషలకు తోడు పెరిగిపోతున్న పాఠ్యాంశాలను అర్థం చేసుకోలేక బాలలు ఒత్తిడికి గురవుతున్నారు. ఉపాధ్యాయులిచ్చే హోంవర్క్‌లను విద్యావంతులైన పెద్దలు సైతం పిల్లలకు అర్థం అయ్యేటట్లు చెప్పలేని విధంగా ఉంటున్నాయి. తల్లిదండ్రులు విద్యావంతులు కాకపోతే మరికొంత ఇబ్బంది. కొత్త కొత్త పాఠ్యాంశాలను చొప్పించే ముందు విద్యాశాఖ అధికారులు వారి మేధాస్థాయితో కాక పిల్లల స్థాయి గురించి ఆలోచించాలి. ఆడుతూపాడుతూ చదవాల్సిన పసిహృదయాలని ఒత్తిడికి గురి చేస్తే ఎలా? అసలే క్రీడామైదానాలు లేక, తోటివారితో కలిసి సాయంకాలపు వేళల్లో ఆడుకునే అవకాశం, సమయం, లభించక పులిమీద పుట్రలా స్మార్ట్‌ఫోన్ల వల్లను, చిన్నతనం నుండే వారు ఊబకాయులుగా, యాంత్రికంగా తయారవుతున్నారు. ఈ పాఠ్యాంశాలు ప్రాథమిక విద్యాస్థాయి నుండే మనదేశంలో అధికంగా ఉన్నాయి. ఉదాహరణకు నాలుగో తరగతిలో కంప్యూటర్ విజ్ఞానం గురించి టూకీగా వివరిస్తే సరిపోతుందిగాని, ఇప్పుడు పాఠ్యాంశంలో ఉన్నంత విస్తృతంగా అవసరం లేదు. కన్నుపోయేటంత కాటుక అవసరం




లేదు అంటారు పెద్దలు. నేటి ఐటి కంపెనీల అధిపతులు, సీఇవోలు, డా.అబ్దుల్‌కలాం వంటి మేధావులైనా ప్రాథమిక, మాధ్యమికస్థాయి తరువాతే తమ అభిరుచి, సామర్థ్యం మేర శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం మెరుగుపరుచుకున్నారు. ఇక సామాజిక భౌగోళిక, గణితం వంటి శాస్త్రాల్లో కూడా ఎన్నో క్లిష్టమైన పాఠ్యాంశాలు ఉంటున్నాయి. అటువంటి క్లిష్టమైన హోంవర్క్‌లను చేయలేక, చేయకపోతే టీచర్లు ఏమంటారోననీ, చదువుల్లో వెనుకబడితే పెద్దలు మందలిస్తారనో నేటి బాలలు, యువత ఒత్తిడితో ఆత్మహత్యలకు, గుండెపోటుకి గురైపోతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ విషయంలో తల్లిదండ్రులే తమ పిల్లలకి ధైర్యం చెప్పి ఓదార్చాలి. అందరూ ఏక సంతగ్రాహులుగా, సూక్ష్మగ్రాహులుగా ఉండరు. కొందరికి క్రీడల్లో, కళలపై మక్కువ ఉండవచ్చు. అటువైపు ప్రోత్సహించవచ్చు. తెలివైన విద్యార్థులతో పోలుస్తూ ర్యాంకులు అంటూ తమ బిడ్డలను ఒత్తిడికి, అనారోగ్యాలకు గురిచేయడం మంచిది కాదు. ఇక ప్రభుత్వం కూడా అన్ని విద్యాలయాల్లో సాయంత్రపువేళల్లో ఆటలాడుకునే అవకాశం కల్పిస్తూ ప్రాథమిక స్థాయి నుండే అవసరం లేని అర్థంకాని పాఠ్యాంశాలను వచ్చే విద్యాసంవత్సరం నుండైనా తొలగించే ఏర్పాటు చేయాలి. పిల్లలపై సిలబస్ భారం తగ్గేలా చర్యలు తీసుకోవాలి. ●

# భూతాపం భవిష్యత్తు తరాలకు శాపం!

డా. బి.మధుసూదన్ రెడ్డి

అసాధారణ అతి ఉష్ణోగ్రతలు, దీర్ఘకాలం కొనసాగుతున్న వడగాలులు, తీవ్రమైన వాతావరణ మార్పులతో ప్రపంచ మానవాళి, ప్రాణికోటి నిప్పుల కొలిమిలో నివసించాల్సిన అగత్యం ఏర్పడుతున్నదని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ ప్రతికూల మార్పులతో ప్రతి వేసవిలో దేశాల గరిష్ట ఉష్ణోగ్రతలు అస్థిరంగా, అవాంఛనీయంగా, అనారోగ్యకరంగా మారుతూనే ఉన్నాయి. భూతాపాన్ని అంచనా వేయడం హరితగృహ ప్రభావాన్ని తగ్గించడం లాంటి లక్ష్యాలను అధ్యయనం చేయడం, పరిష్కారాలు ఇవ్వడానికి పలు దేశాల మహానగరాల్లో 'చీఫ్ హీట్ ఆఫీసర్' ఉద్యోగులను నియమించాల్సిన అగత్యం ఏర్పడింది. కార్చిచ్చులు, హరికేన్లు, వరదలు లాంటి విపత్తులతో అధిక ఆస్తి, ప్రాణనష్టాలు నమోదు అవుతున్నప్పటికీ నేడు వాతావరణ ఉష్ణోగ్రతలు పెరగడం, వడగాడ్పులు వీచడంతో సకల ప్రాణికోటి ఉనికి ప్రమాదంలో పడనుందని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 2030నుంచి 2050 మధ్య కాలంలో ప్రతికూల వాతావరణ మార్పులతో పోషకాహారలోపం, మలేరియా, డయేరియా, ఉష్ణోగ్రత ఒత్తిడుల కారణంగా అదనంగా 2.5 లక్షల మరణాలు నమోదు కావచ్చనే భయానక వార్తలను వెల్లడిస్తున్నారు. ఐరాస ఇంటర్ గవర్నమెంటల్ పానెల్ ఆన్ క్లైమెట్ చేంజ్ నివేదిక ప్రకారం ఇండియా, యూయస్, స్పెయిన్ లాంటి దేశాల్లో రికార్డుస్థాయిలో పాదరస మట్టాలు పైపైకి పొంగడం జరుగుతూనే ఉన్నది. వేసవికాలంలో స్పెయిన్‌లో గరిష్ట ఉష్ణోగ్రతలు 47.2 డిగ్రీ సెంటిగ్రేడ్, ఇండియాలో 45.8 డిగ్రీలు చేరడం, అమెరికాలో 40 డిగ్రీలు తరుచుగా దాటడం సర్వసాధారణమైంది. ఉష్ణోగ్రతలతోపాటు వడగాల్పులు తోడై ప్రజాజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఆసియా ఖండంలో వడగాడ్పులు, నీటి తేమ సమస్యలతో రాజస్థాన్, గుజరాత్, యూపీ, ఢిల్లీ రాష్ట్రాల్లో పాదరస మట్టాలు పరుగులు తీయడం, వడగాలులు వీచడం చూస్తూనే ఉన్నాం. గత 122 ఏళ్లల్లో ఎన్నడూ చూడని వడగాడ్పులను మార్చి-2022లో చూశాం. గత 72 ఏళ్లలో అత్యధికంగా 09 ఏప్రిల్ 2022న ఢిల్లీలో 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. ఏప్రిల్ 1941లో ఢిల్లీలో 45.6 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత రికార్డుగా ఇప్పటికీ రికార్డులో ఉంది. రాజస్థాన్‌లో గరిష్టంగా 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని గమనించాలి. అమెరికాలో వడగాలులతో యేడాది సగటున 702 మంది మరణించగా 2004-18మధ్యకాలంలో మాత్రమే 10,527 మంది వేడిగాలులకు ప్రాణాలు అర్పించారని గణాంకాలు తెలుపుతున్నాయి. 1880 నుంచి ప్రతి దశాబ్దకాలంలో భూ ఉష్ణోగ్రతలు 0.08 డిగ్రీలు పెరుగుతుండగా గత నాలుగు దశాబ్దాల్లో సగటున



0.18 డిగ్రీలు పెరగడం ప్రమాదకర భవిష్యత్తును సూచిస్తున్నది. ప్రతి యేటా మార్చి నుంచి జూన్ వరకు ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు మానవాళిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అతిశీతల చలికాలం, అత్యధిక వేసవి ఉష్ణోగ్రతలు, కరవులు, కార్చిచ్చులు, తుఫాన్లు, వరదలు లాంటి విపత్తులు అసాధారణ వాతావరణ ప్రతికూల మార్పుల వల్ల జరుగుతున్నాయని నిర్ధారణ అయింది. భూతాపంతో ఆర్కిటిక్, అంటార్కిటిక్ ధృవాల్లో మంచుకరగడంతో సముద్రమట్టాలు క్రమంగా పెరుగుతూ తీరప్రాంతాలను సముద్ర నీరు ముంచనుందని ఐపి సిసి నివేదిక వివరిస్తున్నది. 1990-2019 కాలంలో మానవ ప్రేరేపిత గ్రీన్‌హౌజ్ వాయువుల కారణంగా ఉష్ణోగ్రతలు 45శాతం పెరుగుతున్నాయని, వీటిలో కార్బన్ డై ఆక్సైడ్ మూలంగానే 36శాతం హరితగృహ ప్రభావం పెరిగిందని తెలుస్తున్నది. హరిత గృహవాయువులు పెరగడంతో ఉష్ణోగ్రతలు అధికంకావడమే కాకుండా వాతావరణం, నేల సముద్రజలాలు ప్రతికూల మార్పులను పొందుతున్నాయని గమనించాలి. 2030 నాటికి భూతాపంతో క్రమంగా మొక్కజొన్న లాంటి ధాన్యదిగుబడులు 24 శాతం వరకు తగ్గవచ్చనే కఠిన వాస్తవాన్ని వెల్లడిస్తున్నారు. ఆఫ్రికాలోని సోమాలియా, ఇథియోపియా లాంటి దేశాల్లో అత్యంత పొడిగాలుల అసాధారణ వాతావరణం నెలకొం టున్నట్లు తేలింది. ఐపిసిసి హెచ్చరిక ప్రకారం శిలాజఇంధనాల విచక్షణారహిత వినియోగం, మానవ ప్రమేయ పర్యావరణకాలుష్యాలతో వాతావరణ ప్రతికూల మార్పులతో తీవ్ర వడగాలులు వీచడం జరుగుతోంది. స్విట్జర్లాండ్‌లోని పిజోల్ మంచు కొండలు హరిత గృహ వాయువులతో 2006 నుంచి నేటివరకు 80శాతం వరకు కరిగాయని రానున్న దశాబ్దాల్లో 90శాతం వరకు కరిగిపోవడంతో 2100 వరకు సముద్ర మట్టం రెండుమీటర్లు పెరిగి 63కోట్ల జనులు తమ నేలను కోల్పోయే ప్రమాదం ఏర్పడనుంది. ప్రపంచ దేశాలు గ్రీన్‌హౌజ్ వాయువులను నియంత్రించకపోతే ప్రపంచ మానవమనుగడ ప్రశ్నార్థకం కానుం దని ఐపిసిసి హెచ్చరిస్తున్నది. భూతాపం ఇలాగే పెరిగితేరానున్న దశాబ్దాల్లో మానవ ఆవాసాలు, గ్రామాలు, వ్యవసాయ క్షేత్రాలు, నగరాలు, సముద్రజలాలతో నిండనున్నాయని నైజీరియా లాంటి కొన్నిదేశాలు తమ తీరప్రాంత రాజధానులను కోల్పోనున్నాయని తెలుస్తున్నది. ప్రపంచ కార్బన్‌ఉద్గారాల్లో 30శాతం చైనా బొగ్గు ఆధార పవర్ కేంద్రాల నుండి వెలువడుతున్నాయి. 2060 నాటికి జీరోకార్బన్ ఉద్గారాల దేశంగా చైనా 2070 నాటికి ఇండియాలను మార్చుటకు చర్యలు చేపడుతున్నారు. పారిస్ అగ్రిమెంట్ సిఫార్సు ప్రకారం 2050 నాటికి కార్బన్ ఉద్గారాలను తగ్గించాలని, లేని యెడల ప్రస్తుత కార్బన్ ఉద్గార రేటు ఇలాగే కొనసాగితే 2100 వరకు ఉష్ణోగ్రతలు 3-4డిగ్రీలు పెరుగుతాయని సూచిస్తున్నారు. నగరాల్లో విస్తారమైన రోడ్లు, అధిక జనాభా, వాహనాల గుంపులు, సిమెంట్ కాంక్రీట్ భవనాలు, స్టీల్‌వాడకాల వల్ల వాతావరణ ఉష్ణోగ్రతలు ప్రభావితం అవుతున్నాయి. హరితక్షేత్రాల పెంపు, అడవుల సంరక్షణ, అడవుల నరికివేతను కట్టడిచేయడం, నగరాలను నందనవనాలుగా మార్చడం, గ్రీన్‌స్పేస్‌లను నిర్మించడం, నిర్మాణరంగంలో సానుకూల మార్పు లు చేపట్టడం, కాంక్రీట్ వాడకాన్ని తగ్గించడం, కిటికీల వైశాల్యాలు పెంచడం, కృత్రిమ మేధో ఆధారిత హీటింగ్ మేయింటెనెన్స్ లతో కనిష్ట శక్తిని వినియోగించడం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని కట్టడి చేయడం, నీటి వినియోగాన్ని నియంత్రించడం, ఫ్లైఓవర్ల నిర్మా ణాలను నియంత్రించడం, నెట్-జీరో ఎనర్జీ కాలనీలను నిర్మించడం, లాంటి పలు జాగ్రత్తలు తీసుకోవాలి. ●

# ఆరున్నర దశాబ్దాలుగా ఆకలి తీర్చే అన్నపూర్ణ నిలయం అతావుల్లా బాబా దర్బార్

**ఎ కొండూరు, మే 14, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్‌లో గత ఆరున్నర దశాబ్దాలుగా అన్నార్తులకు బాదాతప్త హృదయులకు ఆకలి తీర్చే అన్నపూర్ణ నిలయంగా అలుపెరుగని అన్నదాత, మహామానవతావాది, ప్రేమ స్వరూపుడు, సమర్ధ సద్గురువు నఖీబుల్ ఔలియా సూఫీ హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా తను, తన ధర్మప్తిన మొహమ్మద్ ఖమ్రున్నిబేగం (అమ్మాజాన్) దంపతల అమృత హస్తాలతో విజయనగరం హజరత్ బాబా ఖాదర్ అవులియా వారి ఆజ్ఞానుసారం అంకురార్పణ చేసిన అన్నదాన మహాయజ్ఞం వీరిరువురు పరమపదించే నాటికి 65 సంవత్సరాలు పూర్తి చేసుకొని నిరాటంకంగా నిత్యాన్నదానం నిరతాన్నదానంగా దిగ్విజయంగా నేటికి విరాజిల్లుతుంది. బాబా వారు అమ్మవారు పరమపదించిన తరాత్వ ఆ ఆద్యాత్మిక వారసత్వాన్ని ప్రస్తుతం రెండో పీఠాధిపతిగా పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా వారి ఆశీస్సులతో అలానే కొనసాగిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కుటుంబ సభ్యులను సమిధలుగా చేసి స్వయంగా తయారు చేసి స్వయంగా వడ్డన కార్యక్రమం నిర్వహించే విదంగా అప్పట్లో ప్రవేశపెట్టిన వంట మనుష్యులు లేకుండా ఇప్పటికి కుటుంబ సభ్యులు వంటా వార్పు చేసే విధానం బాబా వారికి ఈ అన్నదాన మహాయజ్ఞం మీద ఉన్న భక్తి శ్రద్ధ, గురువు హజరత్ ఖాదర్ వలీ బాబా (విజయనగరం) నిదర్శనం. భారతదేశం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కులమత వర్గ, విచక్షణ లేకుండా వచ్చిన భక్తులకు నిర్దేశిత కాలమనేది ఏదిలేదు. ఏ సమయంలో ఎంతమంది భక్తులు వచ్చిన వెంటనే ఆహార పదార్థాలు సమకూర్చే అన్నపూర్ణ నిలయంగా అతావుల్లా దర్బార్, గత ఆరున్నర దశాబ్దాల్లో ఏ సమయంలో వచ్చిన భక్తులు భోజనం చేయకుండా వెళ్లిన దాఖలాలు లేవు. అతిధి దేవోభవ అనే నానుడి తూచా తప్పకుండా ఆచరిస్తూ అందరికి ఆదర్శవంతమైన అలుపెరుగని అన్నదాత అతావుల్లా బాబా అన్నపూర్ణ నిలయం గురువు ఆజ్ఞ శిరోధార్యం, ఈ అవని (భూమి)పై ఆకలిని సమూలంగా తుడిచిపెట్టాలన్న అతావుల్లా బాబా ఆశయాన్ని (మిషన్)ను మనమందరం ఆదర్శంగా తీసుకొని భారతదేశానికి అన్నపూర్ణ నిలయంగా ఉన్నపేరును ఈ అతావుల్లా బాబా మిషన్ ద్వారా సార్ధకం చేద్దాం అని రెండో పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షా తాజ్ ఖాదరీ ఈ సందర్భంగా ఆదివారం మీడియా సమావేశంలో పేర్కొన్నారు.



అతావుల్లా బాబా నఖీబుల్ ఔలియా, ఖాజా మొహియుద్దీన్ (పీఠాధిపతి)

# కనుల పండువగా హనుమత్ జయంతి వేడుకలు

**గుంటూరు కల్చరల్, మే 14, ప్రభాతవార్త :** స్థానిక సంపత్‌నగర్ శ్రీరామానామక్షేత్రంలో శ్రీ రామనామ సంకీర్తన సంఘం ట్రస్టీస్ రాగం వెంకట లీలానందరి, మస్తాన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం హనుమాన్ చాలీసా, విశేష సుగంధద్రవ్యాలతో, పంచామృతాలతో శ్రీ ఆంజనేయ స్వామికి అభిషేకార్చనలు జరిగాయి. అనంతరం ఆంజనేయ స్వామికి నాగవల్లీ దళార్చన, వివిధ రకాల పండ్లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు విశేష హారతి అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది. పలువురు ప్రముఖులు హనుమత్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు.



విజయవాడ వార్త



# ఆగష్టులో యానాదుల మహాగర్జన

**విజయవాడ, మే 14, ప్రభాత'వార్త' :**

విజయవాడ వేదికగా ఆగష్టులో లక్ష మందితో యానాదుల మహాగర్జన నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ యానాదుల పొలిటికల్ ఫోరం తీర్మానం చేసింది. కెఎల్‌రావు భవన్‌లో ఆదివారం నిర్వహించిన





యానాదుల పొలిటికల్ ఫోరం సమావేశంలో నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ కెసి పెంచలయ్య మాట్లాడుతూ యానాదులకు ఎస్టీ కమీషన్ చైర్మన్ పదవి, యానాదులకు ప్రత్యేక కార్పోరేషన్, ఎమ్మెల్యే సీటు, ఎమ్మెల్సీ పదవులు ఇవ్వాలని వైఎస్సార్ పెళ్ళి కానుక నిబంధనలను సడలించాలని నామినేటెడ్ పోస్టుల్లో యానాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని తమ కోరికలను యానాదుల గర్జనలో రాజకీయ ప్రకటన విడుదల చేస్తున్నామన్నారు. నూతన కార్యవర్గ ఎన్నికలో రాష్ట్ర కన్వీనర్లుగా కెసి పెంచలయ్య, యందేటి వెంకట సుబ్బయ్య, బిఎల్ శేఖర్, రాచగిరి మధు, బాపటల నాగేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైది. కార్యక్రమంలో మేకల శ్రీనివాస చక్రవర్తి, యాకసిరి వెంకటేశ్వర్లు, చేవూరు సుబ్బారావు తదితర రాష్ట్ర, జిల్లా, నగర యానాది నాయకులు పాల్గొన్నారు.

# టాటా జీవిత భీమా సంస్థ నూతన పెన్షన్ ప్లాన్ విడుదల

**విజయవాడ, మే 14, ప్రభాత'వార్త' :** సుప్రసిద్ద జీవిత భీమా కంపెనీల్లో ఒకటైన టాటా ఏఐఏలైఫ్ ఇన్సూరెన్స్ తమ ప్రతిష్టాత్మక యాన్యుటి (గ్యారెంటీడ్ ఇన్‌కమ్ ఫర్ లైఫ్) ప్లాన్ కోసం అత్యంత శక్తివంతమైన వెర్షన్ టాటా ఏఐఏ లైఫ్ ఫార్ట్యూన్ గ్యారెంటీ పెన్షన్‌ను విడుదల చేసింది. అత్యధిక యాన్యుటీ రేట్లు, మరణ ప్రయోజనాలు వంటివి ఉండటంతో వినియోగదారులు తమ గోల్డెన్ ఇయర్స్‌లో ఆర్థికంగా స్వేచ్ఛను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పొందగలరని కృష్ణాజిల్లాలో టాటా సంస్థ సీఈవో ఒక ప్రకటన విడుదల చేశారు.

# మాతృదినోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్, మే 14, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా గుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ కన్వీనర్ రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృదినోత్సవ వేడుకలు విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో సారస్వత కళానిధి, విశ్రాంత ప్రధానాచార్యులు ఆచార్య వెలువోలు నాగరాజ్యలక్ష్మి సభాధ్యత వహించారు. ముఖ్యఅతిధిగా గుంటూరు మెడికల్ కళాశాల విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రాజరాజేశ్వరీ, ఆత్మీయ అతిధులుగా తెలుగు రీడర్ తోటకూర వెంకట నారాయణ, రీడర్ డాక్టర్ సుంకర గోపాల్ పాల్గొన్నారు. సభా నంతరం కుమారి మారాజు తన్వి లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థిని కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. సంస్థవారు గుళ్ళపల్లి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో అతిధులను ఘనంగా సత్కరించారు. తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య జ్యోతి ప్రకాశనం, శశిర లింగాష్టకంతో ప్రారంభమైయ్యాయి.

# భక్తి శ్రద్ధలతో హనుమత్ జయంతి పూజలు

**గుంటూరు కల్చరల్, మే 14, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై ఆదివారం సాయంత్రం శ్రీ హనుమత్ జయంతి ని పురస్కరించుకొని బ్రహ్మశ్రీ నోరి నారాయణమూర్తి ఆధ్వర్యంలో విశేషపూజలు నిర్వహించారు. ఆలయ పాలకమండలి సహాయ కార్యదర్శి వూటుకూరి నాగేశ్వరరావు దంపతులు పూజలో పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామిని సేవించు కున్నారు. పూజా నంతరం విశేష హారతి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమాలు ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య తదితరుల నిర్వహణలో జరిగాయి.



# అమ్మకాదంటే రేపటి ప్రపంచమే ఉండదు

**గుంటూరు కల్చరల్, మే 14, ప్రభాతవార్త :** ఈ సృష్టి చక్రాన్ని గిరగిరతిప్పే శక్తి అమ్మదేనని ఆమె కాదంటే రేపటి ప్రపంచమే ఉండదని, తన ప్రాణాన్ని పణ్ణంగా పెట్టి మరో ప్రాణికి జన్మనిచ్చి సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న అమ్మరుణం తీర్చుకోలేనిదని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మాతృదినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా





మేధావులు, రచయితలు, వివిధ రంగాల ప్రముఖులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో రచయిత్రి ఎవికె సుజాత మాట్లాడుతూ అమ్మని ఆదరంగా చూసుకోవాల్సిన బాధ్యత కడుపున పుట్టిన బిడ్డలకి ఎంతుందో సమాజానికి అంత ఉందన్నారు. విశ్రాంత అధ్యాపకురాలు జయశ్రీ మాట్లాడుతూ అమ్మభాషకు అందని భావమని, ఎన్ని జన్మలైనా తీర్చుకోలేని రుణమని, కనిపించే దైవమన్నారు. పిల్లలు ఎంత ఎదిగినా తల్లిమనస్సు మాత్రం ఆకాశమంత ఎత్తుకి ఉప్పొంగుతుందన్నారు. ఈ సందర్భంగా అమ్మలు గానే కాక కవయిత్రులుగా, గాయనీమణులుగా రాణిస్తున్న ఎస్. ఖాశింబీ, షేక్ బషీరున్నీసా బేగం, తాటికోల పద్మావతి, కె. దయామణిలను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పింగళి భాగ్యలక్ష్మి, చందు హనుమాయమ్మ తదితరులు ప్రసంగించారు.

# కొమ్మాలపాటి ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థికి సన్మానం

**గుంటూరు విద్య, మే 14, ప్రభాతవార్త :**

ప్రముఖ వ్యాపారవేత్త, 2023-24 సంవత్సరం రోటరీ క్లబ్ ఎలక్ట్ ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు(కెఎస్సార్) ఆధ్వర్యంలో తన ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వర్కర్ ఎండి రహమాన్ కుమార్తె సానియా తెలంగాణా రాష్ట్రం కరీంనగర్‌లోని మైనార్టీ కళాశాలలో ఇంటర్ బైపిసిలో స్టేట్ ర్యాంక్ సాధించిన సందర్భంగా ఆదివారం స్థానికంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థిని





అభినందించారు. అనంతరం రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ కెఎస్సార్ ఆధ్వర్యంలో మైనార్టీ కుటుంబానికి చెందని సానియా ను సన్మానించి ప్రోత్సాహాన్ని ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. కెఎస్సార్ మాట్లాడుతూ సానియా మా కుటుంబంలో అమ్మాయిగా భావించి నేను ఉన్నత చదువులకు కూడా తోడ్పాటు అందిస్తానని చెప్పడం జరిగింది. సానియా తండ్రి నా దగ్గర పనిచేస్తూ అమ్మాయి గురించి చెప్పగానే తనవంతు సహాయం అందిస్తున్నానని చెప్పారన్నారు. ఎన్నో అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, పేద విద్యార్థులు ఉన్నత విద్యకోసం ఫీజులు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నవాళ్ళకి ఎంతోమందికి సేవ చేస్తున్నానని ఈ సేవ నా అదృష్టంగా భావిస్తున్నానని కొమ్మాలపాటి శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు తరుపున సభ్యులు పాల్గొని శ్రీనివాసరావుకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మద్దినేని సుధాకర్, రోటరీ క్లబ్ మెంబర్స్ సరిపూడి అనిల్, రాజశేఖర్, స్రవంతి, జ్యోతిర్మయి వంశీ, వీరయ్య, డాక్టర్ రాకేష్, షాజహాన్, సురేష్, ప్రభాకర్, డాక్టర్ వీరశేఖర్, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగార్లపాడు మంచినీటి చెరువు పరిశీలన

**రొంపిచర్ల, మే 14 ప్రభాతవార్త :** మండలంలోని నల్లగార్లపాడు గ్రామంలో ఉన్న మంచినీటి చెరువును ఆదివారం కౌలు రైతు సంఘం నాయకులు పరిశీలించారు. జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు మాట్లాడుతూ మూడు గ్రామాలకు మంచినీటిని సరఫరా చేసే చెరువును చేపల చెరువుగా మార్చారన్నారు. నల్లగార్లపాడుతో పాటు మాచవరం, పరగటిచర్ల గ్రామాలకు మంచినీరు సరఫరా అవుతుందన్నారు. చెరువులో చేపలు పట్టుకునేందుకు ఉన్న నీటిని బయటకు పంపుతున్నారని, దీని వలన మూడు గ్రామాలకు మంచినీటి సమస్య తలెత్తుతుందని అధికారులు సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజధానిలో పేదలకు సీఎం చేతుల మీదుగా ఇళ్ల పట్టాల పంపిణీ

**తుళ్లూరు, మే14, ప్రభాతవార్తః** ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలోని పేదలకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నట్టు ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ ఓ ప్రకటన చేశారు. రెండు జిల్లాల్లోని అర్హులైన వారికి నిడమర్రు, కృష్ణాయపాలెం, నవులూరు, ఐనవోలు, మందడం, కురగల్లు, యర్రబాలెం, పిచ్చుకలపాలెం, బోరుపాలెం, నెక్కళ్లు, అనంతవరం ప్రాంతాలలో 1402.58 ఎకరాల్లో 25 లే అవుట్లను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు.

# ఐనవోలు లేఅవుట్ పనుల పరిశీలన

**తుళ్లూరు, మే14, ప్రభాతవార్తః** తుళ్లూరు మండల పరిధిలోని ఐనవోలు గ్రామంలో జరుగుతున్న జగనన్న కాలనీ లే అవుట్ పనులను తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అదనపు సమన్వయకర్త కత్తెరు సురేష్ కుమార్ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఎంత మంది లబ్ధిదారులకు సదరు లే అవుట్‌లో పనులు జరగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. మౌళిక సదుపాయాల కల్పనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

## అప్పుల ఊబిలో
# అన్నదాత

**యడ్లపాడు, మే 14, ప్రభాతవార్త :** ఎంతో శ్రమకోర్చి వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించే రైతు పరిస్థితి నేడు అగమ్య గోచరంగా మారింది. సక్రమమైన కాలువల నిర్వహణ సామర్థ్యం కొరవడిన కారణంగానూ, మార్కెట్ మీదనూ, వ్యవసాయక మందులు, ఎరువులపై సరిఅయిన నియంత్రణ లేక పోవటం రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. గత పది సంవత్సరాల నుండి ఈ ప్రాంతములో వ్యవసాయం కొనసాగించటం దుర్లభంగా మారిందని రైతాంగం గగ్గోలు పెడుతున్నారు. గిట్టుబాటు లేక ప్రత్తి, మిర్చి, రైతులు ఎదుర్కొంటున్న దీనావస్థనే మాగాణీ రైతులుకూడా అనుభవిస్తున్నారు. గింజ నాటిన నుండి, నారుపోసింది మొదలు పంట చేతి కందేవరకు దాదాపు అందరూ అప్పులపై అధారపడాల్సిన స్థితి గ్రామాలలో నెలకొనివున్నది. అయినా గత రెండే సంవత్సరాల నుండి అదికూడా సాగులేకపోవటం వల్ల తిండికి, పశుగ్రాసానికి ఇబ్బందులు పడుతున్నామని, ప్రయివేటు వడ్డీ వ్యాపారుల చేతిలో చిక్కుతున్న రైతులే అధికంగా వుంటున్నారు. ఇటు వంటి పరిస్థితులలో అసలు రైతు కంటే కౌలు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. తొలకరి ప్రారంభమవుతున్నా నేటికి గ్రామాలల్లో భూముల సంభంధించిన కౌలు నిర్ణయాలు జరగలేదంటేనే అర్ధమవుతు ంది వారి పరిస్థితి ఏలా ఉన్నదో.

**సాగుకు సన్నద్ధంకాని కౌలు రైతులు**
**నేటికి భూముల కౌలు ఖరారు కానివైనం**

**కౌలు రైతులకు అందని ఫలితాలు :** ప్రభుత్వం కౌలు రైతులకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డుల ప్రక్రియ ఏర్పాటు చేసింది. అయినా వాటిని పోందిన రైతులకు ఎటువంటి ప్రయోజనం లేకంపోవటం శోచనీయం.

**బ్యాంకులు ఉన్నా ఫలితం శూన్యం :** మండలంలో మొత్తం 4 బ్యాంకులు, 3 సహకార పరపతి సంఘాలు వున్నా వాటిల్లో వీరికి అంతంత మాత్రంగానే రుణాల మంజూరు ప్రక్రియ జరుగుతుందని, అది వారు సకాలంలో అందజేయకుండా వారి ఇష్టాను సారంగా వ్యవహరించటంలో అక్కడా ఇబ్బందులు తప్పకపోవటం పరిపాటిగా మారింది.



**నూలు మిలు ్లలు వున్నా నిరుపయోగం :** ఈ ప్రాంతములో అధికంగా ప్రత్తి పండిస్తున్న రైతులకు చేదోడు వాదోడుగా వుంటాయనుకున్న నూలుమిల్లు కూడా వారికి ఎటువంటి పరిస్తితులలో ఉపయోగపడటం లేదని, మండలంలోనే సుమారు 12 పరిశ్రమలు ఉన్నా ఈ ప్రాంత రైతాంగం నుండి ప్రత్తి కొనుగోలు చేయకపోవటం వల్ల రైతులు ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**పెట్టుబడులు అధిక మవుతున్నాయి రైతు సాంబయ్య :** స్వంత భూములు వున్నా వాటిని సాగుచేయాలంటే అధిక పెట్టుబడులు అవుతున్నాయి. పంటలకు తగిన ధరలు లేవు, దీని బదులు పంటలు పండించే కంటే కూలికి పోయి జీవనం సాగించం వుపయోగంగా వున్నది, పీకలలోతు అప్పులలో కూరుకు పోయి ఉన్నాం, ఏమిచేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొని ఉన్నదని వాపోయాడు.

**నేటికి ఇంకా కౌలు నిర్ణయించుకోలేదు కౌలు రైతు వీరారెడ్డి :** తోలకరి ప్రారంభ మవుతున్నా కౌలుకు భూములు తీసుకోలేదని, గత సంవత్సరం పూర్తిగా అప్పుల బారిన పడ్డా ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించి ఏమి అదు కోలేదని అన్నారు.

# భగ్గుమంటున్న మామిడి ధరలు

**కొల్లిపర, ప్రభాతవార్త:**

వేసవికాలం వచ్చిందంటే చాలు..ప్రతిఒక్కరూ మామిడికాయ రుచులు చూడాల్సిందే...పెరుగన్నం..అందులో రసం మామిడికాయతో కలిపి భోజనం చేస్తే వారేవా..ఆ రుచి ఎంత మజాకా ఉంటుందంటే చెప్పనలవి కానంత అని చెప్పాల్సిందే...ఈ సంవత్సరం మే నెలలో మార్కెట్‌లోకి రసాలు, జలాలు, బంగినపల్లి వంటి మామిడి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. అయితే మామిడికాయలు ధరలు మాత్రం సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయింది..రసాలు ధరలు డజను కాయలు రూ.400, బంగినపల్లి మంచి క్యాలిటీ అయితే రూ.600 పలుకుతుంటే కొనుగోలుదారులు ఒక్కసారే నోరెళ్ళబెడుతున్నారు. డజను కాదులే కానీ రెండు కాయలు చాలులే ఎంత కిస్తావమ్మా చెప్పూ..అంటూ మామిడి ప్రియులు బేరాలు అడుగుతుంటే...రాదయ్యా బాబూ..మూడు కాయలు రూ.150 అయితే ఇస్తా..లేకపోతే లేదు..అంటూ అమ్మకందారులకు సమాధాన మిస్తున్నారు. కొనబోతే కొరివి..అమ్మబోతే అడవి మాదిరిగా తయారైంది. నున్న, నూజివీడు, ఉలవపాడు వంటి ప్రాంతాలలో మామిడిపంటను రైతులు పండిస్తారు. రైతులు వద్ద వ్యాపారస్తులు తోటలు కొనుగోలు చేయటం..అక్కడ నుండి కాయలను గ్రేడింగ్ చేసి నాణ్యమైన మొదటిరకం కాయలు కొంత బాగం ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తుంటారు. గ్రేడింగ్ చేయగా మిగిలిన కొన్ని రకాలు మన రాష్ట్రంలోని అన్ని పట్టణాలలోని మార్కెట్‌లకు మామిడికాయలు లారీల ద్వారా దిగుమతులు అవుతాయి. అక్కడ నుండి చిల్లరగా అమ్ముకునే చిరు వ్యాపారులు కొనుగోలు చేసిపల్లెటూళ్ళకు తీసుకు వచ్చి ప్రధానకూడళ్ళలో పెట్టి అమ్ముకుంటారు. మరి కొందరు వ్యాపారులు గ్రామాలలో ఇంటింటికీ తిరిగి చిల్లరగా అమ్ముకుంటారు. అయితే మామిడిధరలు ఇంత పలకటానికి కారణం పంట దిగుబడులు ఆశించినంత రాకపోవటంతో మామిడికాయ ధరలు మండుతున్నాయని చిరువ్యాపారులు తెలుపుతున్నారు .మార్కెట్‌లోకి పచ్చళ్ళ మామిడికాయలు కూడా వచ్చే సరికి పచ్చళ్ళు పట్టటానికి మహిళలు సిద్ధమయ్యారు. అయితే పంటపండించిన రైతులకు పంటకు మంచి దిగుబడులు వచ్చినా..రాకపోయినా గిట్టుబాటు ధర మాత్రం దక్కటంలేదు..కానీ మామిడికాయలు అమ్మే వ్యాపారులు అధిక ధరలకు అమ్ముకుంటూ ప్రజల జేబుకు చిల్లుపెడుతున్నారనేది మాత్రం వాస్తవం..

**డజను కాయలు రూ.600**
**సామాన్యుడికి అందుబాటులో లేని మామిడి**



# వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రుద్రాభిషేకం




**బాపట్ల.మే14,ప్రభాతవార్త :** లోక కళ్యాణార్ధం ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని పరమేశ్వరునికి మహారుద్రాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించం జరిగిందని వేగేశన ఫౌండేషన చైర్మన్, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశ నరేంద్రవర్మ అన్నారు. స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలో వేగేశన ఫౌండేషన్ అధ్వర్యంలో అదివారం సాయి ంత్రం పరమేశ్వరునికి మహారుద్రాభిషేక కార్యక్రమాన్ని వేగేశన ఫౌండేషన్ అధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వగేశన నరే ంద్రవర్మ మాట్లాడుతూ లోక కళ్యాణార్ధం ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలనే లక్ష్యంతో మహాయజ ్ఞం జరిపించామన్నారు. అ శివయ్య అశీస్సులతో ఇంత మంది కార్యక్రమం నిర్వహించటం నిజంగా నా పూర్వజన్మ అదృష్టమన్నారు. హిమాలయాల నుంచి తరలివచ్చిన నాగ సాధువులు, అఘోరాలు వారి స్వహస్తాలతో 7అ దుగుగ శివలింగాన్ని ప్రతిష్ఠించి రకరకాల పూలు, పండ్ల రసాలు ,సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి అ పరమ శివుడిని అభిషేకించారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తులు రుద్రాబిషేకాన్ని వీక్షించి సాధువుల అశీర్వచనాలు అందుకున్నారన్నారు. రుద్రాభిషేకం అనంతరం అశేష భక్త జనసందోహం మద్య భారీ ఊరేగింపుగా తరలివెల్లి అ శివలింగాన్ని సూర్యలంక సముద్ర తీరంలో నిమజ్జనం చేసి కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాధాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాగసాధువులు, టిడిపి సీనియర్ నాయకులు, మాజి మంత్రి నక్కా అనందబాబు, మాజి కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, వేలాధిగా పాల్గొన్నారు.

# ప్రపత్త్యాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**బాపట్ల.మే14,ప్రభాతవార్త :** పట్టణంలో వేంచేసి యున్న శ్రీ సువర్చాలా సమేత ప్రపత్త్యాంజనేయ స్వామి దేవస్ధానంలో అదివారం స్వామివారి వార్షిక హనుమజ్జయంతి మహోత్స వాల్లో బాగంగా స్వామివారికి ప్రతే ్యక అలంకరణలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల భకర్త సమాజం అధ్యక్షులు నెమలికంటి హనుమంతరావు మాట్లాడుతూ స్వామివారి జమంతిమహోత్స వాలను బాలభక్త సమాజం అద్వర్యంలో నిర్వహించటం జరిగింద న్నారు. దీనిలో భాగంగా స్వామి వారికి ప్రాతంకాలంలో చూత ఫలార్చన, సిందూరార్చన, నాగవల్లి దళార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని సింహ వాహనం పై నగరోత్స వాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో అలయార్చకులు విఖనసమూర్తి, అప్పలాచార్యులు, కేశవాచార్యులు, వంశీ, కృష్ణమాచార్యులు, భక్తులు అధిఖ సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**-నాలుగుకాళ్ళ మండపం శ్రీఆంజనేయస్వామి వారి దేవస్ధానంలో ప్రత్యేక పూజలు**



**తాడేపల్లి, మే 14, ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా మంగళగిరి బైపాస్ ఆత్మకూరు సర్వీస్‌రోడ్డులో ఉన్న కాళ్ళ మండపం ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఉదయం 10గంటలకు ఆప్కో చైర్మన్, వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్ర ప్రజానీకానికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యర్థులైన రావణాసురులను ఎదుర్కొనేఉ శక్తి సామర్థ్యాలను జగన్మోహనరెడ్డికి ఇవ్వాలని స్వామివారిని కోరుకున్నారు. రాష్ట్రాన్ని రామరాజ్యంగా పాలిస్తున్న జగనన్నే మళ్ళీ ముఖ ్యమంత్రి కావాలన్నారు. రాష్ట్రప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్థిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# కర్నాటక ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ నేతల హర్షం



**మంగళగిరి, మే 14, ప్రభాతవార్త :** కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ భారీ విజయం నమోదు చేసుకోవడంలో కాంగ్రెస్ శ్రేణులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. శనివారం మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇన్‌చార్జి షేక్ సలీం ఆధ్వర్యంలో విజయోత్స వం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి సలీం మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకొని మిగిలిన రాష్ట్రాల్లోనూ తప్పక అధికారం చేపట్టడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోలి సాంబశివరావు, దర్శనపు శామ్యూల్, హనుమంతరావు, పటాన్ సుభాని, శ్రీనివాసమూర్తి, సాంబశివరావు, గండికోట వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

**-నిడమర్రులో కాంగ్రెస్ నాయకుల ఆనందోత్స వాలు**

నిడమర్రులో కర్నాటక కాం గ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్రా పున్నారావు ఆధ్వర్యంలో శనివారం రాత్రి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీచేశారు. అనంతరం పున్నారావు మాట్లాడుతూ దేశంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని కర్ణాటక ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. 2024లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు అమర సుధాకర్, శివ నాగేశ్వరరావు, షకీల్, కుర్రాకుల పిచే ్చశ్వరరావు, కాంగ్రెస్ మహిళా నాయకురాలు కుర్రా సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# వైభవంగా ప్రారంభమైన హనుమజ్జయంతి ఉత్సవాలు



**తెనాలి,మే 14, ప్రభాత వార్త :** దక్షిణా పథంలోనే నాలుగు ధ్వజస్థంబాలున్న దేవాలయం ఒక ప్రాధాన్యతను సంతరించుకున్న షరాఫ్ బజారులోని పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానంలో వార్షిక హనుమజ్జయంతి ఉత్స వాలు, 15వ లక్ష హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు ఆదివారం ఎంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతస్నప్న, విశేష నాగవళ్ళి దళార్చన పూజలు, ఆలయ వంశపారం పర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, కిరణ్, సురేష్‌ల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి రామకృష్ణ, పద్మావతి అనే దంపతులు వెండి గదను సమర్పించగా, గొల్లపూడి అనురాధ దక్షిణావృత శంకును స్వామివారికి సమర్పించారు. పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తనా బృందం సభ్యులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ములుకుట్ల విశ్వనాధశర్మ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈనెల 24వ తేది వరకు విశేష రీతిలో ఉత్స వాలు కొనసాగుతాయని అర్చక స్వాములు తెలిపారు. ప్రతి రోజు మన్యుసూక్త హోమాలు, చాలీసా పారాయణ, సుంకర పారాయణ ప్రవచన కార్యక్రమాలుంటాయన్నారు. పూజాది కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఎస్.బి.శివ, ఆలయ ఇఓ అవుతు శ్రీనివాసమరెడ్డి, సంకీర్తనా బృందం అద్యక్షురాలు మూర్తి అనురాధ, 19వ వార్డు కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తులు, 20వ వార్డు కౌన్సిలర్ దేసు యుగంధర్, సంకీర్తనా సంఘం సభ్యులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమజ్జయంతి ఉత్సవం



**వేమూరు,మే 14, ప్రభాత వార్త :** మండలంలోని గ్రామాల్లో హనుమజ్జయంతి ఉత్స వాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. జంపని గ్రామంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్దానంలో ఆదివారం హనుమజ్జయంతి వార్షిక ఉత్స వాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఏకాదశ దీక్షతో ప్రారంభమైన ఉత్స వాలలో భాగంగా హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం సుప్రభాత సేవ, అనంతరం విశ్వక్సే న ఆరాధన, పుణ్యాహవచన అష్టదిక్పాలక పూజ అఖండ దీపారాదన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 27పవిత్ర ద్రవ్యాలతో స్వామివారిని వేద మంత్రాలతో అభిషేకరించారు. పండిత దీవి లక్ష్మీనరసింహాచార్యులు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమానికి శ్రీమాన్ మేడూరి శ్రీనివాసమూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. గుమ్మడి వేణు పెరుమాళ్ళ బిక్షరావు, దొప్పలపూడి నారాయణరావు, రవి చందు, దంపతులు అభిషేక కార్యక్రమానికి ప్రధానకర్తలుగా వ్యవహరించారు. ముక్కాముల వెంకట రమణ దంపతులు సువర్చలా సహిత ఆంజనేయస్వామి వారి శాంతి కళ్యాణాన్ని జరపించారు. డాక్టర్ అబ్దుల్ కలాం ఆజాద్ దంపతులు పల్లకి ఉత్స వాన్ని నిర్వహించారు. సాయంత్రం 250మంది భక్తుల చేత లక్ష నామార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. యార్లగడ్డ వెంకటవరప్రసాద్, దంపతులు ప్రసాద వినియోగం చేశారు. కార్యక్రమంలో అర్చకులు అగ్నిహోత్రం చంద్రశేఖర్, వైఖానస సేవా సంఘం కౌన్సిలన సభ్యులు నల్లూరి అనంతశయనం దంపతులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సిబిసి శిక్షణా తరగతులు

**వేమూరు, మే 14, ప్రభాత వార్త :** జీసస్ యంగ్ ఆర్మీ మినిస్ట్రీస్ చర్చి వారి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేది నుండి 19వ తేది వరకు ఇన్నారులకు యువకులకు సిబిసి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. వేమూరులోని జీస్ యంగ్ ఆర్మీ మినిస్ట్రీస్ చర్చి నందు ఈ శిక్షణా తరగతుల జరుగుతాయి అన్నారు. శిక్షణ తరగతులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు సామాజిక స్పృహ, నైతిక విలువలు ఆధ్యాత్మిక చింతన మానసిక శారీరక స్పృహ మరియు విధేయత గల పౌరులగా తీర్చిదిద్దేందుకు ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమాల్లో యువతీ యువకులు విద్యార్థులు పాల్గొని శిక్షణ పొందాలని కోరారు.

# డాక్టర్ అయినంపూడి శరత్‌బాబు ఎన్టీఆర్ పురస్కారం



**తెనాలి, మే 14, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి మహోత్స వాల్లో భాగంగా ఆదివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో ఎన్టీఆర్ జీవన శైలి, సినిమాలు ప్రభావం అనే అంశాలపై సమీక్షా కార్యక్రమాలు నిర్వహించే క్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు పర్యవేక్షణలో రాజకీయాల్లో అన్నగా ఎన్టీఆర్ అనే అంశంపై సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ పుల్లేటికుర్తి ఎస్.వి.శ్రీనుబాబు, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆడపడుచులకు అన్నగా, ఎన్టీఆర్ అందించిన సామాజిక సేవనలు వక్తలు తమ ప్రసంగాల్లో వివరించారు. అన్న ఎన్టీఆర్ అనే పదం తెలుగు ప్రజలకు నానుడిగా మారిందని అంతటి అభిమానాన్ని నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ద్వారా పొందారని వివరించారు. ఈ సందర్భంగా మధురగాయకుడు, మానసిక వైద్యులు డాక్టర్ ఐరంపూడి శరత్‌బాబును ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో మాదల కోటేశ్వరరావు, ఎన్టీఆర్ జగన్, దేవిశెట్టి భాస్కర్, గుమ్మడి ప్రసాద్, కంచర్ల ఏడుకొండలు, కంచర్ల నాగభూషణం, దంతాల ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 1నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్‌సి విధిగా అమలు చేయాలి

**ఎపి జిఇఎ గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఛాంద్ బాషా**



**తెనాలి,మే 14, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంఘం తెనాలి తాలుకా యూనిట్ కార్యవర్గ సమావేశం ఆదివారం స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాల కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా అధ్యతక్షత వహించి మాట్లాడుతూ ఉద్యోగు, ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలను వివరించారు. 22వ తేది నుంచి సమస్యల సాధన కోసం ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఉద్యోగుల జీతభత్యాలను పెన్షనర్ల యొక్క పెన్షన్ విధిగా 1వ తేదిన అందేలా చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 1నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన 12వ పిఆర్‌సిని కమిటీతో సంబంధం లేకుండా అమలు చేయాలని కోరారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తాను పాదయాత్ర నిర్వహించిన సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యూలర్ చేయాల, 1993నవంబర్ 25కు ముందు పని చేస్తున్నటువంటి ఎన్ఆర్ఎంలను రెగ్యూలర్ చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఛాంద్‌బాషాతో పాటుగా నగర శాఖ వై.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు మోర్ల కుమార్, పోతురాజు, సాహిల్, తెనాలి యూనిట్ నూతన అధ్యక్షులు నల్లకూల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కొడాలి సౌజన్య, అసోసియేషట్ అధ్యక్షులు శివరాత్రి శ్రీనివాసరావు, దగ్గుపాటి సుధీర్‌బాబు, సంయుక్త కార్యదర్శి గైరుబోయిన విజయలక్ష్మీ పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి, మే 14 ప్రభాతవార్త :** మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ముప్పాళ్ళ మండలంలోని తొండపి గ్రామంలో ఆదివారం పర్యటించారు. గ్రామంలోని శ్రీ భీమేశ్వర శ్రీ వీరభద్రేశ్వర, అద్దంకి నాంచారమ్మ, పోలేరమ్మ, అంకమ్మతల్లి, మహాలక్ష్మమ్మ తల్లి ఆలయాలను ఆయను సందర్శించారు. ఆలయంలో నిర్వహించిన బింబి యంత్ర ధ్వజ శిఖర పున: ప్రతిష్ఠ మహోత్స వంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు.

# తొండపి బింబి యంత్ర ధ్వజ శిఖర పున: ప్రతిష్ఠ మహోత్సవం



**సత్తెనపల్లి, మే 14 ప్రభాతవార్త :** శ్రీ భీమేశ్వర శ్రీ వీరభద్రేశ్వర స్వామి వార్ల, అద్దంకి నాంచారమ్మ, పోలేరమ్మ, అంకమ్మతల్లి, మహాలక్ష్మమ్మ తల్లి ఆలయాల్లో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆదివారం ముప్పాళ్ళ మండలంలోని తొండపి గ్రామంలో బింబి యంత్ర ధ్వజ శిఖర పున: ప్రతిష్ఠ మహోత్స వంలో మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దీవెనలు అందుకున్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**సత్తెనపల్లి, మే 14 ప్రభాతవార్త :** హనుమాన్ జయంతిని పురస్కరిం చుకొని మండలంలోని గుడిపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ నిర్వాహకులు మంత్రి అంబటికి పూర్ణకుంభంతో సాదరంగా ఆహ్వానించి, స్వామివారి పట్టు వస్త్రాలను, తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# పీసపాడులో హనుమాన్ జయంతి వేడుకలు

**క్రోసూరు, మే 14 ప్రభాతవార్త :** మండలంలోని పీసపాడు గ్రామంలో వేంచేసియున్న సువర్చలా సమేత ప్రసన్నఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామివారికి అర్చకులు వివిధ రకాల విశేష పూజలు, ఆకు పూజలను నిర్వహించారు. అలాగే హనుమాన్ చాలీసా 108 సార్లు చదివి పూజలు చేశారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు టి.వెంకటేశ్వరరావు స్వామివారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ

**సత్తెనపల్లి, మే 14 ప్రభాతవార్త :** భక్త హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని సరస్వతి శిశుమందిరం వద్ద నుండి బైక్ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామభక్తుడు, అశేష బలవంతుడు అయిన ఆంజనేయస్వామి ఆశీస్సులు మనందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ముందుగా మంత్రి అంబటి రాంబాబు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వందలాది మంది భక్తులు తమ ద్విచక్ర వాహనాలతో హనుమాన్ ర్యాలీలో పాల్గొన్నారు. హనుమత్ జయంతి సందర్భంగా స్వామివారికి వివిధ రకాల విశేష పూజలను అర్చకులు నిర్వహించారు. నిర్వాహకులు ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేశారు. మంత్రి అంబటితో పాటు పట్టణ ప్రజా ప్రతినిధులు, వైకాపా పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఆంజనేయస్వామి భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అలాగే నారాయణ నగర సంకీర్తన వారు ఏర్పాటు చేసిన హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమంలో బ్రాహ్మణ ఐక్యవేదిక తరపున బ్రాహ్మణ ఐక్యవేదిక సత్తెనపల్లి డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

# హనుమత్ జయంతి వేళ ఆద్యంతం అలరించిన హనుమాన్ శోభాయాత్ర

**తెనాలి, మే 14, ప్రభాత వార్త :** శ్రీరామ భక్త హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గత సంవత్స రం మాదిరిగానే ఈ సంవత్స రం కూడా హనుమాన్ శోభా యాత్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ ఆద్యంతం నిర్విఘ్నంగా కొనసాగింది. స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఆదివారం సాయంత్రం సుల్తానాబాద్ హనుమాన్ ఆలయం వద్ద నుండి హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీలు, కాషాయ జెండా చూపించి ప్రారంభించారు. హిందూ బంధువులు, కులాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొని తమకు పవనసుత హనుమాన్ పట్ల ఉన్న భక్తి విశ్వాసాలను చాటుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో శోభాయాత్ర ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. తులసి గజమాలతో స్వామివారిని అలంకరించి అర్చక స్వాములు శోభాయాత్ర ప్రారంభ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి పరిసర గ్రామాల నుండి హనుమాన్ భక్తులు భారీ సంఖ్యలో తమ ద్విచక్ర వాహనాలతో శోభయాత్రలో పాలు పంచుకున్నారు. పవనసుత హనుమాన్‌కి జై, రామభక్త హనుమాన్‌కి జై, జై హనుమాన్, జై శ్రీరామ్, జై భజరంగబళి అంటూ హనుమాన్ భక్తులు జయజయధ్వానాలు పలుకుతూ శోభాయాత్రకు ప్రాధాన్యతను చేకూర్చారు. కాషాయ జెండాల రెపరెపలతో బైక్ ర్యాలీ సుల్తానాబాద్ హనుమాన్ ఆలయం నుండి పట్టణంలో వివిధ కూడళ్ళను కలుపుకుంటూ బోసురోడ్డులోని చిట్టి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకుంది. ఈ క్రమంలో ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని విశేషంగా నిర్వహించారు. డిజె సౌండ్ సిస్టమ్‌తో యువతలో ఉత్సాహాన్ని పెంచుతూ జై శ్రీరామ్ నినాదాలు చేయడం, తదనుగుణంగా యువత నృత్యాలు చేయడం, ప్రత్యేక వేషదారణలో శ్రీరాములు, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి వేషాలతో శోభాయాత్ర చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. కాగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించి అనంతరం నిర్వాహక కమిటీ కృషిని ప్రశంసించారు. శోభయాత్రలో మద్దాలి శేషాచలం, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, పాటిబండ్ల రామకృష్ణ, వేమా సురేష్, ఉప్పల వరదరాజులు, కొల్లా గురునాధ గుప్తా, కుర్రా శ్రీను, భాస్కరుని శ్రీనివాసరావు, సి.హెచ్.విజయ భాస్కర్‌రెడ్డి, బెల్లం కొండ వెంకట్, కొత్తమాసు రామకృష్ణ, బోడపాటి ఆదిత్య, కనమర్లపూడి సుబ్రమణ్యం, క్రాంతి, జెట్టి శివరామకృష్ణప్రసాద్, కాళిదాసు వెంకటేశ్వరరావు తదితర హనుమాన్ శోభాయాత్ర కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీకి ప్రాధాన్యతను పెంచారు. కాగా ట్రాఫిక్ సమస్యలను ఎక్కడిక్కడ పట్టణ సిఐలు, సిబ్బంది పర్యవేక్షించి ఇతర వాహన చోదకులకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు చేపట్టారు. అదే విధంగా బైక్ ర్యాలీ సందర్భాన్ని పురస్కరించుకుని, పెరిగిన వడగాల్పులు, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో మూడు ప్రదేశాల్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. హనుమాన్ శోభాయాత్ర తెనాలిలో హనుమజ్జయంతి వేళ ప్రత్యేక కతను చాటుకుంది.





# శ్రీఆంజనేయం...ప్రసన్నాంజనేయం

## వైభవంగా హనుమజ్జయంతి ఉత్సవాలు

**కొల్లిపర,మే 14 ప్రభాతవార్త:** హనుమజ్జయంతి ఉత్స వాలు కొల్లిపర మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి ఆలయంలో శ్రీఆంజనేయస్వామికి ఉదయం విశ్వక్షే న పూజ, పుణ్యాహవచన వంటి కార్యక్రమాలు జరిగాయి. అర్చకులు పరాశరం జగన్నాచార్యులు ఆద్వర్యంలో జరుగుతున్న ఉత్స వాలల్లో బాగంగా స్వామివారి ఎత్తున గంగ, శింధూరంతో ప్రత్యేకపూజలు కన్నుల పండుగగా కొనసాగాయి. అనంతరం 108 సార్లు హనుమాన్‌సాలిసా పారాయణ నిర్వహించారు. మంత్రపుష్పంతో స్వామి వారికి తమలపాకులతో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు స్వామివారిని దర్శించు కున్నారు .భక్తిశ్రద్దలతో పూజలు చేసారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేసారు. సాయంత్రం హనుమత్ వైభవం గురించి ప్రవచనం చేసారు. అరటి పుష్పాలతో, స్వామి వారికి విశేష పూజలు, మంత్ర పుష్పం కార్యక్రమాలు జరిగాయి. తీర్ధప్రసాద వినియోగం, తరువాత భజన కార్యక్రమాలతో ఆలయం హోరెత్తించారు. హనుమజ్జయంతి పురస్కరించుకుని దేవాలయాలు విద్యుత్ కాంతులతో దగదగ మెరిసాయి. ఇదేవిధంగా కొల్లిపర కరకట్టపై ఉన్న శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో హనుమజ్జయంతి ఉత్స వాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఆలయ ఇఓ కోటిరెడ్డి ,అర్చకులు పరాశరం సీతారామాచార్యులు, చిలుకూరి వెంకటేశ్వశర్మ, భక్తులు పాల్గొన్నారు.

**కొల్లిపర శివాలయంలో...** శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్తేశ్వరస్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్స వాలు ఘనంగా జరిగాయి. శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, సింధూరంతో అర్చనలు, తమల పాకులతో పూజలు నిర్వహించారు. అర్చకులు హనుమజ్జయంతి విశిష్టతను గురించి భక్తులకు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.



**అడరోడ్డు సెంటరులో...**

శ్రీఆంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్స వాలు వైభవంగా జరిగాయి. దేవాలయ చైర్మన్ అడపా నారాయణరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఉత్స వాలలో శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అత్తోట, తూములూరు, శివలూరు, హనుమాన్‌పాలెం గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ ్యలో హజరయ్యి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

**కొల్లిపర లైబ్రరీ సెంటరులో...** శ్రీఆంజనేయస్వామికి భక్తులు హారతులు పట్టారు. పూజలు చేసారు. భజనలతో శ్రీఆంజనేయం. .ప్రసన్నాంజనేయం నామంతో హోరెత్తించారు. చలువ పందిళ్ళలో భక్తులు అన్నదానం చేసారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# 25వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

**చిలకలూరిపేట,మే14,ప్రభాతవార్త:** పట్టణంలో 25వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. మంత్రికి వార్డు మహిళలు, యువకులు,పార్టీ నాయకులు,కార్య కర్తలు ఘన స్వాగతం పలికారు. మంత్రి ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను ఆయా గృహాల యజమానులకు అందించి సంక్షేమ పథకాలను, వారికి అందిన లబ్ది వివరాలను వివరించారు. ఈ సంద ర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు పేద,మద్యతరగతి ప్రజలు ఆర్థిక పురోభివృద్ధికి ప్రవేశపెట్టటం జరిగిందన్నారు. విద్యాదీవెన, వసతిదీవెన, రైతుభరోసా కేంద్రాలు, అమ్మఒడి, గోరుముద్ద, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, నవరత్నాల పేరుతో అందరికి అండగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రూ16వేల కోట్లతో వైఎస్ఆర్ హెల్త్‌క్లీనిక్‌ల నిర్మాణం నుంచి మెడికల్ కళాశాలల నిర్మాణం వరకు వేగంగా అభివృద్ధి జరుగు తుందన్నారు. జగనన్నకు రాబోయే రోజులలో మనం అందరం అండగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తోట నాగలక్ష్మి, వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, నాయకులు తోట సురేష్,షేక్ ఖాదర్, జిలాని, ఇర్రి రాఘవ, అమర్ తదితరులు పాల్గొన్నారు. వైసిపిలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్5 జోన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న వారిని అరెస్ట్ చేయటం ప్రభుత్వ పైశాచికానికి పరాకాష్ట

: మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే14,ప్రభాతవార్త:** ఆర్5 జోన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న వారిని అరెస్ట్ చేయటం ప్రభుత్వ పైశాచికానికి పరాకాష్ట అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. హైకోర్టు న్యాయవాది, జైభీం పార్టీ అధ్యక్షుడు జడ శ్రవణ్‌కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని ప్రత్తిపాటి తీవ్రంగా ఖండించారు. గుంటూరు ఉమ్మడి జిల్లా టిడిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రతి_పాటి మాట్లాడుతూ 1250 రోజులుగా రాజధాని అమరావతి రైతులు దీక్ష చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం దిగిపోయి అమరావతి నిర్మాణం జరిగేవరకు ఆ దీక్షలు జరుగుతూనే ఉంటాయని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యమంత్రికి సిగ్గులేదు, నైతికవిలువలు లేకుండా పోయాయని, అనైతికంగా తీసుకువచ్చిన చీకటి జీవో నెంబర్1ను హైకోర్టు కొట్టివేసినా సిగ్గురాలేదన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు ఇంటిని సిఐడి అటాచ్‌చేయటం జగన్ కక్షసాధింపు ధోరణికి నిదర్శనమని అన్నారు. ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రత్తిపాటి తెలిపారు. ఉభయగోదావరి జిల్లాలలో కురిసిన అకాల వర్షాలతో రైతాంగం 25వేల రూపాయిల వరకు ప్రతి రైతు నష్టపోయారన్నారు. కానీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం ప్రకటించలేదని అన్నారు.ముఖ్యమంత్రికాని, మంత్రులుకాని కష్టాలలో ఉన్న రైతులను పలకరించిన పాపాన పోలేదన్నారు. ముఖ్యమం త్రి జగన్ తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చోని అవినీతి సొమ్మును లెక్కలు వేసుకుంటున్నారని ప్రత్తిపాటి తీవ్రంగా విమర్శించారు. ఇప ్పటికైనా ప్రభుత్వం వెంటనే పంట నష్టపరిహార అంచనాలు తయారుచేసి రైతులకు నష్టపరిహారం అందివ్వా లని డిమాండ్‌చేశారు. అదేవిధంగా వాణిజ్యపంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ50వేలు నష్టపరిహారం అందివ్వాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రేపు టిడిపి అధికారంలోకి వచ ్చనతరువాత నష్టపోయిన రైతులందరికి నష్టపరిహారం చెల్లిస్తామని ఇప్పటికే చంద్రబాబు నాయుడు ప్రకటించిన సంగతిప్రత్తిపాటి గుర్తుచేశారు.



# అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు

**చిలకలూరిపేట,మే14,ప్రభాతవార్త:** పట్టణనంలోని పోలిరెడ్డిపాలెంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో హనుమత్ జయంతి సందర్భంగా ఆదివారం మాజీమం త్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి చేసే దుర్మార్గాలు త్వరలో తొలగిపోయి ప్రజలంతా ఆనందంగా సుఖసంతోషాలతో జీవించాలని ఆంజనేయస్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, టిడిపి కౌన్సిలర్ జంగా సుజాత, టిడిపి నాయకులు జంగా వినాయకరావు, కందుల రమణ, వివిధహోదాలలో ఉన్న పార్టీ నాయకలు పాల్గొన్నారు.



# షణ్ముఖి అమ్మాజీని అభినందించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే14,ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలో 10వతరగతిలో ప్రధమస్దానం సాధించిన మోడరన్‌స్కూల్ విద్యార్ధిని ఎం షణ్ముఖి అమ్మాజీ ఆదివారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావును వారి నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి అమ్మాజీని శాలువాకప్పి పుష్పగుచ్చం అందచేసి అభినందించారు. అదేవిధంగా విద్యార్ధిని తల్లిదండ్రులు ఎం పావని, సుధాకర్‌లను కూడా ప్రత్తిపాటి ప్రత్యేకంగా అభినందించారు.



# అభయాంజనేయస్వామి దేవాలయాలలో పలువురు ప్రత్యేకపూజలు

**చిలకలూరిపేట,మే14,ప్రభాతవార్త:** పట్టణంలోని పోలిరెడ్డిపాలెంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం హనుమత్‌జయంతిని పురస్కరించుకొని శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయన తోపాటు వైసిపి నాయకులు నాయుడు రమేష్, అనీల్‌లు పాల్గొని పూజలు నిర్వహించారు. వీరికి ఆలయకమిటి సభ్యులు స్వాగతం పలికారు. అదేవిధంగా వైసిపి నాయకులు విడదల గోపి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, విడదల కమలేంద్ర, తియ్యగూరు అంజిరెడ్డి, బాలకోటి నాయక్, బిట్రా రాజేంద్ర, ఉదయగిరి కృష్ణ, బాణావత్ అంజిబాబు, శేఖర్ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్‌నాయుడు దేవాలయంలో హనుమత్‌జయంతి పురస్కరించుకొని రెండువేలమంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. పురుషోత్తమ పట్నంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో, సుబ్బయ్యతోటలోగల ప్రసన్నాంజనేయస్వామి దేవాలయాలలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేరున ప్రత్యేకపూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బైరా సంజీవరాయుడు, గోవిందుగణేష్, రక్షక, సుభాష్, ఎస్ఆర్ శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.





# బోయపాలెంలో పేదలకు కళ్లజోళ్లు పంపిణీ

**చిలకలూరిపేట,మే14,ప్రభాతవార్త:** జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోయపాలెం గ్రామంలో ఉచిత మెగా కంటివైద్య శిబిరాన్ని నిర వ్హహించారు. ఈ శిబిరంలో ముఖ ్య అతిధిగా పాల్గొన్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా శస్త్రచికిత్స చేయించుకున్న వారందరికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, కె చిట్టిబాబు, ఎ శా ్యం, ఎన్ సుబ్బారావు, షేక్ రసూల్, అమీర్‌జాని, ముగ్దుం, కరిముల్లా, మస్తాన్‌వలి, శేషిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, లాలూ, ఆశిక్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# వైభవంగా హనుమత్ జయంతి వేడుకలు

**నరసరావుపేట, మే 14 ప్రభాతవార్త :** స్థానిక వినుకొండ రోడ్డులో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం హనుమత్ జయంతి వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు పరుచూరి ఉదయ్‌కిషోర్ ఆధ్వర్యంలో స్వామివారికి విశ్వక్సే న, పూణ్యాహవచనం, నవగ్రహ ఆరాధన, ఆకు పూజలు, విశేష పూజలు జరిగాయి. తెల్లవారుజాము నుండే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయం వద్ద పెద్ద సంఖ్యలో బారులు తీరారు. హనుమత్ జయంతి కావడంతో స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు.



# పట్టణంలో ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు

**నరసరావుపేట, మే 14 ప్రభాతవార్త :** స్థానిక పట్టాభిరామస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి ఉత్స వాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా దంపతులు ఈ వేడుకలలో పాల్గొన్నారు. ఆంజనేయస్వామికి విశ్వక్సే న ఆరాధన, పుణ్యాహం, విశేష పంచామృత స్నపన, సహస్రనామ అర్చన నిర్వహించారు. 200 మంది మహిళా భక్తులు హనుమాన్ ఛాలీసా పారాయణం చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కొండకావూరు, షిర్డిసాయినాధుని మందిరాలలో...** కొండకావూరు గ్రామంలో వేంచేసియున్న వనవిహార ప్రసన్నాంజనేయస్వామికి హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. రుద్రాభిషేకం వంటి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలు, మామిడిపండ్లు, తమలపాకులతో పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని సత్తెనపల్లిరోడ్డులో వేంచేసియున్న షిర్డిసాయినాధుని మందిరంలో హనుమత్ జయంతి వేడుకలు నిర్వహించారు. పంచామృత అభిషేకం, నూతన వస్త్ర అలంకరణ, సహస్రనామార్చన, తమలపాకులతో పూజలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో అర్చకులు వెంకట్రావు, కమిటీ సభ్యులు దుర్గాబాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్టేషన్‌రోడ్డులోనూ, అరండల్‌పేటలోనూ, రామిరెడ్డిపేటలోనూ, షాలేంనగర్‌లోనూ, అయ్యప్పస్వామి ఆలయంలోనూ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలోనూ, రెడ్డినగర్‌లో వేంచేసియున్న అభయాంజనేయస్వామి ఆలయంలోనూ, పులుపులవారి వీధిలోని ఆంజనేయస్వామి ఆలయంలోనూ హనుమత్ జయంతి వేడుకలు జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు.



# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నరసరావుపేట టౌన్, మే 14 ప్రభాతవార్త :** స్థానిక పల్నాడురోడ్డులోని పాత చెక్‌పోస్ట్ సెంటర్‌లో గుర్తు తెలియని వ్యక్తి పడి ఉండటాన్ని అక్కడి సచివాలయ సిబ్బంది గుర్తించి 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది సదరు వ్యక్తిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే సదరు వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు వన్‌టౌన్ ఎస్.ఐ. నిమ్మకూరి వెంకటేశ్వరరావు తెలియజేశారు. మృతుని వయస్సు సుమారు 32 సంవత్సరాలు ఉండవచ్చని, ఒంటిపై నీలం రంగు టీ షర్ట్, బూడిద రంగు కలర్ ఫ్యాంట్ ధరించినట్లు ఎస్.ఐ.తెలిపారు. మృతదేహాన్ని మార్చురీలో ఉంచినట్లు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు బ్యాటరీ సైకిల్ అందజేత

**నరసరావుపేట, మే 14 ప్రభాతవార్త :** విభిన్న ప్రతిభావంతునికి బ్యాటరీ సైకిల్‌ను ఆదివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అందజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సయ్యద్ వలితో ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం బరంపేటకు చెందిన పార్టీ నాయకులు అరవింద్‌బాబును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఏ అవసరం వచ్చినా తాను వారికి కుటుంబసభ్యునిగా తోడుగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**టిడిపి కార్యకర్త మృతి...డాక్టర్ అరవింద్‌బాబు పరామర్శ...**

అనారోగ్యంతో మృతిచెందిన టిడిపి కార్యకర్త కుటుంబాన్ని ఆదివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పరామర్శించారు. పట్టణంలోని 26వ వార్డుకు చెందిన కార్యకర్త ఒర్సు వెంకటేష్ అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమన్నారు. ఆయన మృతికి సంతాపం తెలియజేశారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు వెంట మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఉన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులకు శిక్షణ

**నరసరావుపేట, మే 14 ప్రభాతవార్త :** కమిషనర్ ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యసేవలు అందిస్తున్న వైద్యాధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జి.శోభారాణి తెలిపారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డాక్టర్ గీతాంజలి, డాక్టర్ ప్రభావతి శిక్షణా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అబార్షన్ కేసులకు సంబంధించి నాలుగు బ్యాచ్‌లుగా 32 మంది వైద్యులకు శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. బ్యాచ్‌కి ఎనిమిది మంది చొప్పున మూడు రోజులు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తొమ్మిది వారాలలోపు గర్భిణీ స్త్రీలకు మెడికల్ విధానంలో ఏ విధంగా అబార్షన్ చేయవచ్చో శిక్షణలో తెలిపారు. అవాంచిత గర్భములు, గర్భస్త్ర శిశువు అంగవైకల్యంతో ఉన్నప్పుడు, అవివాహిత స్త్రీ గర్భం దాల్చినప్పుడు, తల్లి ప్రాణానికి ప్రమాదం ఉన్నప్పుడు, టీనేజ్ గర్భం, అత్యాచారానికి గురైనప్పుడు, గర్భం వద్దు అని తల్లి అనుకున్న సందర్భాలలో 1971-72 ఎంటిపి చట్టం ప్రకారం అబార్షన్ చేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.శోభారాణితో పాటు డాక్టర్ గీతాంజలి, డాక్టర్ ప్రభావతి, డాక్టర్ జయంతి, డాక్టర్ షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో హనుమత్ జయంతి వేడుకలు

**నకరికల్లు, మే 14 ప్రభాతవార్త :** మండలంలో హనుమత్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నకరికల్లుతో పాటు అడ్డరోడ్డులోనూ, దేచవరం, కుంకలగుంట, చాగల్లు, చీమలమర్రి, చల్లగుండ్ల తదితర గ్రామాలలో కొలువైయున్న ఆంజనేయస్వామి దేవాలయాలలో జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయాలకు ప్రత్యేక అలంకరణలు చేశారు. ఆలయ కమిటీలు, అర్చకులు ప్రత్యేక వేడుకలను నిర్వహించారు. స్వామివారికి తమలపాకులు, మామిడిపండ్లు, అరటిపండ్లు సమర్పించి పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# తెదేపాను బలోపేతం చేద్దాం-అభివృద్ధికి బాటలు వేద్దాం

**వినుకొండ,మే14,ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెదేపా బలోపేతానికి ప్రతి నాయకుడు కార్యకర్త సైనికునిలా శ్రమించాలని జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పిలుపుని చ్చారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన పఠాన్ ఆయుబ్‌ఖాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జీ.వీ సమక్షంలో పార్టీ కారా ్యలయంలో ఘనంగా జరిగింది. ముందుగా ఆర్టీసి బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఆయుబ్‌ఖాన్ పట్టణ తెదేపా అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో తెదేపా బలోపే తానికి కృషి చేయాలన్నారు. స్థానిక వైకాపా ఎమ్మెల్యే తెదేపాపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిపి ్పకొట్టాలన్నారు. ఆయుబ్‌ఖాన్ మాట్లాడుతూ నాలుగేళ్ళ వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. పార్టీ బలోపేతానికి, విజయానికి తన శక్తి వంఛన లేకుండా కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు జీ.వీకి, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.



# మాలమహానాడు ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు

**వినుకొండ,మే14,ప్రభాతవార్త:** వినుకొండ మండల మాలమహానాడు ఉపాధ్యక్షులుగా చలమాల రామాంజనేయులు నియమితులయ్యారు. ఈ మేరకు పట్టణంలోని నియోజకవర్గ ఈ సంఘ కారా ్యలయంలో నర్సరావుపేట పార్లమెంట్ అధ్యక్షులు కోంద్రు విజయ్, వినుకొండ నియోజకవర్గ ఇంచార్జి కీర్తిపాటి వెంకటేశ్వర్లు, వినుకొండ మండల అధ్యక్షులు పిడతల అనిల్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దార్ల ఎర్రయ్య, కొమ్మతోటి కృపయా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి

**వినుకొండ,మే14,ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని గుంటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, లక్ష తమలపాకుల పూజ నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు స్వామివారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మక్కెన చేతుల మీదుగా ప్రారంభించారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, దేవాదాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

**దాచేపల్లి, మే 14,ప్రభాతవార్త:** దాచేపల్లి పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర వైభోవపేతంగా సాగింది.హన్‌మాన్ పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో,స్దానిక బిసి కాలనీలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో నారాయణపురంలోని ఆంజనేయస్వామి దేవస్దానంలో హన్‌మాన్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని స్వామివారిని దర్శించుకొని తీర్ధప్రసాదములు స్వీకరించారు.పలువురు ధాతల సహకారంతో పులిహోరా,మజ్జిగ,పానకం భక్తులకు వితరణ చేసారు.సాయంత్రం స్దా_నిక బోడ్డురాయి సెంటర్‌నుండి డిజేతో బైక్ ర్యాలీతో పురవీధులన్ని జై హన్‌మాన్ అంటూ మార్మోగిపోయింది.హన్‌మాన్ శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది.ఈ శోభాయాత్ర పట్టణంలోని బొడ్రాయి జెంటర్‌నుండి లైబ్రరీ సెంటర్ మీదుగా,రెడ్డ బజారు గుండా ముత్యాలంపాడు రోడ్డు నుండి అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారి మీదుగా నారాయణపురం బంగ్లా వద్దకు చేరుకొంది.బంగ్లా సెంటర్‌లో తెనాలి వారిచే వీర హనుమాన్ శ్రీరాముడు,సీతామాలక్ష్మి,వేషదారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం రైల్వే స్టేషన్ గెండా హన్‌మాన్ శోభయాత్ర నడికూడి ఆంజనేయస్వామి దేవాలయం వద్దకు చేరుకొంది.ఈ కార్యాక్రమంలో దాచేపల్లి నగరపంచాయితీ ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్య,మాజీ ఎంపిపిలు అంబటి శేషగిరిరావు,అంబటి నవకుమార్ నిర్వాహకులు మల్లెమారపు నాగేశ్వరరావు,బొడ్డు నర్సి,ఆర్యవైశ్య సోదరులు పట్టణంలో సుమారు ఈ శోభయాత్రలో 500మందికి పైగా భక్తులు యువత పాల్గోన్నారు.




# చర్చికి రూ25వేలు ఆర్థిక సహాయం అందజేత

**చిలకలూరిపేట,మే14,ప్రభాతవార్త:** పేదలకు సేవచేస్తూ వారికి ఆర్థిక సహాయం అందిస్తూ వారిని ఆదుకోవటం ఆనందంగా ఉందని గుంటూరు జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి గోనుగుంట్ల శివ అన్నారు. ఆదివారం పట్టణంలోని మదర్‌తెరిస్సా కాలనీలో ఉన్న జెసిఎస్ చర్చికి రూ25వేలు ఆర్థిక సహాయాన్ని నిర్వాహకులు కారెంశెట్టి మధుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రత్నరాజు, కూచిపూడి తేజ, సంఘపెద్దలు పాల్గొన్నారు. అదేవిధంగా యడ్లపాడు గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమత్‌జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి రూ10వేలు ఆర్థిక సహాయాన్ని కమిటి సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు పోపూరి సోమయ్య, గోనుగుంట్ల శ్రీనివాసరావు, కల్లూరి శ్రీరాములు, పోపూరి రాఘవయ్య, నాగబైరు శ్రీరామమూర్తి, కల్లూరి శ్రీనివాసరావు, గోనుగుంట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల సంబరాలు

**చిలకలూరిపేట,మే14,ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించడంతో చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ నేతృత్వంలో ఆదివారం పట్టణ కార్యాలయంలో పెద్దఎత్తున విజయోత్స వవేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టి బాణాసంచా కాల్చారు. ఈ ఫలితం శుభారంభం మాత్రమేనని కాంగ్రెస్ భవిష్యత్ విజయాలకు కర్ణాటక ఫలితం సూచికగా నిలుస్తుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోవిందు శంకర శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం ప్రసన్న, షేక్ బాజీ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



# రామాలయం యాగశాలను సందర్శించిన చినజీయర్‌స్వామి శిష్యులు

**నాదెండ్ల,మే14,ప్రభాతవార్త:** గణపవరం గ్రామంలో రూ2.5కోట్లతో నిర్మించిన రామాలయాన్ని త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్‌స్వామి శిష్యులైన కూర్మనాధస్వామి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా యాగశాలను సందర్శించి దానిలో జరపవలసిన క్రతువు గురించి వివరించారు. జూన్7వతేదీన ఉదయం గం 7-19 నిమిషాలకు ప్రతిష్టమహోత్స వం జరగనున్నదని, ఈ కార్యక్రమంలో త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్‌స్వామి హజరవుతున్నారని కూర్మనాధస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ ధార్మికపరిషత్ కన్వీనర్ బొల్లేపల్లి సత్యనారాయణ, ధనలక్ష్మి గ్రూప్ ఇండస్ట్రీ ్టస్ డైరక్టర్ పేర్ని వీరనారాయణ, కేతినేని శ్రీహరిరావు తదితరులు పాల్గొని ఆలయకమిటి సభ్యులతో చర్చించారు. ప్రతిష్ట రోజు 50వేలమంది భక్తులకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయకమిటి సభ్యులు కెల్లంపల్లి సుందరరావు, వలేటి వెంకటేశ్వరరావులు తెలిపారు.



# ‘పుష్ప’కు డ్రీమ్‌గర్ల్ ప్రశంసలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ‘పుష్ప’తో పాన్ఇండియాస్టార్‌గా మారారు.. ప్రేక్షకులతోపాటు స్టార్స్, సెలబ్రిటీల ప్రశంసలు కూడ అందుకుంటున్నారు. ఇదిలా ఉండగా, తాజాగా బాలీవుడ్ డ్రీమ్ గర్ల్ హేమమాలిని ఒక ఇంటర్వ్యూలో అల్లు అర్జున్‌పై ప్రశంసల వర్షం కురిపించటం విశేషం..అల్లు అర్జున్ నటించిన ‘పుష్ప’ సినిమా చాలా బాగా నచ్చిందనిపేర్కొన్నారు. పుష్పగా అల్లు అర్జున్ లుక్ చూసి ఆశ్చర్య పోయానని అన్నారు. తాను గతంలో అల్లు అర్జున్‌ను ఇతర సినిమాల్లో చూసిన సమయంలో అతడు చాలా స్టైల్‌గా కన్పించాడని అన్నారు. అలాంటి హారో పుష్ప సినిమా కోసం అంతగా మారటం చూసి ఆశ్చర్య పోయానని తెలిపార. అందంగా స్టైల్‌గా ఉన్న సినిమా





ల్లోనే కాకుండా లుంగీ కట్టి మాస్‌లుక్‌లో కన్పించినా కూడ అల్లు అర్జున్ నచ్చాడని అన్నారు. అతను ఎలా ఉన్నా కూడ హీరోగానే ఉన్నాడు అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.. కాగా అల్లు అర్జున్ తాజాగా పుష్ప 2 షూటింగ్‌లో బిజీగాఉన్నారు. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు.. పుష్పకు అంతకు మించి అన్నట్టుగా పుష్ప2 అంచనాలను మేకర్స్ భారీగాపెంచేస్తున్నారు.కాగా వెయ్యికోట్ల బడ్జెట్‌తో వచ్చే ఏడాది పుష్ప2 ప్రేక్షకుల ముందుకు ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.

# మాస్ మహారాజా బిజీ..

మాస్ మహారాజా రవితేజ తాజాగా టాలీవుడ్‌లో స్పీడ్‌గా సినిమాలు చేస్తూ ఉన్నారు.. ఏడాదిలో దాదాపు మూడు సినిమాలు అభిమానులు, ప్రేక్షకులకు అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ ఏడాదిలో వాల్తేరు వీరయ్య, రావణాసుర సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చారు.. వాల్తేరు వీరయ్య సినిమాలో మెగాస్టార్ చిరంజీవితోఆపటు స్క్రీన్‌షేర్‌చేసుకుని బ్లాక్‌బస్టర్ అందుకున్నారు. ప్రస్తుతం ఆయన టైగర్‌నాగేశ్వరరావు బయోపిక్ షూటింగ్‌ను ముగించే దశలో ఉన్నారు. ఈ సినిమా ఈఏడాదిలోనే రిలీజ్ కానుంది..పీరియాడిక్ జోనర్‌లో పాన్ఇండియా మూవీగా



తెరకెక్కుతోంది.. ఈమూవీతో కూడ ఆయన మరో బ్లాక్‌బస్టర్ మూవీని సొంతం చేసుకోవాలనే గట్టినమ్మకంతో ఉన్నారని తెలిసింది.. కాగా ప్రస్తుతం కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రవితేజ ఒక మూవీ చేస్తున్నారు.. ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. తాజాగా రెగ్యులర్‌షూటింగ్ స్టార్ట్ చేసినట్టు తెలిసింది.. ఈచిత్రంలో రవితేజకు జోడీగా అనుపమ పరమేశ్వరన్ నటిస్తోంది.. ఈచిత్రానికి ‘డేగ’ అనేటైటిల్ పరిశీలనలోఉన్నట్టు సమాచారం..పూర్తి సస్పెన్స్ జోనర్‌లో ఈచిత్రాన్ని దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కిస్తున్నట్టు తెలిసింది.. ఈ మూవీని వీలైనంత త్వరగా ఈ ఏడాదిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది..

# ‘విరూపాక్ష’కు అనూహ్య స్పందన

యంగ్ సెన్సేషన్ సాయిధరమ్‌తేజ్,సంయుక్తా మీనన్ హీరోహీరోయిన్లుగా తెరకెక్కిన తాజా చిత్రం విరూపాక్ష... యువ దర్శకుడు కార్తీక్ దండు చిత్రానికి దర్శకత్వం వహించారు. యాక్షన్ థ్రిల్లింగ్ హారర్ మూవీగా సుకుమార్ రైటింగ్స్, శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర సంస్థలు భారీ



స్థాయిలో నిర్మించారు. రాజీవ్ కనకాల, యాంకర్ శ్యామల, సునీల్, బ్రహ్మాజీ, అభినవ్ గోమఠం తదితరులు నటించారు. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.. ప్రస్తుతం ఈ ఈచిత్రం విజయవంతంగా నాలుగోవారంలోకి అడుగుపెట్టింది. నాలుగోవారంలో కూడ మంచి కలెక్షన్లు రాబడుతోందిన మేకర్స్ తెలిపారు. ఈ మూవీ ఇప్పటికే పలు ఇతర భాషల్లో కూడ రిలీజ్ అయి అక్కడ ప్రేక్షకుల నుంచి కూడ మంచి స్పందనవస్తోందని తెలిపారు.

# ఓటిటిలో సెన్సేషనల్ రికార్డు



విజయ్ సేతుపతి, సూరి ప్రధాన పాత్రల్లో కోలీవుడ్ దర్శకుడు వెట్రి మారన్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ‘విడుదల పార్ట్1’ తెలుగులో విడుదల పేరుతో, తమిళంలో విడుతలై పేరుతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. యాక్షన్ ఎమోషన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీ ఇటీవల తమిళ,తెలుగు భాషల్లో థియేటర్లలో విడుదలై మంచి సక్సెస్ అందుకుంది. ఈ మూవీ అన్‌కట్ ఫుల్ వెర్షన్‌ను ప్రముఖ ఓటిటి జీ5 మాధ్యమంలో ఆడియెన్స్ ముందుకొచ్చింది. ఈ మూవీ తమిళ వెర్షన్ ప్రస్తుతం జీ5లో భారీస్థాయి వ్యూస్‌తో సెన్సేషనల్ రికార్డు నెలకొల్పింది.. కాగా విడుదల పార్ట్1 మూవీ వేగంగా 100 మిలియన్ స్ట్రీమింగ్‌మినిట్స్ సొంతం చేసుకుంది.. ఈ విషయాన్ని జీ5 తెలిపింది. ఇదిలా ఉండగా తమ సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉండటంతో విడుదల మూవీ మేకర్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విడుదలై పార్ట్2 కూడ త్వరలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.



న్యూ ఫొటో లుక్: షాలిని పాండే

# అప్పట్లో అలా..పిసి ఆసక్తికర వ్యాఖ్యలు

మాజీ మిస్ వరల్డ్ ప్రియాంక చోప్రా అమెరికా ప్రియుడు నిక్ జోనాస్‌ను పెళ్లాడిన సంగతి విదితమే.కాగా పిసి అగ్ర కథానాయికగా బాలీవుడ్‌ను ఏలి ఇపుడు హాలీవుడ్‌లోనూ సత్తా చాటుకుంటోంది..కాగా ఈ జోడీ అనోన్య దాంపత్యం అభిమానుల్లో నిరంతరం స్ఫూర్తి నింపు తోంది..వీరిద్దరి మధ్య దాదాపు పదేళ్ల వయసు వ్యాత్యాసం ఉన్నా ఒకరితో ఒకరు ఒకరికోసం ఒకరు జీవిస్తున్న తీరు ఎన్నో జంటలకు లైఫ్ గోల్స్‌ను సెట్ చేస్తుందనే టాక్ కూడ ఉంది.. తాజాగా వీరి వయసు వ్యత్యాసం గురించి తాజా ఇంటర్వ్యూలో ఓ ఆసక్తికరమైన విషయాన్ని ఆమె ప్రస్తావించింది.. 2000లో లండన్‌లో జరిగిన



మిస్ వరల్డ్ పోటీల్లో విజేతగా నిలిచినపుడు పిసి వయసు17 సంవత్సరాలు.. అదే సమయంలో నిక్ అమెరికాలోని తన ఇంట్లో 7 7 ఏళ్ల వయసులో అందాల పోటీల్లో ఆమె గెలుపును టీవిలో చూశారట.. తన అత్తగారు డెనిస్ జోనాస్ తనతో నాటి వాస్తవ కథను షేర్ చేసుకున్నారని నిక్ ఏడేళ్ల వయసులోనే తన విజయాలను చూశాడని తెలిపింది.. జెన్నిఫర్ హడ్సన్ టాక్ షోలో మాట్లాడిన పిసి తన 17 సంవత్సరాల వయసులో 7 ఏళ్ల యువ నిక్ తనను టివిలో వీక్షించటం వింతగా అన్పించిందని పిసి పేర్కొంది. ఇపుడు ఆమె అత్తగారు మాట్లాడుతూ, నువ్వు 2000లో మిస్ వరల్డ్ పోటీలో గెలిచినపుడు టీవీల్లో చూడటం నాకు గుర్తుంది. మీరు అపుడు లండన్‌లోఉన్నారు.. నేను టెక్సాలో ఉన్నానని అని కూడ చెప్పిందట.. ఇది 22 ఏళ్ల క్రితం జరిగిన ఘటనగా పిసితెలిపింది.. కాగా జోనాస్, పిసి 2018 డిసెంబర్ 1న రాజస్థాన్‌లో హిందూ సాంప్రదాయంలో అలాగే క్రిస్టియన్ వెడ్డింగ్ స్టైల్‌లో వివాహరం చేసుకున్నారు. వీరికి పెళ్లయి నాలుగు సంవత్సరాలైంది.. వీరికి మాల్తీ మేరీ జోనాస్ అనేకుమార్తె ఉంది.. మల్తీ 2021 జనవరిలో జన్మించింది. ఇదిలా ఉండగా కెరీర్ పరంగాచూస్తే పిసి నటించిన ‘సిటాడెల్’ సిరీస్ ఇపుడు ప్రైమ్‌లోస్ట్రీమింగ్ అవుతోంది. ఈ వెబ్‌సిరీస్‌లో రిచర్డ్ మాడెన్ సరసన నదియా సిన్ అనే గూఢచారిగా నటించింది. తదుపరిగా పిసి తన కొత్త ‘రొమ్.కామ్ లవ్ ఎగైన్’ను కోస్టార్ సామ్ హ్యూగన్‌తో కలిసి ప్రచారం చేస్తోంది.. జేమ్స్ సి. స్ట్రాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పిసి భర్త నిక్ జోనాస్ కూడ అతిథి పాత్రలో కన్పించనున్నారు. అంతేకాకుండా ‘హెడ్స్ ఆఫ్ స్టేట్’ చిత్రంలో ప్రియాంక నటించనుంది..

# బేబీ బంప్‌తో గోవా బ్యూటీ

అందాల భామ ఇలియానా డి క్రజ్ త్వరలో తల్లికాబోతున్న విషయం విదితమే. గత నెలలో ప్రెగ్నెన్సీని ఆమె ప్రకటించిన తర్వాత సైలెన్స్‌ను మెయింటెన్ చేస్తున్న ఈ భామ తొలి సారిగా బేబీ బంప్‌ను బహిర్గతం చేసిన ఫొటోలు ఇపుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి.. ఏప్రిల్‌లో తన మొదటి బిడ్డకు ఆహ్వానం పలుకుతున్నానని ఆమె ప్రకటించింది. ఆ తర్వాత ఎలాంటి విషయాలు వెల్లడించలేదు.. ఇపుడు సడెన్‌గా బేబీ బంప్‌తోఉన్న ఫొటోలను షేర్ చేసి అభిమానులకు స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. గర్భంతో తన పూర్తి రూపాన్ని పోస్ట్ చేయటం కూడ మొదటిసారి. కాగా ఈఫోటోలు తన ఇంట్లో ఉన్నపుడు తీసినవి అన్నట్టుగా తెలుస్తోంది..మేకప్ లేకుండా నలుపు రంగు దుస్తుల్లో కన్పించింది. బ్లాక్ డ్రెస్ బేబీ బంప్‌ను హైలెట్ చేసింది. కెమెరా వంక చూస్తే సంతోషంగా కేకలు వేస్తూ బేబీ బంప్‌ను చూస్తూ నవ్వులు చిందిస్తోందీ బ్యూటీ..బంప్ అలర్ట్ అంటూ క్యాప్షన్‌కూడ పెట్టింది..ఇదిలా ఉండగా, ఈ ఫొటోలపై కొందరు ఆమె అందాన్ని ప్రశంసించారు.. మరికొందరు ఇలియానా బిడ్డ తండ్రి గురించి కూడ కామెంట్లు పెట్టారు. కెరీర్ పరంగా చూస్తే ఇలియానా ఇటీవల రాపర్ సింగర్ బాద్షాతోకలిసి ఒక మ్యూజిక్ వీడియోలో కన్పించింది.. తదుపరి రణదీప్ హుడాతో అన్ ఫెయిర్ అండ్ లవ్లీలో ఈ గోవా బ్యూటీ కన్పించనుంది.



# ఫేవరేట్ హీరోయిన్‌తో యంగ్‌హీరో

టాలీవుడ్‌బ్యూటీ కాజల్ అగర్వాల్, యువ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ కలిసి ‘కవచం’, ‘సీత’ వంటి చిత్రాల్లో నటించారు. కాగా యువ హీరో శ్రీనివాస్ డ్యాన్సింగ్‌టాలెంట్, సీనియర్ హీరోయిన్ కాజల్‌తో స్నేహం గురించి చలా చర్చ జరిగింది..కాజల్‌పై తనకున్న క్రష్ గురించి ఇంటర్వ్యూలో శ్రీనివాస్ ఎంతో ఎగ్జయిట్ అవుతూ తన ఫేవరేట్ హీరోయిన్ అని తనంటే టీనేజ్ యువకుడిగా ఎంతో క్రష్ ఉండేదని ఓపెన్‌గానే చెప్పారు. అయితే కాజల్ తనకు శ్రీనివాస్‌మంచి స్నేహితుడు అంటూ స్పష్టంగా చెప్పటం కూడ జరిగింది.. కాగా ఇటీవల బెల్లంకొండతో కాజల్ ముంబైలో ఓ థియేటర్ ప్రాంగణంలో కన్పించింది.. ముంబైలో బెల్లంకొండ శ్రీను నటించిన



ఛత్రపతి (హిందీ) ప్రీమియర్స్‌లో కాజల్ తన హబ్బీ గౌతమ్ కిచ్లూతో కలిసి వచ్చి తనకంటే చాలా చిన్నవాడైన బెల్లంకొండకు శుభాకాంక్షలు చెప్పి ఆశీర్వదించింది.. ముంబై పరిశ్రమలో బెల్లంకొండకు ఇది తొలి చిత్రంగా రాబోతోంది.. కాగా బెల్లంకొండకు హిందీ మార్కెట్‌లో మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయి కాబట్టి అవి మార్కెట్ రేంజ్‌ను పెంచుతాయనటంలో ఎలాంటి సందేహం లేదనే టాక్ విన్పిస్తోంది..

# ‘అన్నీ మంచి శకునములే’ ట్రైలర్

లేడీ డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్ హీరో హీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం‘అన్నీ మంచి శకునములే’.. స్వప్న సినిమా , మిత్ర విందా మూవీస్ సంస్థలపై ప్రియాంక దత్, స్వప్నదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈచిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటికే టీజర్, సాంగ్స్‌తో అందరినీ ఆకట్టుకున్న ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను యంగ్‌టైగర్‌ఎన్టీఆర్ విడుదల చేశారు..ట్రైలర్‌ను పరిశీలిస్తే హీరో,హీరోయిన్ల మధ్య లవ్,



రొమాంటిక్ సీన్స్‌తో పాటు ఫ్యామిలీ యాక్షన్ ఎమోషనల్ అంశాలు బాగున్నాయి..ఇక బ్యాగ్రౌండ్ స్కోర్, విజువల్స్ వంటివి కూడ ఆకట్టుకున్నాయి. మొత్తంగా అన్నీ మంచి శకునములే ట్రైలర్ ఆకట్టుకుంటూ మూవీపై మంచి అంచనాలు పెంచేసింది.. ఈ చిత్రం మే 18న థియేట్లలో భారీగాస్థాయిలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# పిఎస్2 కలెక్షన్ల వర్షం

విక్రమ్, కార్తీ జయం రవి, ఐశ్వరన రాయ్ బచ్చన్, శోభితా దూళిపాళ్ల, త్రిస వంటి అగ్రశ్రేణి తారాగణంతో తెరకెక్కిన పీరియాడికల్ మూవీ పొన్నియిన్ సెల్వన్ 2.. గత ఏడాది రిలీజైన పొన్నియిన్ సెల్వన్1కి సీక్వెల్‌గా వచ్చింది. కాగా పిఎస్2 ఇటీవల రిలీజై బాక్సాఫీసువద్ద మంచి విజయంతో కొనసాగుతోందని మేకర్స్ తెలిపారు. మణిరత్నం ఈచిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కిం చారు.ఈమూవీని లైకా ప్రొడక్షన్స్, మద్రాసు టాకీస్ సంస్థలు ప్రతిష్టాత్మకంగా పాననఇండియన్ రేజ్‌లో భారీ వ్యయంతో నిర్మించాయి.. ఆకటుకునే కథ,కథనాలు, స్క్రీన్‌ప్లేతో ఆడియెన్స్‌ను అలరించేలా మణిరత్నం తీర్చిదిద్దిన ఈమూవీ ప్రస్తుతం అన్ని భాసల్లో మంచి కలెక్షన్లను రాబడుతోందని తెలిపారు. తాజాగా ఈచిత్రం అద్భుతమైన రికార్డును సొంతం చేసుకుంది. ఈ ఏడాది రిలీజ్ అయిన తమిళ సినిమాల్లో పిఎస్2 అత్యధిక కలెక్షన్స్ దక్కించుకున్న సినిమాగా నిలిచింది.. రివ్యూస్ పరంగా కూడ అందరి మన్నలు అందుకుంది.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రాబట్టుకుంటోంది.. దీంతో యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటన చేసింది.



# మళ్లీ ఉత్సాహంగా వరుస ప్రాజెక్టులు

చెన్నై బ్యూటీ త్రిష ఇపుడు ‘పొన్నియిన్ సెల్వన్’ ఫ్రాంచైజ్ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ సక్సెస్‌తో ఆమె మళ్లీ రేసులోకి రాబోతున్నట్టు తెలిసింది.. గతంలో కోవిడ్ కారణంగా పలు కారణాలతో కొంత గ్యాప్ తీసుకున్న ఈ భామ ఇపుడు మళ్లీ సీరియస్‌గా సినిమాలు చేస్తుందని లైనప్ చూస్తేనే తెలుస్తోంది. తాజాగా ఈ భామ చేతిలో నాలు గైదు సినిమాలు ఉన్నాయని తెలుస్తోంది.. ఇదే ఫామ్‌లోపొన్నియిన్‌సెల్వన్ విజయం సాధిం చటం ఆమె కెరీర్‌కు ప్లస్ పాయింట్‌గా నిలుస్తుందనే టాక్ విన్పిస్తోంది.. ప్రస్తుతం రామ్ పార్ట్ 1 , లియో, శత్తురంగ్ వెట్టై2 చిత్రాల్లో నటిస్తోంది. వీటితోపాటు ‘ది రోడ్’ అనే లేడీ ఓరియెంటెడ్ సినిమా చేస్తోంది. నాలుగేళ్ల క్రితం ఇదే వేగంలో సినిమాలు చేసింది. మరలా అలాంటి వేగం నాలుగేళ్లు తర్వాత కన్పిస్తోందని అంటున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ తెలుగులోకూడ బిజీ అయ్యే అవకాశాలున్నాయని తెలుస్తోంది.



11 యేళ్లనాటి దాడి కేసులో..

## బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై వచ్చే నెల కోర్టులో విచారణ



**ముంబయి, మే 14:** పదకొండు సంవత్సరాల క్రితం జరిగిన ఓ దాడి కేసులో బాలీ వుడ్ నటుడు సైఫ్అలీ ఖాన్, మరో ఇద్దరిపై వచ్చే నెల విచారణ జరగనున్నది. ముం బయిలోని ఓహోటల్‌లో దక్షిణాఫ్రికాకు చెం దిన ఓ వ్యాపారవేత్త, అతడి మామపై దాడి జరిగిన విషయం తెలిసిందే. సెక్షన్ 325, సెక్షన్ 25కింద బాలీవుడ్ నటుడు సైఫ్అలీ ఖాన్, అతడిఇద్దరు స్నేహితులు షకీల్‌లడక్, బిలాల్‌అమ్రోయిపై గతనెల 24న అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అభియోగాలు నమోదుచేశారు. ఈ కేసులో వచ్చే నెల 15 నుంచి నిందితులపై విచారణ మొదలు కానున్నదని, ఈ మేరకు వారికి కోర్టు సమన్‌లు జారీ చేసింది. 2012 ఫిబ్రవరిలో ముంబయిలోని ఫైవ్‌స్టార్ హోటల్‌లో సదరు వ్యాపారవేత్త ఇక్బాల్‌మీర్ వర్మకు నటుడు సైఫ్అలీఖాన్ అతడి ఇద్దరు స్నేహితులతో గొడవ జరిగింది.అయితే ఈ కేసులో ఆ ముగ్గరిని పోలీసులు అరెస్టు చేయగా, నిందితులు ఆవెంటనే బెయి ల్‌పై విడుదలయ్యారు. నటుడు సైఫ్అలీఖాన్, అతడి స్నేహితులు తనతో గొడవ పడ్డారని,ఆ క్రమంలోనే సైఫ్అలీఖాన్ తన ముక్కుపై గుద్దడంలో గాయమైందని చేసిన ఫిర్యాదు మేరకు 2012 డిసెంబరు 21న చార్జిషీటు నమోదు చేశారు.

# చీటింగ్‌కేసులో దంపతులకు 12,640 యేళ్ల జైలు

### సంచలన తీర్పువెలువరించిన థాయ్ క్రిమినల్ కోర్టు

**బ్యాంకాక్, మే 14:** పొదుపుపేరుతో ప్రజలను నమ్మించి కోట్లు వసూలుచేసి చివరకు బోర్డు తిప్పేసిన ఒక జంటకు థాయిలాండ్ క్రిమినల్‌కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. సింగపూర్‌స్ట్రెయిట్‌టైమ్స్ ప్రకారం పొదుపుపథకం పేరుతో ఆన్‌లైన్‌లో పోంజీస్కీంద్వారా ప్రజలను మోసం చేసినందుకుగాను దంపతుల్లో ఒక్కొక్కరికీ 12,640 సంవత్సరాలజైలుశిక్ష విధించింది. వాంటనీ తిప్పావెత్; మేతిచన్పా పాంజీ దంపతులు 2019లో ఆన్‌లైన్‌లో పోంజీ స్కీమ్‌ద్వారా మోసానికి పాల్పడ్డారు. తయ దగ్గర సొమ్ములుపెట్టుబడిపెడితే 96శాతం రిటర్నులు ఇస్తామని, స్వల్పకాలంలోనే మిలియనీర్లు కావాలంటే తమ పోంజీ పథకంలో చేరాలని ఫేస్బుక్, ఇతర సోషల్‌మీడియాల్లో ప్రచారం చేసారు. అయితే ఈస్కామ్‌లో దంపతులతోపాటు



మరో ఏడుగురు వ్యక్తులుప్రముఖ పాత్రనుపోషించారు. ఈ దంపతులు 2019 మార్చినుంచి అక్టోబరునెలమధ్యలో తమ స్కీమ్‌నిజం అని నమ్మించేలా పోంజీ పథకం గురించి తెలియజేస్తూ రకరకాల నకిలీ వీడియోలు సోషల్‌మీడియాలో షేర్‌చేసారు. తమ సంస్థ నిజాయితీ గురించి ప్రజలకు తెలియజేస్తూ తరచూ నకిలీ వీడియోలను ఆన్‌లైన్‌లోపోస్టుచేసేవారు.

తమకు వచ్చిన డబ్బులతో ఒక నగల దుకాణం కొన్నామంటూ రకరకాల బంగారు ఆభరణాలను ధరించి వీడియోలు షేర్‌చేసారు. నగలు దుకాణం మాత్రమేకాదు నగలు కూడా నకిలీవేనని తేలింది. అది జ్యూయెలరీషాప్ కాదు ఇది ఆఫీస్‌లోని ఒకగదినే జ్యుయలరీ షాప్‌గా తయారుచేసారు.నగలషాప్ అనుకునే విధంగా నకిలీ వీడియో తయారుచేసారు. దీనితో సుమారు 2500మందికిపైగా ఈ స్కీమ్‌లోచేరారు. సుమారు 51.3 మిలియన్ డాలర్లు పెట్టుబడులు వచ్చాకి ఈ దంపతులు బోర్డుతిప్పేసారు. దీనితో ఇన్వెస్టర్లు పోలీసులకు ఫిర్యాదులుచేసారు. వీరిపై కేసునమోదుచేసి దర్యాప్తుచేసి నిందితులను అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరిచారు. విచారణజరిపిన థాయిలాండ్‌క్రిమినల్‌కోర్టు వీరికి 12,640 ఏళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది.

నిందితులు తమ నేరాన్ని అంగీకరించడంతో ఈ శిక్షను 5056 ఏళ్లకు తగ్గించింది. అయితే వాంటనీ తిప్పావెత్; మేతిచిన్నపాంజీ దంపతులు థాయిలాండ్ చట్టంప్రకారం ఒక్కొక్కరు 20 ఏళ్లమాత్రమే జైలుశిక్ష అనుభవిస్తారని తెలుస్తోంది.

# పేట్రియాట్ రక్షణ వ్యవస్థలతో రష్యా క్షిపణుల కూల్చివేత

**క్యీవ్, మే 14:** రష్యాతో యుద్ధంచేస్తోన్న ఉక్రెయిన్‌కు ఆయుధసాయం అందిస్తున్న అమెరికా ఇపుడు ఉక్రెయిన్‌కు పేట్రియాట్ అనే గగనతల రక్షణ వ్యవస్థను పంపించింది. ఈ రక్షణ వ్యవస్థను ధ్వంసంచేసేందు రష్యా తీవ్రంగా యత్నించి విఫలం అయింది. పేట్రియాట్రిక్ వ్యవస్థలపై దాడికి హైపర్‌సోనిక్ క్షిపణులనుప్రయోగించి విఫల మయింది. రష్యాప్రయోగించిన హైపర్‌సోనిక్ క్షిపణులను పేట్రియాట్‌వ్యవస్థలతో ఉక్రెయిన్ కూల్చివేసింది. అమెరికా నుంచి ఈక్షిపణి వ్యవస్థ ఉక్రెయిన్ దళాలకు అందిన కొద్ది రోజుల్లోనే విజయవంతంగా వినియోగించింది. రాజధాని క్యీవ్ వెలుపల మొహరించిన పేట్రియాట్ వ్యవస్థనుంచి వెలువడిన సంకేతాని పసిగట్టిన రష్యా సైన్యం వీటిపై కింజల్ హైపర్‌సోనిక్ క్షిపణులను గురిపెట్టిందని అమెరికా దళాలు వెల్లడించాయి. రాడార్ రాబోతున్న ముప్పును ముందుగానే గ్రహించింది. తక్షణమే ఈక్షిపణులను మైకలోవ్‌ప్రాంతంలో పేట్రియాట్ ఇంటర్‌సెప్ట్ మిసైల్స్ అడ్డగించాయి. మే 4న ఈ ఘటన జరిగిందని ఉక్రెయిన్ వైమానికదళ కమాండర్ స్వయంగాప్రకటించారు. పెంటగాన్ ప్రెస్ కార్యదర్శి బ్రిగేడియర్ జనరల్ పాట్రిక్‌రైడర్ మాట్లాడుతూ ఉక్రెయిన్ పేట్రియాట్ వ్యవస్థతో కింజల్ క్షిపణిని అడ్డుకుందనితెలిపారు. అమెరికా సరఫరాచేసిన పేట్రియాట్‌క్షిపణులు గతనెలలో ఉక్రెయిన్‌కు చేరాయి. వీటితో తమ గగనతలం సురక్షితమని క్యీవ్ వెల్లడించింది. యుద్ధవిమానాలు, ప్రత్యర్థి క్షిపణులను లక్ష్యంగాచేసుకుని



దాడినిచేస్తాయి. ఇటీవలికాలంలో రష్యా విచక్షణారహితంగా క్షిపణులతో విరుచుకుపడి ఉక్రెయిన్‌లోని వివిధ నగరాలను ధ్వంసంచేస్తున్న సంగతి తెలిసిందే. విద్యుత్, తాగునీటిసౌకర్యాలపైనే దాడులుచేస్తోంది. పేట్రియాట్ క్షిపణి వ్యవస్థ ఇపుడు సుదూర లక్ష్యాలను గుర్తించేందుకు శక్తివంతమైన రాడార్లతో ఉంది. బాలిస్టిక్ క్షిపణులతోపాటు శక్తివంతమైన ఆయుధాలను అడ్డగించే సామర్థ్యం వీటికి ఉంది. కానీ రాడార్ సంకేతాలతో పేట్రియాట్ వ్యవస్థను శతృవులు గుర్తిస్తాయి. క్రెమ్లిన్‌ప్రతినిధి అయిన దిమిత్రి పెస్కోవ్ గతంలోనే తమకు పేట్రియాట్ క్షిపణి వ్యవస్థ ధ్వంసలక్ష్యమని చెప్పారు. ఉక్రెయిన్‌కు అమెరికా ఒకటి, జర్మనీ మరోటి పేట్రియాట్ వ్యవస్థలను పంపించింది.



## మహారాష్ట్రలో 100% అవినీతి ప్రభుత్వం

### కర్ణాటక తరహాలోనే ఎంవిఎ భారీ విజయం ఖాయం

### థాకరే వర్గం నేత సంజయ్‌రౌత్

**ముంబయి, మే 14:** కర్ణాటకలో 40శాతం కమీషన్ల ప్రభుత్వం నడిచిందని ఆరోపణలు వస్తే ప్రస్తుతం మహారాష్ట్రలో 100శాతం అవినీతి నడుస్తున్న ప్రభుత్వం కొనసాగుతోందని ఉద్ధవ్‌థాకరే శివసేన వర్గం నేత సంజయ్‌రౌత్ ప్రకటించారు. ఎంవిఎ కూటమినేత ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్‌ను ఆయన నివాసంలో కలిసిన అనంతరం సంజయ్‌రౌత్ మీడియాతోమాట్లాడారు. 11నెలల ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం రాష్ట్రంలో అవినీతిని పెంచి పోషిస్తోందని, సుప్రీంకోర్టు తీర్పు ఎంవిఎకు ఊరటనిచ్చిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అవినీతిమయం అయిందని, ఖచ్చితంగా ఓటమి ఖాయం అని తెలిపారు. రానున్న రోజుల్లో వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సీట్ల వాటాలను కూడా చర్చిస్తుందన్నారు. కేవలం కాంగ్రెస్ మాత్రమే కాదని, దేశంలో మొత్తంప్రతిపక్షం విజయం సాధించినట్లయిందని సంజయ్‌రౌత్ కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపట్ల వ్యాఖ్యలుచేసారు. కర్ణాటకలో శతాధిక వర్ష పార్టీ విజయం సాధించినట్లే మహారాష్ట్రలో కూడా మహావికాస్ అగాడి భారీ మెజార్టీతో గెలుస్తుందని జోస్యం చెప్పారు.



## మహారాష్ట్రలో ఇరువర్గాల ఘర్షణ ఒకరు మృతి, 8 మందికి గాయాలు

**ముంబయి, మే 14:** మహారాష్ట్రలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పరస్పరం రాళ్లు రువ్వుకోవడంతో ఒకరు మృతి చెందగా, 8 మంది గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. గాయపడిన వారిలో ఇద్దరు పోలీసులు కూడా ఉన్నారు. అకోలా జిల్లాలోని ఓల్డ్‌సిటీలో ఈ ఘర్షణలు చెలరేగాయి. పరిస్థితులు మరింత దిగజారకుండ జిల్లా అధికార యంత్రాంగం ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించింది. అకోలా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సందీప్ ఘఘే తెలిపారు. చనిపోయిన వ్యక్తిని 40 ఏళ్ల విశాల్ గైక్వాడ్‌గా గుర్తించారు.ఎలక్ట్రీషియన్‌గా పనిచేసే విశాల్ రాళ్లదాడిలో తీవ్రంగా గాయపడి దుర్మరణం చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఘర్షణ జరిగిన ఇరువర్గాలతో చనిపోయిన వ్యక్తికిఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఇప్పటివరకు ఈ ఘటనతో సంబంధం ఉన్న 26 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

### దేశభక్తితో ఉన్నందుకు శిక్ష : సిబిఐ తనిఖీలపై సమీర్ వాంఖడే



**న్యూఢిల్లీ, మే 14:** దేశభక్తితో ఉన్నందుకు సిబిఐ దాడుల రూపంలో బహుమతి లభించిందని మాదకద్రవ్యాల నిరోధకశాఖ మాజీ అధికారి సమీర్ వాంఖడే పేర్కొన్నారు. షారుఖ్‌ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్ డ్రగ్స్ కేసులో అరెస్టయిన సమయంలో రూ.25 కోట్లు డిమాండ్ చేసినట్లు సమీర్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన నివాసంపై సిబిఐ దాడులు నిర్వహించింది. దీనిపై సమీర్ స్పందిస్తూ తన భార్యాబిడ్డలతో ఇంట్లో ఉన్నప్పుడే 18 మంది అధికారులు వచ్చి తనిఖీలు చేశారని వెల్లడించారు. 18 మంది సిబిఐ అధికారులు నా ఇంట్లో 12 గంటలపాటు తనిఖీలు చేశారు. ఆ సమయంలో నా భార్య పిల్లలు ఇక్కడే ఉన్నారు. వారికి రూ.23,000 నగదు, కొన్ని ఆస్తి పత్రాలు దొరికాయి. ఆ ఆస్తులు నేను సర్వీసులో చేరడానికి ముందే లభించాయి అని వాంఖడే పేర్కొన్నారు. ఈ దాడుల సమయంలో సిబిఐ తన భార్య క్రాంతి వదన నుంచి ఫోన్‌ను తీసుకొన్నట్లు వివరించారు. దీంతోపాటు నా సోదరి యాస్మిన్ ఇంటి నుంచి రూ.28,000, నా తండ్రి ఇంటి నుంచి రూ.28,000, నా మామయ్య ఇంటి నుంచి 1,800 రికవరీ చేశారన్నారు. ఆర్యన్‌ఖాన్ కేసులో లంచం డిమాండ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న వాంఖడేతో సహా మరో ముగ్గురు అధికారులకు సంబంధించిన 29 చోట్ల సిబిఐ తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలు ముంబయి, ఢిల్లీ, రాంచీ, కాన్పూర్‌లో జరిగాయి.

## బిజెపి ఒత్తిళ్లు, డబ్బు ప్రభావమే నా ఓటమికి కారణం

### మాజీ సిఎం జెగదీశ్ షెట్టార్

**న్యూఢిల్లీ, మే 14:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి జగదీశ్‌షెట్టార్ బిజెపినుంచి రాజీనామాచేసి కాంగ్రెస్ టికెట్‌పై పోటీచేసి ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో డబ్బులు, ఒత్తిళ్ల కారణంగానే తాను హుబ్లి ధార్వాడ్ సెంట్రల్ నియోజకవర్గంలో ఓటమి చవిచూసానన్నారు. లింగాయత్‌లలో మంచి పలుకుబడి కలిగిన షెట్టార్ బిజెపి అభ్యర్థి మహేశ్ తెంగినాకాయ్‌పై 34 వేల ఓట్ల ఆధిక్యతతో ఓటమి చవిచూసారు. అయితే తాను బిజెపికి రాజీనామా చేసిన కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఆపార్టీకి లింగాయత్ ఓటుబ్యాంకు ఎంతో సహకరించిందని, కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో 20 నుంచి 25 స్థానాల్లో విజయానికి మార్గం వేసిందన్నారు. ప్రత్యర్థి ఎన్నికల్లో ఒక్కొక్కరికి రూ.500, రూ.1000 నోట్లు పంపిణీచేసారన్నారు. గడచిన ఆరు ఎన్నికల్లో తాను ఎప్పుడూ సొమ్మును వినియోగించలేదన్నారు. ఎప్పుడూ ఓటర్లకు డబ్బులు ఇవ్వలేదన్నారు. మొట్టమొఆదటిసారి తన నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి కరెన్సీనోట్లు ఓటర్లకు ఎరవేసారన్నారు. గడచిన వారం రోజులనుంచి కాంగ్రెస్ పార్టీ 130 నుంచి 140స్థానాల్లో గెలుస్తుందని ముందుగానే చెప్పానన్నారు. ప్రజలనుంచి మంచి స్పందన వచ్చిందని, ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత



అండర్‌కరెంట్‌గా ఉందని అన్నికులాలకు చెందిన ప్రజలు కూడా తనకు ఓటువేసేందుకు కృషిచేసారన్నారు. కాంగ్రెస్, జగదీశ్‌షెట్టార్ భారీ మెజార్టీతో గెలుస్తారనే భావించామన్నారు. ఎన్నికల్లో డబ్బుపంపిణీ ఎంతో ప్రభావిం చూపిస్తుందని అదే తన ఓటమికి కీలకంగా మారిందన్నారు. తనను ఓడించేం దుకు బిజెపి ఎంతో శ్రమించిందని, మొత్తం నేతలందరూ జగదీశ్‌షెట్టార్‌నే టార్గెట్ చేసారని చెప్పాడు. నన్ను ఓడించాలని బిజెపిచూస్తే మొత్తం రాష్ట్రంలోనే ఓటమి పాలయిందని మాజీ సిఎం చెప్పారు. తనను కించపరిచి అవమానించినందునే తాను పార్టీకి దూరం అయినట్లు చెప్పారు. అయితే బిజెపి మాజీ సిఎం యెడియూరప్ప మాత్రం షెట్టార్ పార్టీ మారి తప్పుచేసారని చెప్పడం ఎంతమాత్రం సరికాదన్నారు. ఆయనకు రాజ్యసభ సభ్యత్వం ఇస్తామన్నామని, కేంద్ర మంత్రిని చేయాలన్న లక్ష్యంతో హైకమాండ్ ఉందని, అమిత్‌షా స్వయంగా మాట్లాడారని అన్నారు. అయినా కూడా షెట్టార్ పార్టీ మారి పోటీచేసి ఓటమి ఎదుర్కొనాల్సి వచ్చిందని గుర్తు చేసారు.

## భర్తను హత్యచేసి అతడిపైనే పుస్తకం

**వాషింగ్టన్, మే 14:** భర్తను చాలా తెలివిగా ప్లాన్ చేసి చంపేసింది. ఆ తర్వాత భర్తను కోల్పోయిన స్త్రీ ఎలా లైఫ్‌ని లీడ్ చేసేందుకు ఇబ్బంది పడిందో వివరిస్తూ ఓపుస్తకం రాసింది. తాను ఎంతగానో తన భర్తను మిస్సవుతున్నట్లు ఆ పుస్తకంలో కలరింగ్ ఇచ్చింది. ఆ పుస్తకం తనలాంటి ఆడవాళ్లకు ఓదార్పు అందిస్తుందని



చెప్పింది. అమెజాన్‌లో ఈ పుస్తకాన్ని మంచి ప్రమోషన్ ఇచ్చి మరీ సేల్స్ చేసింది. తీరా పోలీసులు అసలు నిందితుడు ఎవరో తెలుసుకుని కంగు తిన్నారు. ఈ ఘటన అమెరికా చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే కౌరీ డార్బెన్ రిచిన్స్ అనే మహిళ తన భర్త ఎరిక్ చనిపోయాడంటూ ఓ రోజు రాత్రి అకస్మాత్తుగా పోలీసులకు ఫోన్ చేసింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కూడా అతడు మరణించినట్లు ధృవీకరించారు. పోలీసులు కూడా సహజ మృతిగానే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే పోస్టుమార్టంలో ఫెంటానిల్ అనే డ్రగ్ ఓవర్ డోస్ వల్లే చనిపోయినట్లు తేలింది. దీంతో పోలీసులు చాలా రహస్యంగా ఈ కేసును విచారించడం ప్రారంభించారు.సదరు జంటకు ముగ్గురు పిల్లలుకూడా. తన భర్త మరణించిన ఒక ఏడాది తర్వాత ఓ పుస్తకాన్ని సైతం ప్రచురించింది. ఇది ప్రియనమైన వ్యక్తిని కోల్పోయిన కష్టమైన అనుభవం నుంచి పిల్లలను సున్నితంగా మార్గనిర్దేశం చేసేలా భరోసాఇచ్చే పుస్తకం అని అమెజాన్‌లో వివరణ ఇచ్చింది. ఇదిలా ఉండగా ఆ రోజు రిచన్స్ భర్త చనిపోయే రోజు రాత్రి ఆ ఇద్దరు ఇంటిలో వాలంటైన్స్ డే వేడుకలు జరుపుకున్నారు. ఆ తర్వాత కొద్దిసేపటికే భర్తలో చలనం లేదని, అందుకోసం రకరకాలుగా ప్రయత్నించినా ఫలితం కనిపించలేదని పోలీసు లకు కాల్ చేసింది. ఆరోజు అతను మిక్స్‌డ్ వోడ్కా డ్రింక్ తీసుకున్నాడని పోస్ట మార్టం రిపోర్ట్‌లో తేలింది.అంతకు మునుపు మూడురోజుల ముందే రిచన్స్ హైడ్రోకోడోన్ మాత్రలు కొనుగోలు చేసినట్లు తేలింది. అలాగే వైద్యుల కూడా పోస్టుమార్టంలో ఎరిక్‌అయిదు రెట్లు హైడ్రోకోడోన్ అనే ప్రాణాంతక మందులు సేవించినట్లు తెలిపారు.దీంతో పోలీసులు ఎరిక్ మరణించి ఏడాది తర్వాత పక్కాగా సాక్ష్యాధారాలను సేకరించి మరీ ఎరిక్‌ను అరెస్టు చేశారు. అంతేగాదు రిచిన్స్ తన భర్త చనిపోయిన తర్వాతరోజే తనస్నేహితులకు పెద్ద పార్టీ కూడా ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. తదితర ఆధారాలతో రిచన్స్ తన భర్తను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు.

## నేను దేశానికి ప్రాతినిధ్యం వహించే సమయానికి నువ్వు పుట్టలేదు


### ఆర్మీ అధికారికి ఇమ్రాన్ కౌంటర్

**ఇస్లామాబాద్, మే 14:** అల్‌ఖదీర్ ట్రస్ట్ అవినీతి కేసులో అరెస్టయిన పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు ఇస్లామాబాద్ హైకోర్టులో ఊరట లభించిన విషయం తెలిసిందే. ఆయనకు రెండు వారాల బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలై ఇంటికి చేరుకున్నారు. మూడు వేర్వేరు కేసుల్లో ఆయనకు తాత్కాలిక ఉపశమని లభించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అవినీతి నిరోధక సంఘం కస్టడీ నుంచి విడుదలైన తర్వాత జాతిని ఉద్దేశించి ఇమ్రాన్ తొలిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా సైన్యంపై ఇమ్రాన్ తొలిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా సైన్యంపై ఇమ్రాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని పూర్తిగా గందరగోళంలో పడేయకుండా సొంతంగా పార్టీని ఏర్పాటు చేసి రాజకీయాల్లోకి రావాలని ఎద్దేవా చేశారు. తన పార్టీని నాశనం చేయడానికి సైన్యం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. సైన్యం చర్యలు ఇప్పటికే దేశాన్ని విపత్తు అంచుకు తీసుకొచ్చాయని, ఇప్పటికైనా పాకిస్తాన్ తెహ్రిక్ ఇ ఇన్సాఫ్ వ్యతిరేక విధానాన్ని సమీక్షించుకోవాలని సూచించారు. అలాగే తనను కపటవేషధారి అంటూ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ మేజర్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదురి చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. నేను



చెప్పేది వినండి డిజి నేను ప్రపంచంలో నా దేశానికి ప్రాతినిథ్యం వహించి మంచి పేరు సంపాదించినప్పుడు మీరు ఇంకా పుట్టలేదు. కపటవేషధారి అని, ఆర్మీ వ్యతిరేకి అని మాట్లాడినందుకు మీరు సిగ్గుపడాలి. మిలిటరీ మీడియా విభాగం ఐఎస్‌పిఆర్ ఎప్పుడూ అలాంటి మాటలు చెప్పలేదని అన్నారు. మీరు రాజకీయాల్లోకి ఎందుకు రాకూడదు. సొంత పార్టీ ఎందుకు పెట్టుకోకూడదు. ఇంత పనికిమాలిన ఆరోపణలు చేసే హక్కు నీకు ఎవరు ఇచ్చారు. నేను చేసినంతగా సైన్యానికి ఎవరు హాని చేయలేదని చెప్పడానికి సిగ్గు ఉందా? మీరు మమ్మల్ని చితకబాదారు. తాను ప్రధానిగా ఉన్నప్పుడు పాకిస్థాన్ ఆర్మీ ఇమేజ్ బాగానే ఉందా? లేదా? అప్పుడు ప్రజలు సైన్యాన్ని ఇష్టపడ్డారు. ఒక ఆర్మీ చీఫ్ నాకు వెన్నుపోటు పొడిచి పాకిస్తాన్‌లోని అత్యంత అపఖ్యాతి పాలైన అవినీతిపరులను అధికారంలోకి తీసుకువచ్చినప్పుడు ప్రజలు సైన్యాన్ని విమర్శించడం ప్రారంభించారు అని ధ్వజమెత్తారు.

## రూ.24 కోట్ల విలువైన నిషేధిత విదేశీ సిగరెట్లు స్వాధీనం



**ముంబయి, మే 14:** ముంబయిలోని ఒక గోదామునుంచి పంపిణీకి సిద్ధంగా ఉంచిన 24 కోట్ల విలువైన నిషేధిత విదేశీ సిగరెట్లను డిఆర్ఐ అధికారులు స్వాధీనంచేసుకున్నారు. మొత్తం 1.2 కోట్ల సిగరెట్లను స్వాధీనంచేసుకున్నట్లుప్రకటన జారీచేసింది. వీటిని ఇతర ప్రాంతాలకు అక్రమంగా స్మగ్లింగ్‌చేసేందుకు వీలుగా గోదాములనుంచి రవాణాకు సిద్ధంచేస్తున్న సమయంలో కీలక సమాచారం చేరడంతో డిఆర్ఐ దాడులుచేసి స్వాధీనంచేసుకుంది. ఆర్షియా ఫ్రీట్రేడ్ వేర్‌హౌసింగ్‌ఝోన్‌వద్ద అన్ని క్లియరెన్సులకోసం ఉంచినట్లు తేలింది. ఈ కంటైనర్‌పై సమాచారం అందినప్పటినుంచి నిరంతర నిఘాను ఉంచింది., కంటైనర్ నవ్‌షేవా పోర్టునుంచి బయలుదేరి ఒక ప్రైవేటు గోడౌన్‌కు వెళ్లిందని, ఆ గోడౌన్ అర్షియా ఎఫ్‌టిడబ్ల్యుజడ్‌పరిధిలోనిదని తేల్చారు. వెంటనే గోడౌన్ వద్ద డిఆర్ఐ అధికారులు కంటైనర్‌ను పట్టుకుని మొత్తం సీజ్‌చేసారు. 40 అడుగుల కంటైనర్ మొత్తం విదేశీ తయారీ సిగరెట్లతో నిండి ఉంది. దేశంలో దిగుమతిపై వీటికి నిషేధం ఉంది. భారత ప్రమాణాలకు అనుగుణంగా లేనందున వీటిపై ఆంక్షలు విధించినట్లు డిఆర్ఐ అధికారులు చెప్పారు. కంటైనర్‌నుంచి అన్‌లోడ్‌చేసి వాటిని క్లియరెన్స్‌చేసిన పత్రాలరూపంలో వాటిని స్మగ్లింగ్‌చేసేందుకు సిద్ధంచేసినట్లు తేలింది. ఈ గౌడోన్‌లో ఇప్పటికే అందుకు సంబంధించిన ఉత్పత్తులను సిద్ధంచేసారు. మరోచోట దాడుల్లో 13 లక్షల విదేశీ సిగరెట్లను స్వాధీనంచేసున్నారు. ఇదే సిండికేట్ వీటిని విదేశాలనుంచి దిగుమతులుచేసుకుని స్మగ్లింగ్‌చేస్తోంది. వీటిని కంపెనీకి చెందిన మరో గోడౌన్‌లో సిద్ధంచేసినట్లు డిఆర్ఐ ప్రకటన విడుదలచేసింది.

## నెక్స్ట్ ప్రధానిని ప్రజలే నిర్ణయిస్తారు: ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, మే 14:** కర్ణాటకలో కాంగ్రెస్ భారీ విజయం సాధించడంతో నెక్స్ట్ ప్రధాని రాహుల్‌గాంధీ అని జోస్యం చెబుతున్నారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా. దాన్ని నిర్ణయించేది ప్రజలేనని ప్రియాంకగాంధీ వాద్రా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో రావడం మా బాధ్యతను మరింత పెంచింది. మేము కొన్ని హామీలతో ప్రజల వద్దకు వెళ్లాం, ముందు వాటిని నెరవేర్చాలన్నారు. ముందుగా ప్రజల కోసం పనిచేయాలి. ఆ తర్వాత ఏం జరుగుతుందో వారే చెబుతారని అన్నారు. అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేలా ప్రతిపక్షాలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యలపై మాట్లాడని వాళ్లను, ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నించే రాజకీయాలు ఇకపై దేశంలో పనిచేయమన్నారు. అలాంటిదే హిమాచల్‌లో కూడా చూశామని అన్నారు. కన్నడ ప్రజలు తమ సమస్యలపై చర్చలు జరిపి పరిష్కారాన్ని కనుగొనే వారినే కావాలనుకుంటున్నారని అన్నారు. ఇదిలా ఉండగా ఈ ఎన్నికల ఫలితాలు ప్రధాని మోడీకి వ్యతిరేకమని చెప్పేందుకు సంకేతమని కాంగ్రెస్ సిద్ధరామయ్య అన్నారు. వచ్చే యేడాది లోక్‌సభ ఎన్నికలకు ఇది మైలురాయి అవుతుందన్నారు. బిజెపియేతర పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి బిజెపిని ఓడించేలా చూస్తామని, రాహుల్ గాంధీనే నెక్స్ట్ ప్రధాని అవుతారని భావిస్తున్నా అని సిద్ధరామయ్య అన్నారు. ఈ మేరకు ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ పేదలకు కాంగ్రెస్ అండగా నిలుస్తోందన్నారు. కర్ణాటకలో పేదలు క్రోనీ క్యాపిటలిస్టులను ఓడించారు. నాకు బాగా నచ్చిన విషయం ఏమిటంటే మనం ద్వేషంతో యుద్ధం చేయలేదు. ప్రేమతో ఎన్నికల్లో పోరాడామని అన్నారు. కాగా కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 224 సీట్లకు గాను కాంగ్రెస్ 135 సీట్లు గెలుచుకోగా, బిజెపి 66 స్థానాలు గెలుచుకుంది.

# ప్రపంచదేశాల్లో 68.82 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 68.74 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 14:** ప్రపంచదేశాల్లో మహమ్మారివైరస్ ఇప్పటికీ కనిపిస్తూనే ఉంది. చిన్న దేశాల్లో అయితే ఈ ఉప వేరియంట్లు మరింతగా సతమతం చేస్తున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.82 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 68.74 లక్షలమందిచనిపోయారు. మరో 38,994 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.06కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్ల మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.56 లక్షలమంది చనిపోయారు. మరో 6300 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.20 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6318 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.44 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.70 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.45 లోలమంది చనిపోయారు. మరో 15,617 మందిపరిస్థితి విషమించింది.రికవరీలు 20.08 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్కోల మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమంది చనిపోయారు. మరో 10,122 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,15,965 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితుల్లో 2,58,750 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,78,187 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,611 మంది చనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా ఉంటే మరో 1,39,7823 మంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1272, మృతులు 3

## దేశంలో మొత్తం బాధితులు 4,49,80,674

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1272 కేసులు



నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,80,674కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,33,389మంది కోలుకోగా 15,515మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,770చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,328కి చేరగా,80,18,819మంది వరకు కోలుకున్నారు. 1,48,542మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,03,223కి చేరింది.అందులో 68,27,079మంది కోలుకున్నారు. 71,893మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,739కి చేరింది.అందులో 40,47,022 మంది కోలుకున్నారు. 40,353మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,280కి చేరింది. అందులో 35,71,677 మంది కోలుకున్నారు. 38,075 మంది మరణించారు.



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న ఏపిజెఎసి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు

## ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లించేవరకు ఉద్యమం ఆగదు

### ఏపి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు

**హిందూపురం, మే 14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులకు రావాల్సి న వేల కోట్ల బకాయిల చెల్లింపులో అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరికి వ్యతిరేకంగా ప్రాంతీయ సదస్సు లతో ఉద్యమాలు చేస్తున్నామని ఏపి జెఎసి అమ రావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఆదివారం సత్యసాయి జిల్లా హిందూపురం రెవెన్యూ కార్యాలయంలో జెఎసి నాయకులతో సమావేశమైన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ప్రభుత్వంపై వత్తిడి తెచ్చే కార్యక్రమంలో భాగంగా మూడవ దశ ఉద్యమం జరుగుతోందన్నారు. ప్రాంతీయ సదస్సు లకు శ్రీకారం చుట్టామని ఇటీవల శ్రీకాకుళంలో నిర్వహించగా రెండవది ఈ నెల 17న ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యోగుల సదస్సు ను అనంతపురంలో ఏర్పాటు చేశామ న్నారు. జూన్ 8న గుంటూరులో, మరో నాలుగు చోట్ల సదస్సు లు జరుపుతామన్నారు. మాకు 2018 నుండి రావాల్సి న డిఎలపై ప్రభుత్వం లెక్కలు కూడా చూపడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరెండర్ లీవ్‌ల నుండి 2 వేల కోట్ల రూపాయలు, రెండు డిఎలకు 3 వేల కోట్లు జిపిఎఫ్‌లో పడాల్సి వుందన్నారు. పెన్షనర్లకు 1800 కోట్ల బకాయిలు వున్నాయని, 11వ పిఆర్‌సి ఒప్పందం ఇంత వరకు నెరవేరలేద న్నారు. 62 ఏళ్ల సర్వీసును కొన్ని విభాగాల ఉద్యోగులకు మాత్రమే పెంచి ప్రభుత్వం అస్పష్టవైఖరి పాటిస్తోందన్నారు.

సిపిఎస్ రద్దు ఎందుకు చేయడంలేదన్న ప్రశ్నకు ఇంతవరకు సమాధానం లేదన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యో గులకు జీతాలు పెంచలేదన్నారు. ఏపిఎన్‌జిఒ జెఎసి తమ ఉద్యమానికి మద్దతు ఇస్తామని చెప్పిందన్నారు. ఉద్యమ కార్యా చరణలో భాగంగా 175 మంది ఎమ్మెల్యేలు, 25 మంది ఎంపిలను కలిసి ఉద్యోగుల సమస్యలను వివరిం చడం జరుగుతుందన్నారు. తదుపరి ఛలో విజ యవాడ కార్యక్రమం చేస్తామన్నారు. ఈ సమా వేశంలో సత్యసాయి జిల్లా జెఎసి అధ్యక్షులు మైనుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

### ఆరు గురు మహిళలు దుర్మరణం,ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో మహిళ మృతి, 6గురికి తీవ్ర గాయాలు, తాళ్ళరేవు మండలంలో ఘటన

**యానం, మే 14, ప్రభాతవార్త:** ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్ళరేవు మండలంలో ఆది వారం మధ్యాహ్నం 2.45 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమా దంలో ఆటోలో ప్రయాణిస్తున్న 13 మంది ప్రయాణికుల్లో 6గురు మహిళలు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మిగతా ఏడుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. వీరిని కాకి నాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అందులో ఓ మహిళ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొం దుతూ మృతిచెందింది. కోరంగి పోలీసులు ప్రత్య క్షంగా చూసి తెలిపిన వివరాల ప్రకారం ఆటోలో ప్రయాణిస్తున్న 13 మంది మహిళలు పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతమైన యానం ప్రాంతానికి చెందిన వారు. ఆటోలో కోరంగి పరిధిలోని ఎపెక్స్ రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలో పనిచేసేందుకు ప్రతీరోజూ లాగే ఉదయం బయ లు దేరి వెళ్లారు. అయితే ఉదయం షిఫ్ట్ పని పూర్తి చేసుకుని మధ్యాహ్నం 2గంటల సమయం లో తిరిగి బయలు దేరారు. కంపెనీలో పని ముగించుకుని ఆటోలో బయలు దేరిన 15 నిమిషాల వ్యవధిలోనే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఎపెక్స్ కంపెనీ నుంచి 250 మీటర్ల దూరంలో ఉన్న సుబ్బారాయిని దిబ్బ వద్ద యానం నుంచి కాకినాడ వైపుగా ఎదురుగా







వసు_న్న మోజో ట్రావెల్స్‌కు చెందిన ఓ ప్రైవేట్ బస్సు వేగంగా వచ్చి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమా దాన్ని ముందుగానే ఊహించిన ఆటో డ్రైవర్ గిడ్డి వెంకటేశ్వరరావు భయాందోళనకు గురై ఆటో లోంచి ఒక్కసారిగా దూకేశాడు. బస్సు అత్యంత వేగంగా రావడంతో అదుపు తప్పి ప్రక్కనే ఉన్న రైలింగ్ను ఢీకొట్టి సగం వరకు ఈడ్చుకు పోయింది.

ఈ ఘటనలో ఆటో నుజ్జు నుజ్జైంది.ఆటోలో ప్రయాణిసు_న్న ఆరుగురు మహిళలు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మహిళల శరీర భాగాలు చెల్లా చెదురుగా పడి మృతదేహాలు గుర్తించలేని స్థితిలో ఉన్నాయి. పలువురు మహిళలు రక్తపు మడుగులోనే మృత్యువాత పడా_ రు. ప్రమాద తీవ్రతకు మాంసపు ముద్_ లు ఎగిరిపడటంతో స్థానికులు భయపడ్డారు.జాతీయ రహదారి కాస్త రక్తసిక్తంగా మారింది.

మహిళా కూలీల వస్తువులు, క్యారేజీల ఆధారంగా కొంతమంది మహిళలను గుర్తించ గలిగారు.ఆటోలో ప్రయాణి సు_న్న 7గురుకి తీవ్ర గాయాలయ్యాయి. ఇదిలా ఉండగా యానం ఫరంపేటకు చెందిన ఆటతో డ్రైవర్‌కు ఈ ప్రమాదంలో ఒక్క గాయం కూడా కాకపోవడం గమనర్హం. ఈ దుర్ఘటనలో యానం కొత_ బస్టాండ్కు చెందిన కర్రి పద్మ (39), కర్రి పార్వతి (42), ఫ్రాన్స్ తిప్పకు చెందిన బొక్కా అనంతలక్ష్మి (47), వెంకట్‌నగర్‌కు చెందిన చింతపల్లి జ్యోతి (38), కురసాంపేటకు చెందిన నిమ్మకాయల వెంకటలక్ష్మి (54), మెట్టకుర్రుకు చెందిన శేశెట్టి వెంకటలక్ష్మి (41)లు సంఘటనా స్థలంలోనే అక్కడికక్కడే మృతిచెందారు. కాకినాడ ప్రభుత్వాసుపత్రికి 7గురిని తరలించగా అక్కడ ఫ్రాన్స్ తిప్పకు చెందిన గూడపనేటి సత్యవేణి(35) చికిత్స పొందుతూ మృతిచెం దింది. ప్రమాదంలో ఫ్రాన్స్ తిప్పకు చెందిన మల్లాడి గంగాభవానీ,రక్షా వెంకటేశ్వరమ్మ, కురసాంపేటకు చెందిన ఓలేటి లక్ష్మీ, యానంకు చెందిన నోట్ల సత్యవతిలకు తీవ్ర గాయాల య్యాయి. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ప్రస్తుతం వీరు చికిత్స పొందుతున్నారు. సం ఘటనా స్థలానికి కాకినాడ డిఎస్పీ మురళీకృ ష్ణారెడ్డి, కాకినాడ రూరల్ సిఐ శ్రీనివాసరావు, కోరంగి ఎస్సైపి.శ్రీనివాస కుమార్ చేరుకుని క్షతగాత్రులను హుటాహుటీన తాళ్ళరేవు ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాలను కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



## పర్యావరణ అనుకూల సాగరతీరంగా రుషికొండ

### ఎపి నుంచి బ్లూ ఫ్లాగ్ గుర్తింపు పొందిన ఏకైక బీచ్

**విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త:** పర్యావరణ అనుకూల సాగరతీరంగా రుషికొండ బీచ్ అత్యంత అరుదైన గుర్తింపు పొందిందని ప్రముఖ డెనా మ్మర్క్ పర్యావరణ అధ్యన సంస్థ రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు అందించిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసా యిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు సుమారు 33అంశాల్ని పరిగణనలోకి తీసుకొని డెన్మార్క్ పర్యావరణ అధ్యయన సంస్థ స్వచ్ఛమైన బీచ్‌లకు బ్లూ ఫ్లాగ్ అందిస్తున్నదని అన్నారు. భారతదేశంలో 12 బీచ్‌లకు అరుదైన గుర్తింపు లభించగా ఏపీ నుంచి ఆ గుర్తింపు పొందిన ఒకే బీచ్ రుషికొండ అని అన్నారు.రుషికొండ బీచ్‌కు డెన్మార్క్‌సంస్థ మూడుసార్లుబ్లూఫ్లాగ్ రెన్యువల్‌చేసిందని అన్నారు.

**స్వయం ఉపాధితో అక్కచెల్లెమ్మలకు ఆర్థిక స్వాతంత్ర్యం:** స్వయం ఉపాధితో అక్కచెల్లెమ్మలకు ఆత్మ గౌరవం పెరిగిందని ఆర్థిక స్వాతంత్ర్యం లభించిందని విజయసాయిరెడ్డి అన్నారు. ప్రభుత్వ ప్రోత్సహంతో వారి తలరాతలు మారాయని అన్నారు. చేయూత ఆసరా పథకాలతో పేద మహిళల జీవితాల్లో వెలుగులు నిండాయని రాష్ట్రంలో సుమారు 7.76లక్షల మంది మహిళలు సొంత కాళ్లపై నిలదొక్కుకున్నారని అన్నారు. నగరాలు పట్టణాల్లో మహిళలు చిరువ్యాపారాలకు శ్రీకారం చుట్టారని అన్నారు.

**2004, మే 14వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో మరిచిపోని రోజు**

ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో 2004 మే 14 మరిచిపోలేని రోజని, పదేళ్ల టీడీపీ పాలనకు చరమగీతం పాడి, ఇదే రోజు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేశారని అన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన రైతులకు ఉచిత విద్యుత్ అందించే ఫైలుపై తొలి సంతకం చేశారని ఆయన గుర్తుచేశారు.

# రాష్ట్ర హితం కోసమే పొత్తులు

### వైసిపి విముక్త ఎపినే లక్ష్యం :జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టీకరణ

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** రాష్ట్ర హితం కోసమే పొత్తులు చేసుకుంటామని,ప్రజా శ్రేయ స్సు తమకు ముఖ్యమని జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. జిల్లా పర్య టన నిమిత్తం వచ్చిన ఆయన స్థానికంగా మీడి యాతో మాట్లాడుతూ వైసిపి అరాచకపా లనతో విసిగి వేసారిన ప్రజల కోసం జనసేన కార్యాచరణ ఉంటుందని,ఇప్పటికే బిజెపి అగ్రనా యకత్వంతో,టిడిపి అధినేతతో పవన్‌కళ్యాణ్ చర్చలు జరిపారని,సీట్లు,ఓట్లు కాకుండా ప్రజల ఆకాంక్షలనే వ్యక్తం చేయడం జరిగిందన్నారు. హెలికాప్టర్‌లో తప్ప రోడ్డుమీద తిరగలేని ముఖ్య మంత్రి ప్రభుత్వాన్ని సజావుగా నడిపించలేదని, వైసిపి అనాలోచిత విధానాలతో రాష్ట్ర అన్ని రంగాలలో వెనుకబడిందన్నారు. దివంగత వైఎస్ వెలుగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి రెండు దశాబ్దాలు దాటినా నిర్మాణం పూర్తి కాలేదని, కోస్తా జిల్లాల ఇన్‌ఛార్జిగా ఉన్న వైవి సుబ్బారెడ్డి ప్రాజెక్టు పూర్తి కోసం పాదయాత్ర చేయాల్సిం దేనన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్‌లు మర మ్మత్తులు చేయడం చేతకాలేదని,అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడం విస్మరించారన్నారు. సొంత నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు నిర్వహించిన మహిళా సర్పంచ్ పంచాయతీ నుండి డబ్బులు రాకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నారని,పంచాయతీ నిధుల దారి మళ్ళింపుపై ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిం దేనన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న పవన్‌కళ్యాణ్ ప్రజలకు బాసటగా నిలిచి మనోధైర్యం నింపుతున్నారని,ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పంట నష్టం వల్ల 73 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకోవడంతో చలించిపోయి బాధిత కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిచారన్నారు.

సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల సాయం అంతంత మాత్రంగానే ఉందని,డిఎస్‌పిల బదిలీలు,ఫ్లెక్సీ తగాదాలలో అధికార పక్షం మునిగిపోయిం దని,గ్రామాల నుంచి వలసలు,ఆరోగ్యశ్రీలో ఆసుపత్రులకు బకా యిల గురించి ఆలోచించే నాధుడు కరువయ్యా డన్నారు. వైసిపి వ్యతిరేక ఓటు చీలనివ్వం అని పవన్‌కళ్యాణ్ బహిరంగంగా ప్రకటించారని,వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

**క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి ఆర్థిక చేయూత:** కొండేపి నియోజకవర్గం మూలగుం టపాడు గ్రామానికి చెందిన పార్టీ క్రియాశీలక



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్

సభ్యుడు ఆవుల వెంకట ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమా దంలో మరణించారు. బాధిత కుటుం బానికి పిఎసి ఛైర్మన్ చేతులమీదుగా రూ. 5లక్షలు భీమా చెక్కును అందజేశారు.

విలేకర్ల సమా వేశంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయకు మార్, రాష్ట్ర అధికార ప్రతినిధులు డాక్టర్ గౌతమ్, రాయపాటి అరుణ,పార్టీ నేతలు శివశ్రీనివాస్, సుంకర సాయిబాబా,ఈదర హరిబాబు,మలగా రమేష్,ఇమ్మడి కాశీనాథ్, బెల్లంకొండ సాయి బాబు, పులి మల్లికార్జున్, బొందిల శ్రీదేవి, కందు కూరి బాబు, చిట్టెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను సత్కరిస్తున్న పద్మశాలి సంక్షేమ సంఘ నాయకులు

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులు, తల్లిదండ్రులకు సత్కారం

**జగ్గయ్యపేట, మే 14, ప్రభాతవార్త :** పదవ తర గతి ఫలితాల్లో ఐదువందలకు పైబడి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందిస్తూ జగ్గయ్యపేట పద్మశాలి సంక్షేమ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ప్రతిభతతో మంచి మార్కులుపొందిన విద్యార్థినులు వారి తలిదండ్రుల ను ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కకళా వేదికలో ఆదివారం ఏర్పాటుచేసిన సభలో సత్కరించారు. విజ్ఞాన్ పబ్లిక్ స్కూలు విద్యార్థిని తోకల హర్షిత 584 మార్కులు సాధించగా, లిటిల్ ఏంజిల్స్ స్కూలు విద్యార్థిని కర్నాటి తనూజ 521 మార్కులు సాధించారు. పద్మశాలీ సంక్షేమ సంఘ అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి ఆధ్వర్యంలో హర్షితాతోపాటు బాలిక తలిదండ్రులు టివిఎల్ నరసింహారావు-శిరీష, తనూజతోపాటు తల్లి దండ్రులు కర్నాటి కోటేశ్వరరావు-సంధ్యాలను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి భారత జగన్, సభ్యులు అల్లి కిషోర్, జల్లా తిరుపతిరావు, మెటికల శ్రీనివాసులు, యాపిల్ శ్రీను, రచ్చా రామారావు, గోసిక శ్రీనివాసరావు, సంగెపు రాజశేఖర్, రచ్చా శ్రీనివా సరావు, జయసుధ, కర్నాటి రాజేశ్వరి, రోహిణి, బేతు రంగా, పొట్టాబత్తిన రఘునాధ్, కుక్కడపు సురేష్, సంగెపు నాగేశ్వరరావు, మెటికల సాయి, తుమ్మా ధనుంజయ్, పొట్టాబత్తిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో హనుమజ్జయంతి



హనుమదారాధనలో ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను-విమలాభాను దంపతులు.

**జగ్గయ్యపేట, మే 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తమ స్వగృహంలో ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను-విమలాభాను ఆదివారం హనుమజ్జయంతి పురస్క రించుకుని ప్రత్యేక పూజలు, ఆరాధన నిర్వ హించారు. స్వామివారిని పలు రకాల పుష్పాలతో అలంకరించి ఆకుపూజ, అభిషేకాది అర్చనలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్య క్రమంలో వైఎస్ ఆర్‌సిపి నాయకు లు, కార్యకర్తలు, భక్తులు కూడా పాల్గొన్నారు. **రూ.2.45 కోట్లతో సొసైటీ వాణిజ్యసముదాయానికి శంకుస్థాపన:** పట్టణంలోని జగ్గయ్యపేట గోపాలకృష్ణ విశాల సహకార పరపతి సంఘం కార్యాలయ భవనం, మల్టీపర్పస్ గోడౌన్ (వాణిజ్యసముదాయం) నిర్మా ణానికి ఆదివారం కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు శంకుస్థాపనచేశారు. ప్రభుత్వవిప్ ఉదయభాను తోడ్పాటుతో రూ.2.45 కోట్లతో సొసైటీ వాణిజ్య సముదా యాలను నిర్మిస్తున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, నాయకులు కె వెంకటేశ్వ రరావు, వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, వార్డు కౌన్సిలర్ పందుల రోశయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల సొసైటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదలకు న్యాయం పట్ల అవగాహన కల్పించాలి

### ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా

**మంగళగిరి, మే 14, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంత పేదలకు న్యాయం పట్ల,కనీస అవసరాల పట్ల వారికి అవగాహన కల్పించాల్సి న బాధ్యత న్యాయవాదులపైన ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా అన్నారు. ఆదివారం వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్సిటీలో ఏపి బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ పేరుతో ఏర్పాటు చేసిన మూడురోజుల న్యాయ వాదుల శిక్షణా శిబిరానికి ముఖ్యఅతిధిగా హాజర య్యారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఏపి బార్ కౌన్సిల్ ఛైర్మన్ గంటా రామారావు సభాధ్యక్షత వహించారు.కెఎల్ విశ్వవి ద్యాలయ ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ,హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేష సాయిలు గౌరవాతిధులుగా హాజరయ్యారు.రాష్ట్ర నలుమూ లల నుండి న్యాయవాదులు పెద్దసంఖ్యలో హాజ రయ్యారు.అతిథులకు విశ్వవిద్యాలయ వైస్ చాన్స లర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ సాధరంగా స్వా గతం పలికారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయ మూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రా న్యాయ వాదుల నుద్దేశించి మాట్లాడుతూ న్యాయవాద వృత్తి ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైందన్నారు. న్యాయవాద వృత్తిలోకి నూతనంగా వచ్చినవారికి చట్టంలోని కీలకమైన అంశాలతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా అవసరమన్నారు. దానివల్ల అటు కక్షిదారుల నుండి సరైన



రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాను సత్కరిస్తున్న కెఎల్‌యు చైర్మన్ కోనేరు సత్యనారాయణ

సమయంలో సరైన సమాచారాన్ని రాబట్టుకుని పిటిషన్ తయారు చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.కోర్టు గదిలో కూడా న్యాయవాదుల హావభావాలు చాలా కీలకమన్నారు. కొన్ని సమయాల్లో న్యాయవాదులు తయారు చేసిన పిటిషన్లలో న్యాయం ఎంతమేర ఉందో న్యాయమూ ర్తులు చాలా త్వరగా పసికట్టగలరన్నారు.కెఎల్ విశ్వవిద్యాలయం ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన న్యాయవాదులకు తమ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆతిధ్యమివ్వడం తమకు ఎంతగానో ఆనందంగా ఉందన్నారు.అయితే సమాజంలో ఎంతో కీలకమైన వారు న్యాయవాదులు అని పేర్కొన్నారు.తమ విశ్వవిద్యాలయం తరుపున చేపట్టిన స్మార్ట్ విలేజ్ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి 15రోజుల పాటు గ్రామాల్లో పర్యటించి గ్రామీణ పరిస్థితులపై అధ్యాయనం చేసి గ్రామీణుల సమస్యలకు పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.న్యాయవాదులు కూడా ఆ దిశగా ఆలోచిస్తే గ్రామీణ ప్రాంతాలు త్వరగా అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.తమ వర్సిటీ తరుపున వీలైనంత వరకు గ్రామీణ ప్రాంతపేదలకు సేవ చేయడానికి కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు.హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి మాట్లాడుతూ న్యాయవాద వృత్తికి సమాజంలో ఎంతో గౌరవం ఉందన్నారు. వాద,ప్రతివాదులకు న్యాయం చేయడంకోసం న్యాయవాదులు ఎల్లవేళలా తమవంతు కృషిచేస్తా రన్నారు.న్యాయవ్యవస్థలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమన్నారు.వృత్తి నైపుణ్యాలను మరింతగా మెరుగు పరచుకొని ఇంకా బాగా రాణించాలని ఆకాంక్షించారు.ఏపి బార్ కౌన్సిల్ ఛైర్మన్ గంటా రామారావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత జరగుతున్న ఓరియంటేషన్ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరగడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.తమకు వసతి కల్పించిన కెఎల్ విశ్వవిద్యాలయ ఛైర్మన్ కోనేరు సత్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు.న్యాయ కళాశాల విద్యార్థులు నృత్య రూపకం,సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను అలరించారు. కార్యక్ర మంలో కెఎల్ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ,ప్రొ.వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, స్కిల్ అభివృద్ధి విభాగ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ సిహెచ్ హను మంతరావు,హెచ్‌ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, న్యాయకళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆత్మజ్ఞానం కలిగిన సుందరుడే ఆంజనేయస్వామి

### ప్రముఖ తాత్వికులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత గెంటేల వెంకటరమణ



నందిగామ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి పూసా శ్రీనివాసరావు దంపతులు, జూనియర్ సివిల్ జడ్జి జోత్సశ్రీలను సన్మానిస్తున్న ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు

**జగ్గయ్యపేట, మే 14, ప్రభాతవార్త :** ప్రపంచానికి ఉత్తమ సంప్రదాయాలను, ధర్మాచరణను అందిం చిన పుణ్యభూమి భారతదేశమని, ఆత్మజ్ఞానం-వినయవిధేయతలకు అపారశక్తి, భక్తికి నిదర్శనం ఆంజనేయుడేనని ప్రముఖ తాత్వికులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం ఇంటర్నే షనల్ అవార్డు గ్రహీత గెంటేల వెంకటరమణ ప్రవచించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో ఆదివారం హనుమజ్జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తత్వదర్శి, ధర్మప్ర చారకులు గెంటేల వెంకట రమణ-వసంతలక్ష్మి గురు దంపతులు, ఆనంద శంకర్ వేడుకల్లో పాల్గొని స్వామివారి విగ్రహాలతో శోభాయాత్రతో కన్నుల పండుగచేశారు. కైలాసగిరి మండపంపై వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా వేదపండితుల మంత్రోచ్చా_రణ, మంగళ వాయిద్యాల నడుమ ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, విశేష అర్చ నలు, హనుమత్ హోమం, పూర్ణాహుతి, శ్రీరామ పట్టాభిషేక తదితర కార్యక్ర మాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసం దర్భంగా భక్తులకు వెంకటరమణ అనుగ్రహభాషణచేస్తూ వినయ, విధేయతలు హనుమంతుని శుభ లక్షణాలని, ఎవరైతే ఆదరణతో ఎదుటివారిని దైవంగా భావించి జీవనం కొనసాగిస్తారో వారికి హనుమంతుని అనుగ్రహం తప్పకుండా లభిస్తుం దని అన్నారు. ధర్మాన్ని జీవితంలో అనుసరిం చటమే శ్రీరామ తత్వమనేది హనుమంతుని సందేశమన్నారు. మనసులో ఎలాంటి భావాలకు అవకాశం లేకుండా చివరికి తనకు తాను కూడా లేనట్టి నిరహంకార స్థితిని భక్తి అంటారన్నారు. అద్వైతంలో రెండు లేకపోవటం ఎలాగో అలాగే భగవంతుని కూడా మనసులో నిలుపుకోకుండా శుద్ధ మనసుగా నిలిచిపోవటమే, ఉన్నది ఒక్కటే అనే దాన్ని ధరించి ఉండటమే భక్తి, ఆత్మానంద స్థితి అని విశ్లేషించారు. ఆత్మజ్ఞానం కలిగిన వారిని సుందరుడు అంటారని, ఎవరు ఎవరికి నమస్కకరిస్తున్నా పరమాత్మకే నమస్కరిస్తున్నాననే భావనతో ఉండటమే సుందరకాండలోని అత్యుత్తమ సందేశమన్నారు. భగవత్ ఆరాధన సుందరాకాండ అయితే అహం భావనతో రావణాసుడిలా ప్రవ ర్తించటం అధమ మైన అరణ్యకాండ అవుతుందన్నారు. భారతదే శంలో పుట్టటం, మరణించటం ఒక దివ్యవర మన్నారు. భగవంతుడు, గురువు ఇష్టపడేలా సమాజానికి హితం చేకూరుస్తూ జీవించటమే హను మజ్జయంతి వేడుకన్నారు. సనాతన సంప్రదాయం ఈదేశంలో మళ్ళీ పునఃపుష్టి కావాలని, సకలం ఆనందమయం కావాలని ఆకాంక్షించారు. కాగా కార్యక్రమంలో పాల్గొన్న నంది గామ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి పూసా శ్రీనివాసరావు దంపతులు, జూనియర్ సివిల్‌జడ్జి జోత్సశ్రీలను వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులు ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య),హైకోర్టు సీనియర్ న్యాయ వాది గెంటేలఅశోకచక్రవర్తి, శ్రీగురుధామ్ ఆర్గనైజర్ వెంకటేశ్వర రావు-మాధవి దంపతులు, ఉభయ తెలుగురాష్ట్రాలనుండి భక్తులు పాల్గొన్నారు.

## మదర్స్‌డే సందర్భంగా పేదమహిళలకు చీరలు పంపిణీ



**చిలకలూరిపేటటౌన్,మే14,ప్రభాతవార్త:** పట్టణ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో మదర్స్‌డేని పురస్కరించుకొని వాసవిజ్ఞాన మందిరంలో పేద మహిళలకు చీరలు పంపిణీచేశారు. అదేవిధంగా వాసవిక్లబ్ ఆధ్వర్యంలో 40మంది మహిళలకు పించన్లు పంపిణీచేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు, దామిశెట్టి నాగేంద్రరావు, పి బ్రహ్మానందం, మురికిపూడి ప్రసాద్, చేపూరి కృష్ణ మూర్తి,తవ్వా నాగమల్లేశ్వరరావు,ఐతా ప్రసాద్, కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు



**యడ్లపాడు, మే 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలోని శ్రీ హరిహరక్షేత్రంలోని శ్రీ అభయాంజనేయస్వామి వారికి అలయ వ్యవస్థాపకులు వడ్డేపల్లి శివశంకరరావు, రత్నకుమారి తదితరులు ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు ప్రసాద పంపిణీ నిర్వహించారు. శ్రీ ప్రసన్నా ంజనేయస్వామి వారికి హనుమజ్జయంతి పురస్కరించుకొని 2వేల మామిడి పండ్లతో సహస్రనామ పూజను అదివారం ఘనంగా నిర్వహించారు. యడ్లపాడు గ్రామంలోని పెద్ద అంజనేయస్వామి, శ్రీ ప్రపత్తిఅంజనేయ స్వామి వారి దేవాలయాలలో అకుపూజలు, అభిషేకాలను ఘనంగా నిర్వహించారు. వంకాయలపాడు గ్రామంలో వి ప్రేమ్‌కుమార్ అధ్వర్యంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారికి మామిడి పండ్లతో పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ గావించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో హనుమజ్జయంతి ఉత్స వాలను అయా దేవాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల వద్ద హరినామ సంకీర్తనలను నిర్వహించారు. అయా గ్రామాలలోని భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయాలలో ఏర్పాటుచేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలకు విశేష స్పందన



**యడ్లపాడు, మే 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలకు స్థానికంగా విశేష స్పందన వచ్చింది. చిలకలూరిపేట పట్టణానికి చెందిన జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ అధ్వర్యంలో అదివారం కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరాన్ని ఫౌండేషన్ నిర్వాహకులు షేక్ జాన్ సైదా విచ్చేసి ప్రారంభించి వృద్దులకు కళ్ళజోళ్లు, మందులు ఉచితంగా అందజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా నిరుపేద కుటుంబాల వారికి అవసరమైనటువంటి కార్యక్రమాలను నిత్యం నిర్వహించుతున్నామని, రానున్న రోజులలో సేవలు విస్తృతం చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ 15వ వార్డు సభ్యుడు జాలాది సుబ్బారావు, కొక్కిర చిట్టిబాబు, అత్తోట శ్యామ్, నలమాల సుబ్బారావు, స్థానిక వైసీపి నాయకులు షేక్ రసూల్, సయ్యద్ అమీర్ జానీ, సయ్యద్ ముక్తుమ్, వైఎస్ కరిముల్లా, వంకాయలపాడు మస్తాన్‌వలి, మానుకొండ శేషిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి చేరిన ఉచిత పాఠ్య పుస్తకాలు

**నకరికల్లు, మే 14 ప్రభాతవార్త :** నకరికల్లు మండలానికి ఉచిత పాఠ్య పుస్తకాలు మొదటి విడత కింద ఆదివారం వచ్చినట్లు మండల విద్యాశాఖాధికారిణి కె.జ్యోతికిరణ్ తెలిపారు. ఆదివారం జ్యోతికిరణ్ మాట్లాడుతూ మొదటి విడతలో 15,168 పుస్తకాలు రావడం జరిగిందన్నారు. వాటిని జగనన్న విద్యాకానుక స్టాక్ పాయింట్ గా ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్‌లో భద్రపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జ్యోతికిరణ్‌తో పాటు హైస్కూల్ హెచ్‌ఎం కె.రంగాదేవి, బత్తిని మల్లికార్జునరావు, ఎస్.అంజమ్మ, సిఆర్‌పిలు, ఐఇఆర్‌పిలు పాల్గొన్నారు.




ఆదివారం విద్యార్థులకు పట్టాలు అందచేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

# 2047 నాటికి భారత్ నెం.1

## ఎపి మాజీ సిఎం చంద్రబాబునాయుడు

**పటాన్‌చెరు, మే 14, ప్రభాతవార్త:** కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ తన మొదటి పట్టాల ప్రధానోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని గీతం హైద్రాబాద్ ప్రాంగణంలోని శివాజీ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేశారు. 2047 సంవత్సరం నాటికి భారతదేశం ఆర్థికంగా ప్రపంచంలోనే మొదటి, లేదా ద్వితీయ స్థానానికి చేరుకుంటుదని, భారతీయులు ప్రపంచమంతటా గొప్పవారు కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. 2047 కార్పోరేట్ గవర్నెన్స్ భారతీయుల ఆదిపత్యం చెలాయిస్తారని, పబ్లిక్ గవర్నెన్స్‌లో సైతం వారు ఆధిపత్యం వహించాలని చంద్రబాబు నాయుడు ఆకాక్షించారు. అమెరికా, ఐరోపా దేశాల్లో మధ్య తరగతి ఆదాయం ఎక్కువగా ఉన్నవారు ఉన్నారని, భవిష్యత్తులో అది భారతదేశం వైపు మళ్లనుందన్నారు. 31 శాతంగా ఉన్న భారత దేశం మధ్య తరగతి 2030 నాటికి 60 శాతానికి పెరుగుతుందని అంచనా వేశారు. 43 మంది కేఎస్పీపీ విద్యార్థులకు స్నాతకోత్సవ (పీజి) డిగ్రీలు అందుకున్నారు. గీతం అధ్యక్షులు ఎం శ్రీభరత్ పట్టభద్రులను ప్రత్యేకంగా అభినందించి ముఖ్య అతిథి చంద్రబాబునాయుడును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ డి గుణశేఖరన్, కౌటిల్య డీన్ సయ్యద్ అక్బరుద్దీన్, కౌటిల్య సహ వ్యవస్థాపకులు ప్రతీక్ కున్వల్ తదితరులు పాల్గొన్నారు.

## రెజిమెంటల్ బజార్‌లో అగ్నిప్రమాదం

### అదే ఇంట్లో రూ.1.65 కోట్ల నగదు స్వాధీనం

**హైదరాబాద్ (అడ్డగుట్ట), మే 14, ప్రభాతవార్త:** సికిందరాబాద్ స్టేషన్ సమీపం రెజిమెంటల్ బజార్‌లోని ఓ ఇంట్లో శనివారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఆ భవనంలో ఎగిసిపడుతున్న మంటలను అర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది 3 ఫైర్ ఇంజన్లతో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. ఆ ఇంట్లో ఉన్న చెక్కపెట్టెలు, పాత ఫర్నీచర్ కాలిబూడిదయ్యాయి. అగ్ని ప్రమాదం జరుగుతున్న సమయంలో చుటు ్టప్రక్కల వారు భయాందోళనకు గురైయ్యారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను ఆర్పిన తరువాత అగ్నిప్రమాదం జరిగిన ఇంటో ్లనే



విలువైన బంగారు అభరణాలు, కోట్ల రూపాయల నగదు ఉన్నట్లు పోలీసులకు విశ్వాసనీయం సమాచారం అందింది. గోపాలపురం ఇన్‌స్పెక్టర్ సా ఈశ్వర్ గౌడ్ నేతృత్వంలో ఇంటిని తనిఖీ చేయగా ఇంటో ్ల రూ.1.65 కోట్ల రూపాయల హవాలా నగదు లభ్యమైంది. ఇంటి యజమాని శ్రీనివాస్‌గా గుర్తించినట్లు తెలిపారు. ఆ వ్యక్తి ఓ ప్రముఖ కంపెనీలో డిజిఎంలో పనిచేస్తున్నాడు. అదే కంపెనీకి సంబం ధించిన ప్రభుత్వ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అని తెలిసింది. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో ఇంటి యజమాని శ్రీనివాస్ సిటీలో లేడు. ప్రమాదం తరువాత బెడ్‌రూమ్‌లో క్యాస్ ఏమైనా ఉందా లేదా అని పోలీసులు తనిఖీ చేయగా కోటి 65 లక్షల నగదు, బంగారు వెండి అభరణాలు దొరికాయి. ఈ డబ్బు హవాలా మనిగా పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీ సులు స్వాధీనం చేసుకున్న నగదును ఇన్‌కమ్‌టాక్స్ అధికారులకు అంద జేస్తామని ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌గౌడ్ తెలిపారు.

## అన్ని దానాలలో కన్నా నేత్రదానం గొప్పది

**పెదకూరపాడు, మే 14 ప్రభాతవార్త :** అన్ని దానాలలో కన్నా నేత్రదానం గొప్పదని సాధినేని కోటేశ్వరరావు అన్నారు. పెదకూరపాడులో కొమరాబత్తని రాజమ్మ, కారంశెట్టి జయరాజు జ్ఞాపకార్థం శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక ఆర్‌సియం పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త సాధినేని కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కె.రత్తయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం పేదలకు ఉపయోగమన్నారు. విశ్రాంత బ్యాంక్ మేనేజర్ కారంశెట్టి రాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. శిబిరంలో 500 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 290 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించినట్లు సూపర్‌వైజర్ శ్రీనివాసరనావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అర్తిమళ్ళ రమేష్, బెల్లంకొండ రాంగోపాలరావు, గుడిపూడి బాబురావు, గోగులపాటి కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, జగదీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు కొమ్మాలపాటి శ్రీధర్ నాయకత్వంలో సంఘీభావ పాదయాత్ర

**క్రోసూరు, మే 14 ప్రభాతవార్త :** నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు మైలురాయి చేరుకుంటున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో సంఘీభావయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆదివారం పార్టీ నాయకులు తెలియజేశారు. అచ్చంపేట మండలం వేల్పూరు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి క్రోసూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర జరుగుతుందన్నారు. సాయంత్రం 4 గంటలకు పాదయాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సంఘీభావ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా నవగ్రహ మండప పున: ప్రతిష్ఠ



**సత్తెనపల్లి, మే 14 ప్రభాతవార్త :** ముప్పాళ్ళ మండలంలోని తొండపి గ్రామంలో నవగ్రహ మండపం పున: ప్రతిష్ఠ మహోత్స వం అంగరంగ వైభవంగా జరిగింది. రూ.6 కోట్లతో గ్రామ దేవత అద్దంకమ్మ తల్లి, భీమేశ్వరస్వామి, వీరభద్రస్వామి, వినాయకస్వామి విగ్రహాలను ప్రతిష్ఠింపజేశారు. ఆదివారం జరిగిన పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పాల్గొని స్వామివార్లకు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల సమిష్టి కృషితో నిర్మించిన ఆలయాల పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ముందుగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు మంత్రి అంబటికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం మంత్రి అంబటిని స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ, సత్తెనపల్లి మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి



**పెదకూరపాడు, మే 14 ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి ఉత్స వాలను మండల పరిధిలోని 75 తాళ్ళూరు, పెదకూరపాడు, బలుసుపాడు, తమ్మవరం, పరస, కంభంపాడు, లగడపాడు, కాశిపాడు, హుస్సే నగరం వివిధ గ్రామాలలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నుదురుపాటి శేషాచలపు శర్మ, తూములూరి శేషాచలపతి శర్మ, బాలకృష్ణ చార్యులు పాల్గొని భక్తులచే హనుమాన్ విగ్రహానికి పంచామృత అభిషేకం, తమలపాకులతో ఆకు పూజలు నిర్వహించారు. అలాగే హనుమాన్ చాలీసా భజన వలి అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆంజనేయస్వామి కృపకు పాత్రులయ్యారు. గ్రామాల్లో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు

**క్రోసూరు, మే 14 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన క్రోసూరుతో పాటు పరిసర గ్రామాల్లో ఆదివారం హనుమత్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారిని వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు. స్వామివారికి ఆకుపూజలు, పంచామృత అభిషేకాలను అర్చకులు నిర్వహించారు. వేడుకల సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల విశేష పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. వేకువజాము నుండే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు.

## ఆటలు శారీరక, మానసిక ఆరోగ్యానికి మేలు

### : ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, మే 14 ప్రభాతవార్త :** ఆటలు శారీరక, మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం వినుకొండరోడ్డులో మౌలాలి ఏర్పాటు



చేసిన కోర్టు జోన్‌ను ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఆయన క్రికెట్ ఆట ఆడారు. ప్రస్తుత రోజుల్లో తినే ఆహారం వలన ఊబకాయంతో పాటు పలు రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ఇటువంటి ఆరోగ్య సమస్యలకు వ్యాయామం పరిష్కార మార్గమన్నారు. తప్పనిసరిగా కనీసం 30 నిమిషాల పాటు ఆటలు ఆడటం, వ్యాయామం చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి సూచించారు. అదే విధంగా నియోజకవర్గంలోని పలు వివాహ వేడుకల్లో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలను తెలియజేశారు. ఆయన వెంట వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, వైకాపా నాయకులు ఉన్నారు.

## బిసిలు మద్దతు ఇస్తేనే ప్రభుత్వాలు ఏర్పాటు

**నరసరావుపేట, మే 14 ప్రభాతవార్త :**

బిసిలు మద్దతు ఇస్తేనే ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వాలు ఏర్పడుతాయని బొందిలి సంఘం రాష్ట్ర నాయకులు బొందిలి శ్రీనివాససింగ్ ఆదివారం అన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో బిసిలు నిర్ణేతలుగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 135 స్థానాల్లో విజయం సాధించేందుకు బిసిల ఓట్లు కీలకం అయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ హామీలు బిసిలకు అనుకూలంగా ఉండటం వలనే ఎన్నికల్లో విజయం సాధ్యమైందన్నారు. జనాభా లెక్కల ప్రకారం బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎన్నాళ్ళు ఈ రిజర్వేషన్లు అని బీహార్ ఎన్నికల్లో వ్యాఖ్యలు చేసిన వారిని ఓటర్లు ఓడించారని గుర్తు చేశారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని బొందిలి శ్రీనివాససింగ్ డిమాండ్ చేశారు.

## ఆరోగ్య తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని, ఆరోగ్య తెలంగాణ కోసం వైద్యులు తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ బోయిన్‌పల్లి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం కోఠిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సి ంగ్ హోమ్స్ అసోసియేషన్(తానా) కార్యాలయాన్ని వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా వినోద్ కుమార్ మాట్లా డుతూ ఆరోగ్య తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు.ఈ సందర్భంగా తానా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వి రాకేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎంపీ ప్రసాద్, వైస్‌ఛైర్మన్ డాక్టర్ సీహెచ్ జగన్‌మోహన్‌రావు అద్వర్యంలో వినోద్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు.

# మూడవ రోజుకు చేరిన మహాయజ్ఞం

**వైభవంగా శ్రీ అన్నవరం వీరవెంటక సత్యనారాయణ స్వామి కల్యాణం, నేడు శ్రీశైలం భ్రమరాంబ అమ్మవారి కల్యాణం, ప్రతి రోజు మహిళా భక్తులకు పసుపు,కుంకుమ, గాజుల పంపిణీ**

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** లోక కల్యాణం కోసం, రాష్ట్ర సర్వతాముఖాభివృద్ది ఏపీ ప్రభుత్వం,దేవాదాయ,ధర్మశాఖ విజయవాడ ఇందిరా గాంధీ క్రీడామైదానంలో జరుగుతున్న చండీ,రుద్ర, రాజశ్యామల,సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్వహిస్తోంది.ఆదివారం ఈ మహాయజ్ఞం మూడవ రోజుకు చేరుకుంది.హనుమత్ జయంతి సందర్భంగా నేటి క్రతువుల హనుమాన్ చాలీసా ఆరంభించారు.108 కుండాలతో,నాలుగు ఆగమ నాలతో,500ల మంది రుత్వికులతో మహాయజ్ఞం నిర్వహిస్తున్నారు ప్రతి రోజు గంటల నుండి మధ్యహ్నం 12 గంటల వరకు యాగ క్రతువులు జరుగుతున్నాయి. స్తోత్రపారాయణాలు,వచనాలు ,సాంస్కృతిక ప్రదర్శనలు జరుగనున్నాయి.వీటితో పాటు ప్రధాన ఆలయాలకు చెందిన దేవతా మూర్తుల కల్యాణ మహోత్సవాలు ప్రతి రోజు అంగరంగ వైభోగంగా నిర్వహిస్తున్నారు.ఈ రోజు శ్రీమహాలక్ష్మి అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు.హనుమాన్ జయంతిలో అంతర్భాగంగా జరిగిన హనుమాన్ చాలీసా పారాయణం భక్తులను అలౌకికానంద కలిగించింది.



చండీ,రుద్ర,రాజశ్యామల,సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం (ఇన్‌సెట్‌లో ఉపముఖ్యమంత్రి కొట్టు)

మహా యజ్ఞం క్రతువు నిర్వహించడంలో భాగస్వాములైనందున రుత్వికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.నాలుగు యాగశాలల్లో వేదపండితులు నాలుగు వేదాలను పఠనం సాగిస్తున్నారు.రాజస్థాన్ నుంచి ఈ యాగానికి దేశీయ ఆవు నెయ్యిని తెప్పించారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధికి ,ప్రజల సుఖసంతోషాల కోసం.పాడిపంటలతో రైతులు ఆనందంగా ఉండాలని ఈ యాగాన్ని నిర్వహిస్తున్నారు.ఈ మహా క్రతువుకోసం ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ,తన సతీమణి సాధని కుమారితో కలిసి యజ్ఞకంకణధారణను సీ ్వకరించారు.దాంతో ఆయన సతీసమేతంగా ప్రతి క్రతువులోను పాల్గొంటున్నారు.ప్రతి క్రతువును ఆయన నిశితంగా పరిశీలిస్తున్నారు.రుత్వికులతో పాటు కార్యక్రమం సందర్భంగా ఆయా పీఠాదిప తులతో ఆయన సంప్రదింపులు జరుపుతున్నారు. వారిచే భక్తులకు నేరుగా దివ్యాశీస్సులు కల్పిసుతన్నారు. కార్యక్రమాలు మూడవ రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా మైదాన ప్రాంగణంలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ మాట్లా డుతూ అత్యంత ఆధ్యాత్మిక శోభ నడుమ యాగం జరుగుతుందన్నారు.నేడు మహా క్రతువులో భాగంగా అన్నవరం శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి కల్యాణం నిర్వహిస్తున్నా ్నమని తెలిపారు.పూర్ణాహుతి కార్యక్రమం అనంతంం వేలాదిఇ మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. నేటి నుంచి అమ్మవారికి పూజచేసిన పసుపుకుంకుమ, గాజులను హిళా భక్తులకు అందిస్తామని తెలిపారు.సోమవారం లక్ష్మీ స్తోత్ర పారాయణం, సప్తనదులు నుంచి మూడు సముద్రాల,మానస సరోవరం తెప్పించి అమ్మవారికి అభిషేకాలు నిర్వహిస్తామని మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.సోమవారం శ్రీశైలం శ్రీభ్రమరాంబ అమ్మవారి కల్యాణం జరుగుతుందని తెలిపారు.

# ధోనీపై జూనియర్ ధోనీదే పైచేయి

## చెన్నై సూపర్ కింగ్స్‌పై కెకెఆర్ విక్టరీ

**చెన్నై:** చెపాక్ స్టేడియంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ మెరిసింది.ఆదివారం చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన పోరులో కెకెఆర్ ఆల్‌రౌండ్‌షోతో అదరగొట్టింది. తొలుత చెన్నై జట్టును తక్కువ స్కోరుకే కట్టడి చేసిన కెకెఆర్ ఆ తర్వాత ఆ స్కోరును ఛేదించి విక్టరీని అందుకుంది. కెకెఆర్ చేతిలో 6 వికెట్ల తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్ ఓడింది. 145 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కెకెఆర్ 18.3 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 147 పరుగులు చేసి నెగ్గింది. జూనియర్ ధోని రింకూసింగ్ మరోసారి మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. అతడికి కెప్టెన్ నితీశ్‌రాణా చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరు 4వ వికెట్‌కు 99 పరుగులు జోడించి కెకెఆర్‌కు విజయాన్ని ఖాయం చేశారు. దీపక్ చహర్ 3 వికెట్లతో మెరిశాడు. ఈ మ్యాచ్‌లో ఓడటంతో చెన్నై సూపర్‌కింగ్స్ ప్లే ఆఫ్స్ బెర్తు కన్ఫర్మ్ కాలేదు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్ చెన్నై ప్లే ఆఫ్స్ సంగతి తేల్చనుంది. కష్టసాధ్యమైన పిచ్‌పై ఛేజింగ్‌కు దిగిన కెకెఆర్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. గుర్బాజ్ , జేసన్ రాయల్, వెంకటేశ్ అయ్యర్ వెంట వెంటనే అవు టయ్యారు. దాంతో కెకెఆర్ 33 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో చెన్నై సూపర్‌కింగ్స్ విజయం సాధించేలా కని పించింది. అయితే రింకూసింగ్, నితీశ్ రాణాలు



చెన్నై విజయానికి అడ్డుగోడలా నిలిచారు. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 99 పరుగులు జోడించి కెకెఆర్‌ను విజయానికి చేరువ చేశారు. ఈ క్రమంలో రింకూ సింగ్, నితీష్‌రాణాలు అర్థసెంచరీలు పూర్తిచేసుకున్నారు. అయితే రింకూసింగ్ రనౌట్ అయినా ఫోర్ బాదిన నితీశ్ రాణా మ్యాచ్‌ను ముగించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 144 పరుగులు చేసింది. శివమ్ దూబే టాప్ స్కోరర్‌గా లిచాడు. డెవోన్ కాన్వే ఫర్వాలేదనిపిం చాడు. వరుణ్ చక్రవర్తి, సునీల్‌నరైన్‌లు చెరో రెండు వికెట్లు సాధించారు. టాస్ గెలిచిన మహేంద్రసింగ్ ధోని బ్యాటింగ్‌ను ఎంచుకున్నాడు. పిచ్ స్లోగా ఉండటంతో రెండోసారి బ్యాటింగ్ చేయడం కష్టమనే అభిప్రాయంతో ధోని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పాడు. ఆరంభంలో చెన్నై ఓపెనర్లు రురాజ్, డెవోస్ కాన్వేలు ధాటిగా ఆడారు. వీరు చెన్నైసూపర్‌కింగ్స్‌కు శుభారంభం చేశారు. తొలి వికెట్‌కు 31 పరుగులు జోడించారు. అనంతరం రుతురాజ్ అవుటయ్యాడు. పవర్ ప్లేలో చెన్నై సూపర్‌కింగ్స్ వికెట్ నష్టపోయి 52 పరుగులు చేసింది. అయితే పవర్ ప్లే అనంతరం చెన్నై ఇన్నింగ్స్ ఒక్కసారిగా కుప్పకూలింది. అజింక్యా రహానే, అంబటిరాయుడు, మొయిన్ అలీ అలా వచ్చి ఇలా వెళ్లిపోయారు. వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్‌లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో చెన్నై మధ్యఓవర్లలో పరుగులు చేయలేక పోయింది.

అయితే శివమ్ దూబే మాత్రం తన ఫామ్‌ను కొనసాగించాడు. స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. మొదట్లో నెమ్మ దిగా ఆడినా అతడు ఆ తర్వాత చెలరేగిపోయాడు. జడేజాతో కలిసి 6వ వికెట్‌కు 68 పరుగులు జోడించారు. జడేజా చివరి ఓవర్లో అవుటవ్వగా ఆఖర్లో బ్యాటింగ్‌కు వచ్చిన ధోని మెరుపులు మెరిపించలేకపోయాడు.

# సొంతగడ్డపై రాజస్థాన్ ఓటమి



## 112 పరుగులు తేడాతో ఆర్సీబీ ఘనవిజయం

**జైపూర్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 60వ మ్యాచ్‌లో బెంగళూరుజట్టు భారీ విజయం సాధించింది. జైపూర్ వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగలూరుజట్టు బౌలింగ్, బ్యాటింగ్ రెండింటా తన సత్తాను చూపించింది. బెంగలూరు టీమ్ ఏకంగా 112 పరుగుల తేడాతో విజయం అందుకుంది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ 171 పరుగులుచేయగా ఛేదనలో రాజస్థాన్ టీమ్ 10.3 ఓవర్లలో 59 పరుగులకే కుప్పకూలిపోయింది. సీజన్‌లో 12వ మ్యాచ్ ఆడిన బెంగలూరుకి ఇది ఆరోవిజయం కాగా 13వ మ్యాచ్ ఆడినరాజస్థాన్‌కి ఇది ఏడో ఓటమి. 172 పరుగుల లక్ష్యఛేదనలో రాజస్థాన్ టీమ్ మొదటి ఓవర్‌నుంచే వికెట్లునష్టపోతూ కనిపించింది. ఓపెనర్లు యశస్విజైస్వాల్, జోస్‌బట్లర్‌లు ఒక్కపరుగు లేకుండానే క్రీజును వీడారు. కెప్టెన్ సంజూశాంసన్‌నాలుగు, జోరూట్ పది, దేవదత్‌పడిక్కల్ నాలుగు, ధ్రువ్ జురేల్ ఒకటి, ఆడమ్‌జంపా రెండు పరుగులకే వెనక్కుపోయారు.

అలాగే అశ్విన్, కెఎంఆసిఫ్ పరుగులేలేకుండా పెవిలియన్‌కుపోయారు. కాసేపు క్రీజులో నిలిచిన సిమ్రాన్ హెట్‌మెయిర్ 35 రుగులుచేసి కొంత పరవాలేదనిపించాడు. 59 పరుగులయినా రాజస్థాన్ చేయగలిగింది. బెంగళూరు బౌలర్లలో పార్నెల్‌మూడు, బ్రాస్‌వెల్ , కర్ణ్‌శర్మ రెండేసి వికెట్లుతీసారు. మ్యాక్స్‌వెల్;సిరాజ్‌కి ఒక్కో వికెట్ దక్కింది. మ్యాచ్‌లో అంతకుముందు కెప్టెన్ డుప్లెసిస్ 55 పరుగులుచేసాడు. 44 బంతుల్లోమూడుఫోర్లు, రెండు సిక్స్‌లుసాధించాడు. పవర్ హిట్టర్ మాక్స్‌వెల్ 54పరుగులుచేసాడు. 33 బంతుల్లో ఐదు ఫోర్లు, మూడుసిక్స్‌లు సాధించి అర్ధశతకాలు రాబట్టడంతో ఆర్సీబీ ఐదు వికెట్లనష్టానికి 171 పరుగులుచేసింది. రాజస్థాన్ బౌలర్లలో కెఎం ఆసిఫ్, జంపా రెండేసి వికెట్లు సందీప్ ఒక వికెట్ తీసాడు.



## ఐపిఎల్ క్యాచ్‌ల్లో కోహ్లీ మరో రికార్డ్

**బెంగళూరు:** ఊపిఎల్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అరుదైన రికార్డుసాధించాడు. రాజస్థాన్ రాయల్స్‌తో ఆదివార ంజరిగిన మ్యాచ్‌లో మొదటి ఓవర్‌లోనే యశస్విజైశ్వాల్ క్యాచ్‌పట్టిన కోహ్లీ ఐపిఎల్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన రెండో ఫీల్డర్‌గా ఘనత సాధించాడు. వికెట్‌కీపర్‌కాకుండా ఐపిఎల్‌లో 100కిపైగా క్యాచ్‌లు పట్టిన ప్లేయర్లు ముగ్గురే ముగ్గురు వారిలో కోహ్లీకూడా ఇపుడు చేరాడు. రాజస్థాన్‌టీమ్ మొదటి ఓవర్‌లోనే ఫామ్‌లో ఉన్న యంగ్ ఓపెనర్ యశస్వి పరుగులు లేకుండానే ఔట్ అయ్యాడు. మహ్మద్‌సిరాజ్ విసిరిన బంతిని మిడాఫ్ దిశగా బౌండరీ కొట్టేందుకు యశస్వి ప్రయత్నించాడు. కానీ బంతి నేరుగా విరాట్‌కోహ్లీచేతుల్లోకి వెళ్లిపోయింది. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుండగా 16 ఏళ్ల ఈ టోర్నీ చరిత్రలో 100కిపైగా క్యాచ్‌లు పట్టిన ప్లేయర్ల జాబితాని పరిశీలిస్తే చెన్నై సూపర్‌కింగ్స్ మాజీ క్రికెటర్ సురేష్‌రైనా 109 క్యాచ్‌లతో టాప్‌లో ఉన్నాడు. తర్వాత ఈరోజువరకూ ఈ రికార్డులో ముంబయి ఇండియన్స్ మాజీ క్రికెటర్ కీరన్‌పొలార్డ్ 103 క్యాచ్‌లతో రెండోస్థానంలో ఉంటే విరాట్‌కోహ్లీ 104 క్యాచ్‌లతో ఈరోజు ఆతడిని వెనక్కినెట్టి రెండోస్థానానికి వచ్చాడు. ముంబయి ఇండియన్స్ కెప్టెనక్ష్ 98 క్యాచ్‌లతో నాలుగోస్థానంలో ఉన్నాడు.

## ఆర్సీబీ కెప్టెన్ ఐపిఎల్ రన్ రికార్డు



**బెంగళూరు:** ఆర్సీబీ జట్టు కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ ఈ ఐపిఎల్‌సీజన్‌లో నాలుగువేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఆదివారం జైపూర్‌వేదికగారాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 28 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్స్‌సాయంతో 35 పరుగులుచేసిన డుప్లెసిస్ ఐపిఎల్ కెరీర్‌లో నాలుగువేల పరుగులుచేసిన రికార్డుసాధించాడు. 16 ఏళ్ల ఐపిఎల్ చరిత్రలో ఇప్పటివరకూ కేవలం ముగ్గురు విదేశీ ప్లేయర్లు మాత్రమే ఈ రికార్డుసాధింగా తాజాగా డుప్లెసిస్ ఆజాబితాలోచేరాడు. ఐపిఎల్‌లో నాలుగువేలకంటే ఎక్కువపరుగులుచేసిన విదేశీప్లేయర్లనుచూస్తే ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ 6265పరుగులతో టాప్‌లో ఉన్నాడు. తర్వాతస్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగలూరు మాజీ క్రికెటర్ ఎబి డివిలియర్స్ 5162 పరుగులతో ఉంటే బెంగళూరు, పంజాబ్‌జట్లకి ఆడిన క్రిస్‌గేల్ 4965 పరుగులుచేసాడు. తాజ3ఆగా డుప్లెసిస్ రాజస్థాన్ మ్యాచ్‌తో 4013 పరుగులతో ఆముగ్గురు పక్కనచేరాడు. ఐపిఎల్ 2023సీజన్‌లో 12వ మ్యాచ్ ఆడుతున్న డుప్లెసిస్ ఇప్పటివరకూ 600 పైచిలుకు పరుగులుచేసాడు. ఇందులో ఆరు అర్ధసెంచరీలు ఉండగా 45 ఫోర్లు, 32 సిక్స్‌లున్నాయి. అన్నింటిక ఈమించి తాజా సీజన్‌లో ఆతడు 157.81 స్ట్రైకరేట్‌తో పరుగులుచేస్తున్నాడు. అత్యధిక స్కోరు 84 పరుగులు మాత్రమే ఉంది.

## అనూజ్‌రావత్ మెరుపులు!



**జైపూర్:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఆర్సీబీ బ్యాటర్ అనూజ్‌రావత్ మెరుపులు మెరిపించాడు,. రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో 11 బంతుల్లో 29 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఆతని ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లు, రెండుఫోర్లు ఉన్నాయి. ఆతని మెరుపుల వల్లే ఆర్సీబీ 170 పరుగులస్కోరునుచేసింది. అంతకుముందు డుప్లెసిస్, మ్యాక్స్‌వెల్‌లు అర్ధశతకాలతో రాణించినప్పటికీ స్కోరును పెంచే యత్నంలో ఇద్దరు ఒకేసారి ఔట్ అయ్యాడు. ఈ క్రమంలో అనూజ్‌రావత్ తన బ్యాటింగ్‌పవర్‌చూపించాడు. రాజస్థాన్‌తో మ్యాచ్‌కు ముందు ఈ సీజన్‌లో ఆరుమ్యాచ్‌లు ఆడిన అనూజ్‌రావత్‌కేవలం 39 పరుగులేచేసాడు. ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్‌లో నాలుగు బంతుల్లో ఆరుపరులుగు మాత్రమేచేసి కీలకసమయంలో వెనుదిరిగి విమర్శలు ఎదుర్కొన్నాడు. తాజాగా రాజస్థాన్ మ్యాచ్‌తో మాత్రం కీలకసమయంలో మంచి ఇన్నింగ్స్ ఆడి ఫ్యాన్స్ మెచ్చుకునేలా ఆటతీరును చూపించాడు.

## క్లాసెన్, అమిత్‌మిశ్రాలకు జరిమానా



**హైదరాబాద్:** ఉప్పల్‌మైదానంలో జరిగిన సన్‌రైజర్స్ లక్నో సూపర్‌జెయింట్స్ మ్యాచ్‌లో హెన్రిచ్ క్లాసెన్‌కు జరిమానా పడింది. అలాగే లక్నో స్పిన్నర్ అమిత్‌మిశ్రా కూడా ఐపిఎల్ సలహా కమిటీ ఆగ్రహాన్ని చవిచూసాడు. ఇద్దరిపైనా పదిశాతం జరిమానా విధిస్తున్నట్లు కమిటీ వెల్లడించింది. నోబాల్ వ్యవహారం తర్వాత థర్డ్ అంపైర్‌నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తంచేయడమే దీనికి ప్రధాన కారణం. ఐపిఎల్ నైతిక నియమావళి 2.7 అధికరణం ఒకటోస్థాయి నేరం కింద సన్‌రైజర్స్ ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్‌కు పదిశాతం జరిమానా విధించారు. బహిరంగ విమర్శలుచేయడం అంపైర్‌నిర్ణయంపై అనుచిత వ్యాఖ్యలుచేసినట్లు తేలింది.

లక్నో సూపర్‌జెయింట్స్ బౌలర్ అమిత్‌మిశ్రా కూడా ఐపిఎల్ కోడ్‌ఆఫ్ కండక్ట్ 2.2 ఆర్టికల్ లెవల్‌వన్ ప్రకారం మ్యాచ్‌సందర్భంగా క్రీడాపరికరాలను అవమానకరంగా మాట్లాడినందుకు పదిశాతం జరిమానా విధించాం అని ఐపిఎల్ సలహా కమిటీ ప్రకటించింది. ఇదిలా ఉంటే లక్నో డగౌట్‌లోని సిబ్బంది ఆటగాళ్లపై అభిమానులు బోల్టులు, నట్టులు విసిరిన సంఘటనపై టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అసహనం వ్యక్తంచేసాడు. హైదరాబాద్‌క్రికెట్‌సంఘంపైనా విమర్శలుచేసాడు. డగౌట్‌ను కేవలం గొడుగులతో ఏర్పాటుచేయడం సరైంది కాదన్నారు. ప్రతిచోటా ఫ్లెక్సీ గ్లాస్‌తో ఏర్పాటుచేస్తుంటే ఇక్కడ మాత్రం కేవలం గొడుగులతో ఏర్పాటుచేయడం ఏమిటని హెచ్‌సిఏపై అసహనం వ్యక్తంచేసాడు.

## గెలిచేందుకు ఆడుతున్నట్లుగా లేదు

### జట్టు ఆటతీరుపై కెప్టెన్ డేవిడ్ వార్నర్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ ఘోరంగా విఫలం అయింది. హార్ట్ హిట్టర్లు ఉన్నప్పటికీ జట్టు మాత్రం పాయింట్ల పట్టికలో పైకి ఎంతమాత్రం రాలేకపోతోంది. ప్లే ఆఫ్స్ అవకాశాలను పూర్తిగా కోల్పోయిన జట్లలో ఢిల్లీకేపిటల్స్ ముందువరుసలో ఉన్న సంగతి తెలిసిందే. పంజాబ్‌చేతిలో ఓటమి పాలయిన ఢిల్లీ తన చివరి మ్యాచ్‌ల్లో గెలిస్తే పాయింట్లపట్టికలో కాస్తముందుకొచ్చే ఛాన్స్ మాత్రమే ఉంది. ఈక్రమంలో కెప్టెన్ డేవిడ్ వార్నర్ మాట్లాడుతూ మేం గెలవడానికి ఆడినట్లుగా లేదని సంచలన వ్యాఖ్యలుచేసాడు. పంజాబ్‌కింగ్స్‌తోజరిగిన మ్యాచ్‌లోనూ 168 పరుగుల టార్గెట్‌ను ఛేదించడంలో తడబాటుకు గురయింది. ఓపెనర్లు డేవిడ్ వర్నర్ 54 ఫిలిప్‌సాల్ట్ ఈ21పరుగులు చేసి మంచి బోణీ చేసినా సద్వినియోగం కాలేదు. దీనితో చివరికి ఎనిమిది వికెట్ల నష్టానికి 136 పరుగులకే పరిమితం అయింది. ఈక్రమంలోనే జట్టు ప్రదర్శనపై కెప్టెన్ డేవిడ్ వార్నర్ కీలక వ్యాఖ్యలుచేసాడు. మిడిల్ ఓవర్లలో వికెట్లను కోల్పోవడం వల్ల పుంజుకోలేకపోతున్నట్లు పేర్కొన్నాడు. అద్భుత ఆరంభం వచ్చినా సద్వినియోగంచేసుకోలేకపోయాం. ఇలాంటి ఫలితం తీవ్రంగా నిరాశపరిచింది. మంచి కాంబినేషన్‌తోనే బరిలోకి దిగామని, కానీ మధ్య ఓవర్లలో నాలుగైదు వికెట్లను నష్టపోవడం వల్ల ముందుకువెళ్లలేకపోయామని చెప్పాడు. మా ఫీల్డింగ్ సమయంలోనూ కీలక క్యాచ్‌లను విడిచిపెట్టడంకూడా కొంత నష్టం కలిగించింది. ఇక చివరి రెండుమ్యాచ్‌ల్లో స్వేచ్ఛగా ఆడేందుకే ప్రయత్నిస్తామని వార్నర్ పేర్కొన్నాడు.

# పాకిస్థాన్ రూపాయి విలవిల..

**ఇస్లామాబాద్, మే 14:** ఆర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బ ణం, రాజకీయ అనిశ్చితి వంటి కారణాలతో దాయాది పాకిస్థాన్ పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోంది. విదేశీ నిల్వలు వేగంగా తరిగి పోతున్న తరుణంలో పాకిస్థాన్ కొత్త సమస్యలను ఎదుర్కొంటోంది. చరిత్రలో మొదటి



సారిగా పాకిస్థాన్ రూపాయి విలువ డాలరుతో పోలిస్తే కొత్త కనిష్టాలకు జారుకుంది. ఈ విలువ 301కి చేరుకుంది. అంటే ఒక డాలర్ కొనుగోలు చేయాలంటే 301 పాకిస్థాన్ రూపాయలు చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఇంటర్ బ్యాంకు ఫారెక్స్ మార్కెట్లో ఒక డాలర్ ధర రూ.299గా నమోదైంది. దీని వల్ల దిగుమతులు మరింత ప్రియం కానున్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వ ఖజానా ఖాళీ అవటంతో దేశం భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయింది. గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ పాకిస్థాన్ దివాళా తీసినట్లు హెచ్చరికలు కూడా జారీచేసింది. పాక్ వద్ద విదేశీ మారక నిల్వలు 4.5 బిలియన్ డాలర్లకు చేరుకోవడంతో అవి కేవలం ఒక నెల దిగుమతుల చెల్లింపులకు మాత్రమే సరిపోతాయని తెలుస్తోంది. దీని వల్ల పాక్ నగదు కొరతతో సతమతమవుతోంది. దీనికి తోడు విపరీతంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం ప్రజలపై భారాన్ని మోపుతున్నాయి. ప్రస్తుతం దాయాది దేశంలో కిలో చికెన్ ధర రూ.437, పిండి రూ.135, గుడ్లు డజను రూ.275, దుంపలు కిలో రూ.78, పాలు లీటరు రూ.168, డీజిల్ లీటరు రూ.289, పెట్రోల్ లీటర్ రూ.283గా కొనసాగుతున్నాయి. ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాక్‌లో ద్రవ్యోల్బణం ప్రతి నెల కొత్త గరిష్టాలకు చేరుకుంటోంది. ఏప్రిల్ నెలలో ఇది గరిష్టంగా 36.4 శాతానికి చేరుకుంది. ఇదిఆర్థికంగా దివాలా తీసిన శ్రీలంకలో ఉన్న ద్రవ్యోల్బణం రేటు కంటే ఎక్కువ కావడం ఆందోళనలకు దారితీస్తోంది. ప్రస్తుతం పాక్ ఆసియాలో అత్యధిక ద్రవ్యోల్బణాన్ని కలిగి ఉన్నందున రోజురోజుకూ మరింతగా దిగజారుతోంది. ఈ పరిస్థితుల నుంచి బయటపడేందుకు ఐఎంఎఫ్ నుంచి బెయిల్ అవుట్ నిధులను పొందడం కోసం నానా తంటాలు పడుతోంది. ఐఎంఎఫ్ పెట్టిన అన్ని షరతులను పూర్తిచేసేందుకు యత్నిస్తోంది. తమకు 1.1 బిలియన్ డాలర్ల వాయిదా మొత్తాన్ని విడుదల చేయాలని పాకిస్థాన్ ప్రభుత్వం నిరంతరం డిమాండ్ చేస్తోంది. ఒకవేళ ఈ నిధులను సకాలంలో పొందలేకపోతే పాక్ చేయాల్సిన చెల్లింపులు డిఫాల్ట్ అయ్యి దివాలా తీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## లాకర్ నియమాలలో మార్పులు..

**న్యూఢిల్లీ, మే 14:** బ్యాంకు లాకర్లను చాలా మంది సురక్షితమైన ప్రదేశాలుగా భావిస్తారు. విలువైన ఆభరణాల నుంచి ముఖ్యమైన పేపర్ల వరకు అన్నీ ఆ లాకర్‌లోనే భద్రపరుస్తారు. మీకు లాకర్ కూడా ఉంటే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలను తెలుసుకోవడం ముఖ్యం. ఈ మేరకు ఇప్పటికే బ్యాంకులకు ఆదేశాలు అందాయి. బ్యాంకులు లాకర్ కాంట్రాక్టులను పునరుద్ధరించాలని ఆర్‌బిఐ తెలిపింది. ఆ గైడ్‌లో కస్టమర్‌లు కొన్ని వస్తువులను ఉంచుకోవచ్చని తెలిపింది. కొత్త నిబంధనల ప్రకారం కొత్త కస్టమర్లు లాకర్లలో చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్లు, ఆభరణాలను మాత్రమే ఉంచుకోవచ్చు. కాంట్రాక్టు పునరుద్ధరణ సమయంలో ఏమి ఉంచుకోవచ్చో బ్యాంకు మీకు తెలియచేస్తుంది. అంతేకాకుండా లాకర్‌ను కస్టమర్ తన వ్యక్తిగత ఉపయోగం కోసం మాత్రమే వినియోగించాలి. దానిని ఎవరికీ బదలీ చేయలేరు. దీనికి సంబంధించి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ మోడల్ ఒప్పందాన్ని సిద్ధం చేస్తోంది. ఒప్పందాన్ని పునరుద్ధరించడానికి స్టాంప్ పేపర్ ఖర్చును బ్యాంకు అథారిటీ భరిస్తుంది. అయితే కొత్త లాకర్ పొందడానికి కస్టమర్ స్టాంప్ పేపర్ ధరను చెల్లించాలి. అనేక వస్తువులను ఉంచడానికి పరిమితులున్నాయి. చట్టపరమైన చెల్లుబాటు లేకుండా ఏదీ ఉంచకూడదు. అవి నగలు అయినా, డాక్యుమెంట్లు అయినా. అలాగే ఏ కస్టమర్ విదేశీ డబ్బును ఉంచుకోలేరు. ఆయుధాలు, మందులు, విషపూరిత వస్తువులు ఉంచరాదని గుర్తుంచుకోవాలి.



## లెక్కలు తేలని సొమ్మును తిరిగిచ్చేందుకు ఆర్‌బిఐ పబ్లిసిటీ!

**న్యూఢిల్లీ, మే 14:** మనలో చాలా మందికి పూర్వీకులు బ్యాంకుల్లో చేసిన డబ్బు డిపాజిట్ల గురించి తెలియదు. వారు అప్పట్లో వారసుల వివరాలను అందించకపోవడం వల్ల ఆ డబ్బు బ్యాంకుల వద్దే క్లెయిమ్ చేయకుండా మిగిలిపోయాయి. అయితే ఆ డబ్బును సరైన యజమానులకు అందించాలని రిజర్వ్ బ్యాంకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో తమ టాప్-100 డిపాజిట్లను ట్రేస్ చేయడానికి, వారి డబ్బును సెటిల్ చేయడానికి బ్యాంకుల ఆధ్వర్యంలో 100 రోజుల ప్రత్యేక ప్రచారాన్ని తీసుకొస్తున్నట్లు రిజర్వ్ బ్యాంకు వెల్లడించింది. దీనికి సంబంధించిన ప్రచారాన్ని బ్యాంకులు జూన్ 1, 2023 నుంచి ప్రారంభించే అవకాశం ఉందని తెలుస్తోంది. రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం సేవింగ్స్ లేదా కరెంట్ అకౌంట్లలోని బ్యాలెన్స్ లేదా డిపాజిట్ సొమ్ము మెచ్యూరిటీ తేదీ తర్వాత 10యేళ్ల పాటు క్లెయిమ్ చేయకుండా ఉన్నట్లయితే దానిని బ్యాంకులు అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లుగా వర్గీకరిస్తాయి. ఈ క్లెయిమ్ చేయని మొత్తాలను బ్యాంకులు ఆర్‌బిఐ



నిర్వహించే "డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్" ఫండ్‌కి బదలీ చేస్తుంటాయి. తాజాగా రిజర్వ్ బ్యాంకు తీసుకొచ్చిన క్యాంపెయిన్ కింద టాప్-100 క్లెయిమ్ చేయని డిపాజిట్లను 100 రోజుల్లోగా గుర్తించి సెటిల్ చేయడానికి బ్యాంకుల కోసం '100 రోజులు 100 చెల్లింపులు' ప్రచారాన్ని తీసుకొచ్చింది. దేశంలోని సెంట్రల్‌బ్యాంకు అనేక బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలను ప్రజలు తెలుసుకునేందుకు ఒక సెంట్రల్ వెబ్ పోర్టల్‌ను కూడా సెట్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో ఎవరైనా తమ పూర్వీకులు విడిచిపెట్టిన క్లెయిమ్ చేయని డిపాజిట్ల గురించి తెలుసుకునేందుకు వీలు కలుగుతుంది. డిపాజిట్లను క్లెయిమ్ చేయడానికి సంబంధిత బ్యాంకును గుర్తించి ఆశ్రయించేలా సామాన్య ప్రజలను ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వం వెల్లడించిన డేటా ప్రకారం బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లు యేడాది క్రితం రూ.48,262 కోట్ల నుంచి రూ.35,012 కోట్లకు తగ్గాయి.

## నోవార్టిస్ ఇండియా ఒక్కో షేరుపై రూ.47.50 డివిడెండ్

**ముంబై, మే 14:** ప్రస్తుతం మార్కెట్లో ఫలితాల జోరు కొనసాగుతోంది. ఈ క్రమంలో చాలా కంపెనీలు తమ ఇన్వెస్టర్లకు ఫలితాలతో పాటు, డివిడెండ్ ఆదాయాన్ని కూడా ప్రకటిస్తున్నాయి. అయితే ఫార్మా కంపెనీ నోవార్టిస్ ఇండియా కూడా తాజాగా ఇన్వెస్టర్లకు డివిడెండ్ ఇవ్వాలని నిర్ణయించింది. కంపెనీ అర్హులైన ఇన్వెస్టర్లకు రూ.47.50 డివిడెండ్‌ను చెల్లించనుంది. ఈ క్రమంలో కంపెనీ షేరు ధర రూ.669.30కి చేరుకుంది. స్టాక్ మార్కెట్లకు అందించిన సమాచారంలో రూ.5 ఫేస్ వ్యాల్యూ కలిగిన షేరుపై రూ.10 తుది డివిడెండ్ ఇవ్వనున్నట్లు కంపెనీ తెలిపింది. అలాగే ఒక్కో షేరుపై రూ.37.50 వన్-టైమ్ స్పెషల్ డివిడెండ్ అందించాలని కంపెనీ నిర్ణయించింది. దీంతో ఒక్కో షేరు కలిగి ఉన్న ఇన్వెస్టర్లు రూ.47.50 డివిడెండ్ పొందుతారని తెలుస్తోంది. కంపెనీ ఈ డివిడెండ్‌ను ఆగస్టు 2, 2023న లేదా ఆ తర్వాత చెల్లించనుందని తెలుస్తోంది. మార్చి త్రైమాసికం ముగిసే సమయానికి ఆదాయం రూ.76.13 కోట్లుగా ఉందని కంపెనీ వెల్లడించింది. ఇది గతేడాది మార్చి త్రైమాసికంతో పోలిస్తే 22.57 శాతం తక్కువ. 2023 జనవరి నుంచి మార్చి త్రైమాసికంలో కంపెనీ నికర ఆదాయం 92.50 కోట్ల రూపాయలుగా నమోదైంది. 2022 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 117.87 శాతం తక్కువగా ఉంది.

# వాణిజ్యం

## స్మాల్ సేవింగ్స్ రక్షణకు సెబి కసరత్తు


**ముంబై, మే 14:** చిన్న పెట్టుబడిదారులకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబి), రియల్ ఎస్టేట్ ఆధారిటి చిన్న పెట్టుబడి హోల్డింగ్‌లను అందించే అన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను నియంత్రించాలని ప్రతిపాదించింది. రియల్ ఎస్టేట్ హోల్డింగ్స్ అయినటువంటి మాల్స్, గిడ్డంగులు, భవనాలు మొదలైన వాటిలో పెట్టుబడి పెట్టడానికి గత మూడు సంవత్సరాలుగా అనేక వెబ్ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వీటిలో కనీస పెట్టుబడి రూ.లక్ష నుంచి 2,50,000 రూపాయల వరకు ఉంటుంది. వాటిపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం వలన పెట్టుబడిదారులు మోసపోయే అవకాశం ఉంది. కొనుగోలు/ అమ్మకం సమయాల్లో ఏకరీతి ప్రామాణీకరణ



లేకపోవడం వల్ల వాటిలో పెట్టుబడులు పెట్టిన వారు నష్టపోయే ప్రమాదం ఉంది. కాబట్టి రియల్ ఎస్టేట్ ఆధారిత పెట్టుబడిదారులను రక్షించడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను నియంత్రించాలని ప్రతిపాదించినట్లు సెబి ఓ ప్రకటనలో పేర్కొంది.

## గృహరుణాల్లో రెండంకెల వృద్ధి

**ముంబై, మే 14:** పెరుగుతున్న ఆర్థిక అవసరాలు, ద్రవ్యోల్బణం దృష్ట్యా, దేశంలో రుణ గ్రహీతలు ఎక్కువయ్యారు. ముఖ్యంగా గృహరుణాలు తీసుకునేవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. పర్సనల్ లోన్స్ కూడా మంచి వృద్ధిని కనబరిచాయి. రిటైల్ రుణాల పంపిణీ విషయంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల పాత్ర అధికంగా ఉంది. 2022 సంవత్సరంలో దేశం మొత్తం మీద 34 లక్షల గృహ రుణాలు ఇచ్చినట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీటి విలువ 9 లక్షల కోట్లకు పైమాటే. ఈ విభాగంలో 18శాతం వార్షిక వృద్ధి నమోదు చేయబడింది. డేటా అనలిటిక్స్ ఫర్మ్ ఈక్విఫాక్స్, లోన్ డిస్ట్రిబ్యూటర్ ఆండ్రోమెడ రిటైల్ రుణాలపై జరిపిన ఓ అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. మొత్తం రుణాలలో 25 లక్షల కంటే తక్కువ సైజు కేటగిరీకి గరిష్టసంఖ్యలో ఇచ్చినట్లు అధ్యయనం తేల్చింది. 2022 కేలండర్ ఇయర్‌లో పంపిణీ చేసిన రుణాల్లోనూ 17శాతం పెరుగుదల ఉన్నట్లు చెప్పింది. అదే యేడాది పర్సనల్ లోన్ సెగ్మెంట్ కూడా 57శాతం ఆకట్టుకునే వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించింది. డిసెంబరు 2022 నాటికి రిటైల్ ఇండస్ట్రీ మార్కెట్ పరిమాణం 100 లక్షల కోట్లకు చేరుకున్నట్లు ప్రకటించింది. వివిధ విభాగాలలో చూస్తే రిటైల్ పరిశ్రమ 54 కోట్ల యాక్టివ్ రుణాలను నివేదించినట్లు అధ్యయనం కనుగొంది. ఇక గృహ రుణం విభాగం సాధించిన వృద్ధిపై లోన్ డిస్ట్రిబ్యూటర్ ఆండ్రోమెడ సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ స్వామినాథన్ పలు విషయాలు వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు లేదా హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు అన్నీ మంచి సాధిస్తున్నాయని స్పష్టం చేశారు.



## ఎల్ఐసి పెట్టుబడులకు భారీ లాభాలు

**ముంబై, మే 14:** ఇటీవలి కాలంలో మల్టీబ్యాగర్ స్టాక్స్ ఒకటి తర్వాత మరొకటి బయటకు వస్తున్నాయి. ఇన్వెస్టర్లను సంపన్నులుగా మార్చేస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా ఎల్ఐసి పెట్టుబడులు పెట్టిన కంపెనీ రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ఇన్వెస్టర్లకు స్వల్పకాలంలో మంచి రాబడులను అందించింది. ఈ స్టాక్ యేడాది కాలంలోనే తన ఇన్వెస్టర్లకు సూపర్ లాభాలను అందించింది. ఈ క్రమంలో స్టాక్ ధర రూ.68.50 స్థాయి నుంచి రూ.127కి పెరిగింది. అంటే వైటిడి ప్రాతిపదికన దాదాపు 85శాతం పుంజుకుంది. ఈ కంపెనీలో ఇన్సూరెన్స్ దిగ్గజం ఎల్ఐసికి దాదాపు 6.38శాతం వాటాలు ఉన్నాయి. ఆర్వీఎన్ఎల్ షేరు ధర గత నెలలో రూ.72.75 నుంచి రూ.126.35 స్థాయికి పెరిగాయి. ఎన్ఎస్ఇలో ఈ క్రమంలో స్టాక్ దాదాపు 70శాతం మేర పెరిగింది. అలాగే ఆరునెలల కాలాన్ని పరిశీలిస్తే స్టాక్‌ధర రూ.55 నుంచి రూ.126.35 స్థాయికి పెరిగి ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ అందాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14